

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 24, మార్చి 2026 16 పేజీలు







# పేరు గొప్ప.. ఊరు దిబ్బ..

2లో

- మున్సిపాలిటీల అధికారులకు.. ముందుచూపు మందగింత..
- 15వ ఆర్థిక సంఘం నిదులకు ఈ మున్సిపాలిటీలు దూరం..
- 8కోట్ల నుండి.. 10కోట్ల రూపాయలు నష్టపోయిన.. ప్రజలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు పొందిన కరీంనగర్ జిల్లాలోని అతిపెద్ద వ్యాపార కేంద్రమైన జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలు గ్రామపంచాయితీ దశ నుండి అంచలంచెలుగా ఎదిగి, నగరపంచాయితీగా అనంతరం మున్సిపాలిటీలుగా రూపాంతరం చెంది.. అభివృద్ధి పథంలో గత 10సంవత్సరాలుగా ముందుకు అడుగులు వేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నుండి స్థానిక పట్టణాల ప్రజలు చెల్లిస్తున్న ట్యాక్స్‌లతోనే రెండు పట్టణాలు ఆశించిన మేరకు అభివృద్ధి చెందాలంటే కష్టసాధ్యంగా మారిపోయింది. ఈ రెండు మున్సిపాలిటీలలో గత 10 సంవత్సరాలుగా మున్సిపల్ కమీషనర్లుగా పనిచేసిన అధికారులు నాటి నుండి నేటికి కేవలం రాష్ట్రంలో ఉన్న 123మున్సిపాలిటీల కంటే ముందు వరుసలో నిలబడాలన్న ఆకాంక్షతో మున్సిపల్ సిబ్బందికి దిశ నర్దేశం చేసి, ప్రతియేట మార్చి 31నాటికంటే ముందు తమ మున్సిపాలిటీలు వందశాతం టాక్స్ పన్నులు వసూళ్లలో టాప్‌లో నిలబడాలన్న ఆకాంక్షతో.. అవసరమనుకుంటే వారి జేబుల్లో నుండి 50వేలు మొదలుకుని ఒక లక్ష రూపాయల వరకు ముందస్తుగా చెల్లించి టార్గెట్ రీచ్ అయ్యేందుకు సొంత డబ్బు కల్పుకొని, తెలంగాణ రాష్ట్రంలోనే జమ్మికుంట మున్సిపాలిటీ 3కోట్ల 24లక్షలపై చిలుకు, హుజురాబాద్ మున్సిపాలిటీ 2కోట్ల 81లక్షల పైలుకు వసూళ్ళ చేసి, రాష్ట్రస్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాదించామన్న పేరు గొప్ప తప్పు.. జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలు ఊరుదిబ్బగానే మిగిలిపోయాయి.




2లో

# జీవన్ రెడ్డి పార్టీ మార్పుపై జోరుగా చర్చ...

బీర్‌పూర్‌లో కాంగ్రెస్ కోట బీటలు వారుతుందా?

2లో

ఒకప్పుడు కాంగ్రెస్ అడ్డా.. రేపు ఎవరి ఇలాకా?

నాయకుడు మారితే నడక మారుతుందా? సందిగ్ధంలో కార్యకర్తలు.


బీర్ పూర్ ప్రభాత వార్త. జగిత్యాల జిల్లా రాజకీయాల్లో ఉద్దండుడు, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి రాజకీయ భవిష్యత్తుపై జరుగుతున్న ప్రచారం ఇప్పుడు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న బీర్‌పూర్ మండలంలో ఈ పరిణామాలు రాజకీయ ప్రకంపనలు పుట్టిస్తున్నాయి. ప్రతి పల్లెలోనూ, ప్రతి సామాన్యుడి నోటా ఇప్పుడు ఒకటే ప్రశ్న.. "జీవన్ రెడ్డి గారు పార్టీ మారుతున్నారా? మారితే బీర్‌పూర్ రాజకీయ ముఖచిత్రం ఏ మలుపు తిరుగుతుంది?.

# అనుమతి ఒక చోట... నిర్వహణ మరో చోట..

అధికారులకు సమాచారం ఇవ్వకుండా పరీక్షా కేంద్రాన్ని మార్చిన నిర్వాహకులు.. షోకాజ్ నోటీసు జారీ చేసిన డిఈవో




2లో




జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఐ సి ఐ సి ఐ బ్యాంకు సమీపంలో గల ఓ ప్రైవేటు పాఠశాలను ఎస్సెస్సి పరీక్షా కేంద్రానికి కేటాయించారు. అయితే సెంటర్ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా అభయాంజనేయ స్వామి దేవస్థానం సమీపంలోని ఓ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నారు.

# క్యాత్ ల్యాబ్‌కు మరో ముందడుగు

సింగరేణిలో వైద్య సేవలకు నూతన దిశ .. చకచకా ఏర్పాట్లు – త్వరలో ప్రారంభానికి సిద్ధం

గోదావరిఖని, ప్రభాత వార్త: సింగరేణి కార్మికుల ఆరోగ్య సంరక్షణను మరింత మెరుగుపర్చే దిశగా కీలక చర్యలు వేగవంతమవుతున్నాయి. గోదావరిఖని– రామగుండం ప్రాంత ప్రజలకు అధునాతన గుండె వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న క్యాత్ ల్యాబ్ ప్రారంభానికి మరో ముందడుగు పడింది. ఒకవైపు ప్రభుత్వం శాసనసభ వేదికగా కీలక ప్రకటనలు చేస్తుండగా, మరోవైపు స్థానిక స్థాయిలో అధికారులు ఏర్పాట్లను వేగవంతం చేయడం విశేషం. సింగరేణి కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమా ర్కగతం లో స్పష్టం చేశారు.



2లో

# కొండగట్టు జయంతి ఉత్సవాలకు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** కొండగట్టు శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కలిసి వివిధ శాఖల అధికారులతో శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ఏప్రిల్ 1 నుండి 3వ తేదీ వరకు కొండగట్టులో నిర్వహించనున్న ఉత్సవాలకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

### తాగునీరు, చలివేంద్రాలకు ప్రాధాన్యత

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని త్రాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, భక్తులు ప్రయాణించే మార్గాల వెంట చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పార్కింగ్, లైటింగ్, భద్రతా ఏర్పాట్లు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కోసం 7 వాహన పార్కింగ్ సౌకర్యాలు కల్పిస్తూ, నీడ, త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాత్రి వేళల్లో సరిపడ లైటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

### దీక్ష భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు

కాలి నడకన వచ్చే దీక్ష భక్తులకు ఉపశమనం కలిగించే ఏర్పాట్లు చేయాలని, మాల ధారణ తీసివేత, కేశ ఖండన, కోనేరు ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కేశ ఖండన కేంద్రాలు, షవర్లు



ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సీసీ కెమెరాలు, వైద్య సేవలు భద్రత కోసం 64 సీసీ కెమెరాలను ఏర్పాట్లు, అత్యవసర వైద్య సేవల కోసం మెడికల్ క్యాంపులు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని తెలిపారు.

### పారిశుద్ధం, అగ్నిమాపక చర్యలు

ఉత్సవాల సమయంలో పరిశుభ్రతను కాపాడేందుకు అవసరం మేరకు పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని తెలిపారు. కోనేరులోని నీటిని శుభ్రపరచాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల కోసం అగ్నిమాపక వాహనాలను సిద్ధంగా ఉంచుతున్నట్లు పేర్కొన్నారు.

### భక్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు

రాత్రివేళల్లో నడిచి వచ్చే భక్తులకు రేడియం స్టిక్కర్లు పంపిణీ చేయాలని, పోలీస్ కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరిపాలనా బాధ్యతలు పారిశుధ్య పనులను జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో నిర్వహిస్తారని, కార్యక్రమాల సమన్వయ బాధ్యతలను జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి చూడాలని భక్తులకు ప్రసాదం అందించేందుకు తగిన సంఖ్యలో కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జగిత్యాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, ఆర్డీవో పి. మధుసూధన్, ఆలయ ఈ.ఓ అంజనా రెడ్డి, వివిధ స్థాయిల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు మరియు పాల్గొన్నారు.

# క్యాత్ ల్యాబ్‌కు మరో ముందడుగు

### సింగరేణిలో వైద్య సేవలకు నూతన దిశ

### చకచకా ఏర్పాట్లు – త్వరలో ప్రారంభానికి సిద్ధం

**గోదావరిఖని, ప్రభాత వార్త:** సింగరేణి కార్మికుల ఆరోగ్య సంరక్షణను మరింత మెరుగుపర్చే దిశగా కీలక చర్యలు వేగవంతమవుతున్నాయి. గోదావరిఖని–రామగుండం ప్రాంత ప్రజలకు అధునాతన గుండె వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న క్యాత్ ల్యాబ్ ప్రారంభానికి మరో ముందడుగు పడింది. ఒకవైపు ప్రభుత్వం శాసనసభ వేదికగా కీలక ప్రకటనలు చేస్తుండగా, మరోవైపు స్థానిక స్థాయిలో అధికారులు ఏర్పాట్లను వేగవంతం చేయడం విశేషం. సింగరేణి కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమా ర్కగతం లో స్పష్టం చేశారు. అప్పుడు శాసనసభలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, సింగరేణి ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బంది పోస్టులను మార్చి నెలాఖరులోగా భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే 32 మంది వైద్యుల నియామకానికి నోటిఫికేషన్ జారీ చేసినట్లు, అలాగే 176 మంది పారామెడికల్ సిబ్బంది నియామక ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. సింగరేణి ప్రాంతాల్లో వైద్య సదుపాయాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు. కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా ఆసుపత్రుల సామర్థ్యాన్ని పెంచుతున్నట్లు వివరించారు. ఇక గోదావరిఖని ప్రాంతానికి ఎంతో కీలకమైన క్యాత్ ల్యాబ్ ఏర్పాటు పనులు తుది దశకు చేరుకుంటున్నాయి. రామగుండం ఏరియా ఆసుపత్రిలో ప్రభుత్వం–ప్రైవేట్ భాగస్వామ్యం మోడల్‌లో నిర్మిస్తున్న ఈ ల్యాబ్‌ను 75 రోజుల్లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఉప ముఖ్యమంత్రి ప్రకటించారు. గుండె సంబంధిత అత్యవసర చికిత్సలు స్థానికంగానే అందేలా ఈ సదుపాయం ఉపయోగపడనుంది. ఇదే క్రమంలో సింగరేణి మెయిన్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. కిరణ్ రాజ్ కుమార్



సోమవారం రామగుండం ఏరియా ఆసుపత్రిని సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు. క్యాత్ ల్యాబ్ ప్రారంభానికి సంబంధించిన మిగిలిన పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వేదికగా రెనే హాస్పిటల్ ప్రతినిధులు, వెండర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ల్యాబ్ ప్రారంభానికి అవసరమైన సాంకేతిక, పరికరాల ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలపై సమగ్రంగా చర్చించారు. పనుల్లో ఎలాంటి ఆలస్యం చోటుచేసుకోకుండా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. డా. కిరణ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ, ఆధునిక వైద్య సదుపాయాల కల్పన ద్వారా గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న సింగరేణి కార్మికులు, స్థానిక ప్రజలకు మెరుగైన చికిత్స అందించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానికంగానే నిపుణుల సేవలు అందుబాటులోకి రావడం ఈ క్యాత్ ల్యాబ్ ప్రత్యేకతగా నిలుస్తుందన్నారు. ఈ సమావేశంలో డాక్టర్లు బాలకోటయ్య, అంబికా, రాజేశ్వర్ రావు, రమేష్ తదితరులతో పాటు రెనే హాస్పిటల్ చైర్మన్ డా. బంగారి స్వామి పాల్గొన్నారు. మొత్తం మీద సింగరేణి ప్రాంతంలో వైద్య రంగానికి కొత్త ఊపిరి పోసేలా క్యాత్ ల్యాబ్ ఏర్పాటు జరుగుతోంది. ప్రభుత్వం ప్రకటించిన నియామకాలు, వేగంగా జరుగుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి కలిసి రాబోయే రోజుల్లో కార్మికుల ఆరోగ్య సంరక్షణకు మరింత బలమైన భరోసాను కల్పించనున్నాయి.

# జీవన్ రెడ్డి పార్టీ మార్పుపై జోరుగా చర్చ...

### బీర్‌పూర్‌లో కాంగ్రెస్ కోట బీటలు వారుతుందా?

### ఒకప్పుడు కాంగ్రెస్ అడ్డా.. రేపు ఎవరి ఇలాకా?

### నాయకుడు మారితే నడక మారుతుందా?

### సందిగ్ధంలో కార్యకర్తలు.

**బీర్ పూర్ ప్రభాత వార్త.** జగిత్యాల జిల్లా రాజకీయాల్లో ఉద్దండుడు, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి రాజకీయ భవిష్యత్తుపై జరుగుతున్న ప్రచారం ఇప్పుడు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న బీర్‌పూర్ మండలంలో ఈ పరిణామాలు రాజకీయ ప్రకంపనలు పుట్టిస్తున్నాయి. ప్రతి పల్లెలోనూ, ప్రతి సామాన్యుడి నోటా ఇప్పుడు ఒకటే ప్రశ్న.. "జీవన్ రెడ్డి గారు పార్టీ మారుతున్నారా? మారితే బీర్‌పూర్ రాజకీయ ముఖచిత్రం ఏ మలుపు తిరుగుతుంది?.

### చెక్కుచెదరని కోటలో చీలికలు!

దశాబ్దాలుగా బీర్‌పూర్ మండలం కాంగ్రెస్ పార్టీకి వెన్నుముకగా నిలిచింది. రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ గాలులు ఎటు వీచినా, బీర్‌పూర్ గడ్డ మాత్రం కాంగ్రెస్ జెండానే గుండెలకు హత్తుకుంది. అయితే, మారుతున్న సమీకరణాలతో ప్రస్తుతం మండలం రెండు వర్గాలుగా చీలిపోయింది. కీలక నాయకుల మధ్య నెలకొన్న ఆధిపత్య పోరు పార్టీ ఉనికిని ప్రశ్నార్థకం చేస్తోంది.

### నాయకుడి వెంటే నడక.. లేక పార్టీకే పీఠమా?

జీవన్ రెడ్డి అంటే ఇక్కడ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదు, వేలాది మంది కార్యకర్తలకు ఒక భావోద్వేగం. ఒకవేళ ఆయన పార్టీ మారాలనే నిర్ణయం తీసుకుంటే, ఇన్నాళ్లు ఆయన వెంట నడిచిన ‘ఒరిజినల్’ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకుడి వెంటే వెళ్తారా? లేక పార్టీని అంటిపెట్టుకుని ఉంటారా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. మరోవైపు, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వైఖరిపై కూడా మండలంలో తీవ్ర చర్చ జరుగుతోంది. తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని, అభివృద్ధి కోసమే ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నానని ఆయన చెబుతున్నా.. ఆయన అనుచరులు మాత్రం ‘కండువా లేని కాంగ్రెస్ వాదులుగ్గా మిగిలిపోయారు. ఒకవేళ పాత తరం నాయకులు వెళ్లిపోతే, ఇప్పటి వరకు తటస్థంగా ఉన్న నాయకులు యాక్టివ్ అయి పార్టీని కాపాడుకుంటారనే వాదన కూడా వినిపిస్తోంది.

### కమలం కన్ను.. గులాబీలో గందరగోళం!

కాంగ్రెస్‌లో నెలకొన్న ఈ అనిశ్చితిని తమకు అనుకూలంగా మార్చుకోవాలని బీజేపీ వ్యూహరచన చేయడంలో విఫలం అవుతుందని క్షేత్రస్థాయిలో ఉన్న అసంతృప్తిని క్యాష్ చేసుకుంటే బీర్‌పూర్‌లో కమలం వికసించే అవకాశం ఉన్నప్పటికి ఆ దిశగా ప్రయత్నాలు చేయకపోవడం విడ్డూరంగా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. అటు బీఆర్ఎస్ శ్రేణులు కూడా తమ భవిష్యత్తు ఏంటో తెలియక అయోమయంలో కొట్టుమిట్టాడు తున్నాయి. జీవన్ రెడ్డి పార్టీ మారి బీఆర్ఎస్ లోకి వస్తారని సోషల్ మీడియా లో చర్చలు నడుస్తున్న తరుణంలో ఒకవేళ మండలంలోని నాయకులు జీవన్ రెడ్డి వెంట టిఆర్ఎస్ కి వస్తే మండలంలో టిఆర్ఎస్ బలపడినప్పటికీ ఇప్పటివరకు బీఆర్ఎస్ జండా మోసిన నాయకుల కార్యకర్తలు పరిస్థితి ఏంటని ఇంతకుముందు లాగా పరిస్థితి ఉండకపోవచ్చునని చర్చించుకుం టున్నారు.

### గోడ మీద పిల్లి వాటం..

మొత్తానికి బీర్‌పూర్ మండలం ఎన్నడూ లేని విధంగా రాజకీయ సంక్షోభంలో చిక్కుకుంది. చాలామంది నాయకులు గోడ మీద పిల్లి వాటంగా వ్యవహరిస్తూ, ఏ గూటి పక్షి ఆ గూటికి చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. జీవన్ రెడ్డి తుది నిర్ణయం వెలువడి ఏ పార్టీలో చేరేది చెబితే తప్ప, ఈ రాజకీయ చిక్కుముడి వీడేలా కనిపించడం లేదు. ఏది ఏమైనా మండలంలో జీవన్ రెడ్డి ని అభిమానించే నాయకులు కార్యకర్తలు అన్నా నీ వెంట మేముంటాము నీదారే మా దారి అంటూ జీవన్ రెడ్డి దారిలో నచ్చేందుకు ఎప్పుడో సిద్ధమై ఉన్నారని ఇలా నాయకులు తమ దారి వెతుక్కుంటున్నా, తరుణంలో అన్ని పార్టీలలో సామాన్య కార్యకర్త మాత్రం "మా దారి ఎటు?" మా భవిష్యత్తు ఏంటిది అని దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.




# ఎస్ఎస్‌సి పరిక్షా కేంద్రం అనుమతి ఒక చోట... నిర్వహణ మరో చోట..

### అధికారులకు సమాచారం ఇవ్వకుండా పరీక్షా కేంద్రాన్ని మార్చిన నిర్వాహకులు

### షోకాజ్ నోటీసు జారీ చేసిన డిఈవో

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఐ సి ఐ సి ఐ బ్యాంకు సమీపంలో గల ఓ ప్రైవేటు పాఠశాలను ఎస్సెస్సి పరీక్షా కేంద్రానికి కేటాయించారు. అయితే సెంటర్ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా అభయాంజనేయ స్వామి దేవస్థానం సమీపంలోని ఓ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నారు. ఈ తతంగం గత కొద్ది సంవత్స రాలుగా కొనసాగుతున్నట్టు సమాచారం కాగా సోమవారం విషయం బయటికి పొక్కడంతో అధికారులు అప్రమతం అయ్యారు. అర్బన్ ఎం ఈ వో పరీక్షా కేంద్రాన్ని విజిట్ చేసి విద్యార్థుల సౌకర్యార్థం సెంటర్ మార్చినట్టు సమాధానం ఇచ్చినట్టు తెలిసింది. ఈ విషయమై డి ఈ వో ను వివరణ కోరగా ఎస్సెస్సి పరీక్షా కేంద్రం అనుమతి ఒక చోట, నిర్వహణ మరో చోట ఉండరాదన్నారు. సెంటర్ నిర్వాహకులకు షో కాజ్ నోటీసు జారీ చేశామని, వారు ఇచ్చే సమాచారాన్ని బట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

# పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ సప్తగిరి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తిరుమల నగర్ లోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ చిత్రా మిశ్రా తనిఖీ చేశారు. సోమవారం నిర్వహిస్తున్న ఇంగ్లీష్ పరీక్షల సరళిని పరిశీలించారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన తాగునీరు, ప్రథమ చికిత్స, మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాల న్నారు. తరగతి గదిలో తగిన వెంటిలేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడా ఎలాంటి చిన్న తప్పిదానికి అవకాశం ఇవ్వకుండా



విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అడిషనల్ కలెక్టర్ తనిఖీ: హౌసింగ్ బోర్డు కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(కుమర్వాడి), సుభాష్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తనిఖీ చేశారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు తగిన సూచనలు చేశారు. పదవ తరగతి పరీక్షలు పక్కాగా నిర్వహించాలని, ఎక్కడా తప్పులు జరగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో వసతుల ను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

# ఉపకార వేతనాలను.. ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

జగిత్యాల కొత్త బస్టాండ్ చౌరస్తాలో ఏబీవీపీ విద్యార్థుల ధర్నా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్, ఉపకార వేతనాలను విడుదల చేయాలని సోమవారం కొత్త బస్టాండ్ సర్కిల్ లో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు బైఠాయించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాల విడుదలలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణిపై ఏబీవీపీ విద్యార్థులు చేపట్టిన ఆందోళన తీవ్ర ఉద్రిక్తలకు దారి తీసింది. జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ సర్కిల్ వద్ద ఏబీవీపీ విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. దీంతో నాలుగు వైపులా పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోవడంతో విషయం తెలుసుకున్న జగిత్యాల పట్టణ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. అయితే విద్యార్థులు కొద్దిసేపు ఆందోళన విరమించకపోవడంతో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులను పోలీసులు పట్టుకుని తమ వాహనాలలో పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో కొత్త బస్టాండ్ సర్కిల్ వద్ద కొద్దిసేపు అసలు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. అనంతరం ఏబీవీపీ విద్యార్థులు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపకార వేతనాలను, ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని వాపోయారు. వెంటనే బకాయిలను విడుదల చేయాలని ఏబీవీపీ విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ నిరసనలో పెద్ద సంఖ్యలో ఏబీవీపీ విద్యార్థి సంఘాల నాయకులతో పాటు కళాశాలకు చెందిన విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారినా పాలకుల తీరు మారలేదు

బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

ప్రభాతవార్త కోనరావుపేట రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా, ప్రజా సమస్యలపై గళమెత్తే వారిని అణిచివేసే తీరు మాత్రం మారలేదని భారతీయ జనతా పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ అన్నారు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజావ్యతిరేక విధానాలనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగించడం నిజంగా సిగ్గు చేటు, ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్న భారతీయ జనతా పార్టీ నాయకులను, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామ్యాన్ని అని అలాగే,ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాల్సిన ప్రభుత్వం, ప్రశ్నించే నాయకుల గొంతులను నొక్కేయడానికే ప్రాధాన్యత ఇస్తోందని ఆరోపించారు. ఈఅక్రమ అరెస్టుల అక్రమ నిర్బంధాలు, అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, ప్రజా పక్షాన పోరాడే వారిని వేధించడం



సిగ్గుచేటని,ప్రజల పక్షాన నిలబడి సమస్యలను ఎత్తిచూపడం ప్రతిపక్షంగా మా బాధ్యత. కానీ, ఆ బాధ్యతను నిర్వర్తిస్తుంటే అరెస్టులకు పాల్పడటం ప్రభుత్వాల అసమర్థతకు నిదర్శనం. ఇప్పటికైనా అణచివేత ధోరణి వీడి, ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా డిస్ట్రిక్ట్ కౌన్సిల్ నెంబర్ గొట్టెరామచంద్రం,కోనరావుపేట మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, సీనియర్ నాయకులు జవాజి తిరుపతి గౌడ్,వెలిశాల రవీందర్, వల్ల జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## హనుమాన్ దీక్షపరులకు అన్నదానం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



హనుమాన్ దీక్ష పరులకు అన్నదానం నిర్వహించినట్లు సర్పంచ్ కుంటెల్లి నాగరాజు తెలిపారు. సోమవారం మండలంలోని సుద్దాల గ్రామం లో హనుమాన్ దీక్ష పరులకు సర్పంచ్ నాగరాజు ఎల్లమ్మ ఆలయం ఆవరణలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ ఆధ్యాత్మిక చింతన తోనే ప్రశాంతత లభిస్తుందన్నారు. ఇక్కడ వార్డు సభ్యులు కనకసిద్ధి రాములు, బుర్ర రమేష్, ఎరవెల్లి విజయ్, ఉప్పుల మమతగంగయ్య,వంగాల ప్రణీత భూమేష్. నాయకులు వంగాల శ్రీనివాస్, కాషవేణి,మహేష్, సుంకరి పర్శరాములు, వడ్లురి నవీన్, రొండి అజయ్,కారోబార్ దిలీప్ లు ఉన్నారు.

## రాగినేడు గ్రామ పంచాయతీని సందర్శించిన అడిషనల్ డిఆర్డిఓ

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామ పంచాయతీని అడిషనల్ డిఆర్డిఓ ప్రవీణ్ కుమార్ సందర్శించారు. సోమవారం ఆయన ఎంపీడీఓ శ్రీనివాస్ తో కలిసి పలు అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. క్యాటిల్ షెడ్లు, గ్రావెల్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలని సిబ్బందిని ఆదేశించారు. పెండింగ్లో ఉన్న ట్యాంకర్ బిల్లులను వెంటనే చెల్లించాలని, కూలీల హాజరు శాతాన్ని పెంచాలని స్పష్టం చేశారు. వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ డిఈ సతీష్ కు సూచించారు. హౌసింగ్ ఏఈతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ స్థితిగతులపై చర్చించి, రిపోర్టులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీఓ రవీందర్, ఏపీఓ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



## 22 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు స్వాధీనం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని పలు హోటళ్లు, టిఫిన్ సెంటర్ల పై సివిల్ సప్లై అధికారులు సోమవారం దాడులు నిర్వహించి వాటిల్లో అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా వాడుతున్న 22 డొమెస్టిక్ సిలిండర్లను పట్టుకొని సీజ్ చేశారు. ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ల కొరత ఉన్న నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హుజురాబాద్ లోని హోటల్స్, టిఫిన్ సెంటర్ల పై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు హోటళ్లలో, టిఫిన్ సెంటర్లలో పలువురు నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య సిలిండర్లకు బదులుగా అక్రమంగా డొమెస్టిక్ వంట గ్యాస్ సిలిండర్లను వాడుతున్నట్లు కనపడడంతో 22 సిలిండర్ లను సీజ్ చేశారు. వాణిజ్య కేంద్రాలలో డొమెస్టిక్ ఎల్.పి.జి గ్యాస్ సిలిండర్ ను వాడుతున్నందున వాటిని సీజ్ చేసి ఎల్.పి.జి గోడౌన్ వారికి సేఫ్ కస్టడీ నిమిత్తం అప్పగించి వాడకము దారుల పైన 6ఏ కేసులు నమోదు చేసినట్లు వారు తెలిపారు. వాణిజ్య కేంద్రాలు ఎవరు కూడా డొమెస్టిక్ సిలిండర్లు వాడొద్దని, వారు కమర్షియల్ గ్యాస్ మాత్రమే వాడాలని వారు సూచించారు. ఈ దాడులలో కరీంనగర్, గంగాధర, సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్లు సురేందర్, ఉష, హుజురాబాద్, కరీంనగర్, తిమ్మాపూర్ సివిల్ సప్లై ఇన్స్పెక్టర్లు ఇల్లందుల వినోద్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, అన్వర్, ఉద్యోగి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## హెల్త్ క్యాంపులు.. సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక హెల్త్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా స్పెషలిస్ట్ డాక్టర్ల సేవలను గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ఇప్పటికే 18 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో శిబిరాలు ముగిశాయని, మిగిలిన చోట్ల మార్చి చివరి నాటికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లోని విద్యార్థులకు కూడా ప్రత్యేక పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పిల్లల్లో ఉన్న కంటి సమస్యలు, దంత సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.




## లింగంపేటలో ముగ్గురిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నమోదు

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం లింగంపేట గ్రామంలోని శ్రీ సీతారామస్వామి ఆలయ చైర్మన్ పదవి విషయంలో సర్పంచ్ కొక్కుల నరేష్, ఉప సర్పంచ్ ఆకుల ఎల్లయ్య, తర్రె చంద్రశేఖర్ ల మధ్య గొడవ తలెత్తిందని,తర్రె చంద్రశేఖర్ ను కులం పేరుతో దూషించిన సర్పంచ్ కొక్కుల నరేష్, ఉపసర్పంచ్ ఆకుల ఎల్లయ్య తో పాటు సుంకి వేణులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కాగా గొడవను ప్రోత్సహించిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దప్పుల అశోక్ పై కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్సై రమేష్ తెలిపారు, ఈ సంఘటనపై సోమవారం వేములవాడ డి.ఎస్.పి శ్రీనివాసులు లింగంపేటలో విచారణ చేపట్టారు.

## జాబితాపూర్లో దొంగల బీభత్సం

### మూడు ఇళ్లలో వరుస చోరీలు



జగిత్యాల రూరల్, ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని దొంగలు బీభత్సం సృష్టించారు. గ్రామంలోని ఓ కాలనీని లక్ష్యంగా చేసుకున్న దుండగులు,తాళం వేసి ఉన్న మూడు ఇళ్లలో చొరబడి భారీ చోరీకి పాల్పడ్డారు.బాధితుల కథనం ప్రకారం,ఆదివారం అర్ధరాత్రి దొంగలు పక్కా ప్లాన్తో ఈ చోరీకి పాల్పడినట్లు తెలుస్తోంది.బాధితులకు గ్రామంలోనే రెండు ఇళ్లు ఉండగా,ప్రస్తుతం వారు నివాసం ఉంటున్న ఇంటిని వదిలేసి,తాళం వేసి ఉన్న రెండో ఇంటిని దొంగలు ఎంచుకున్నారు. బాధితులు ఇంట్లో లేని సమయాన్ని గమనించి, అర్ధరాత్రి దాటిన తర్వాత తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించి.బీరువాల్లో భద్రపరిచిన బంగారం, వెండి ఆభరణాలను కొంత నగదు ఎత్తుకెళ్లారు.ఒకే రాత్రి వరుసగా మూడు ఇళ్లలో తాళాలు పగలగొట్టి దొంగతనం చేయడంతో ఉదయం నిద్రలేచిన బాధితులు,ఇళ్ల తాళాలు పగులగొట్టి ఉండటం చూసి నిర్ఘాంతపోయారు.లోపలికి వెళ్లి చూడగా సామాగ్రి చెల్లాచెదురుగా పడి ఉండటం,నగలు మాయమవ్వడంతో లబోదిబోమంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.సమాచారం అందుకున్న జగిత్యాల రూరల్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధితుల నుంచి వివరాలు సేకరించి,నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు

జూలపల్లి,ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు చలో అసెంబ్లీ ముట్టడి కి వెళ్తున్న జూలపల్లి బిజెపి నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ అరెస్టును నిరసిస్తూ బిజెపి మండల అధ్యక్షులు కొప్పుల మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని అన్నారు.ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలు వెంటనే అమలు చేయాలని సోమవారం హైదరాబాదులో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు.ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రెటరీ బొజ్జ సంపత్,ఉపాధ్యక్షులు మెండ రాజయ్య,సీనియర్ నాయకులు పెద్దోళ్ల ఐలయ్య,కళ్లెం రమణారెడ్డి,గుంటి అనిల్, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నవోదయకు ఎంపికైన ఎంపీపీఎస్ కల్వకోట విద్యార్థి

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోనికల్వకోట ఎంపీపీఎస్ పాఠశాల నుండి నవోదయకు గోడ లక్ష దీపక్ ఎంపికైనారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ళ రమేష్ మాట్లాడుతూ మన పాఠశాల నుంచి నవోదయ కు ఎంపిక కావడం గర్వకారణమని, పాఠశాల ఉపాధ్యాయులను అభినందిస్తుమన్నారు. న్యూస్కల్ కాంప్లెక్స్ హెచ్ఎం త్రిలోచన్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకం సురేందర్ లు మాట్లాడుతూ లక్ష దీపక్ నవోదయ సీటు సాధించడం అభినందనీయమని, పిల్లలు లక్ష్యాలను ఏర్పరచుకొని ముందుకు సాగాలని భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అదే రవితేజ, ఉపాధ్యాయులు సునీల్ కుమార్, సుజాత , సుధాకర్, ఉస్మాన్ , సుమలత,ఎల్ల రాజేష్, లింగంపల్లి భరత్, కటకం భూమేష్, అదే రమేష్, సతీష్ కుమార్ లు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ మైనార్టీలకు మోసం చేసింది

కోరుట్ల, ప్రభాతవార్త :



తెలంగాణ ముస్లిం మైనార్టీలను కాంగ్రెస్ ప్రభుత్వం అంకెల గారడీతో నమ్మించి వంచించిందని. ఖిముస్లిం డిక్లరేషన్ఖి హామీలను ఈ బడ్జెట్లో తుంగలో తొక్కారని కోరుట్ల బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ కోసం రూ. 300 కోట్లు ఉంటే, ఈ బడ్జెట్లో దాన్ని రూ.100 కోట్లకు తగ్గించారు. రూ. 200 కోట్లు (66!!) కోత విధించి ముస్లిం విద్యార్థుల చదువులను ఆపాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ముస్లిం మహిళలకు షాదీ ముబారక్ కింద ఖి1 తులం బంగారంఖి ఇస్తామన్న హామీకి బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, ఇది పేద ముస్లిం ఆడబిడ్డలను మోసం చేయడం కాదా? అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఫహీం, 15వ వార్డు కౌన్సిలర్ బాబా, 19వ వార్డు కౌన్సిలర్ ఎండి. మోసిన్, 32వ వార్డు కౌన్సిలర్ వసీం, నాయకులు ఎండి. సనావోద్దీన్, అస్లాం ఖురేషి, వసిక్ రెహ్మాన్, ఆబిద్ ఖాన్, ఇమ్రాన్, అజ్మత్, తైసీర్, నద్దు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సురభి నవీన్ జన్మదిన వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ జన్మదినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వగృహంలో బిజెపి, బిజేవైఎం, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సురభి నవీన్ కుమార్ నివాసంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం కోరుట్ల పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి గాంధీ రోడ్ లో గల శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్ లకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం మల్లాపూర్ మండలం సాతారం వద్ద గల నివేదిత వృద్ధాశ్రమంలో అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిజేవైఎం, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ అసెంబ్లీ ముట్టడి

మేడిపల్లి, ప్రభాతవార్త :



అసెంబ్లీ ముట్టడి సందర్భంగా మండల భారతీయ జనతా పార్టీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం జరిగినదని అక్రమ అరెస్టులకు బెదిరేది లేదని మండల అధ్యక్షులు చిట్యాల సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ క్యాతం దశరథ్ రెడ్డి, భీమరం మండల అధ్యక్షులు నాగం శివకుమార్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఎస్ఎన్ రెడ్డి, కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నాడి జగపతి రెడ్డి, సీనియర్ నాయకులు తాటిపల్లి జగన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోస్కి మధు పాల్గొన్నారు.

## భగత్ సింగ్, సుఖ్దేవ్, రాజ్‌గురు 95వ వర్ధంతి

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని కొండాపూర్ గ్రామంలో షహీద్ భగత్ సింగ్, సుఖ్దేవ్, రాజ్‌గురు గార్ల 95వ వర్ధంతి సందర్భంగా సామ్రాజ్య వాద యుద్ధ వ్యతిరేక దినంగా పాటించారు. భగత్ సింగ్ జీవితం స్వాతంత్ర్య సమరం, విప్లవాత్మక మార్పుకు శక్తివంతమైన చిహ్నంగా నిలిచిందని, వారి నాలుగు అసాధారణ అంశాలు – సామ్రాజ్యవాదంపై రాజీలేదన్నారు. మతకుల తత్వాల తుది వ్యతిరేకత, బూర్జువాభూస్వామ్య పాలన తిరస్కారం, మార్క్సిజంసోషలిజం పట్ల ధృఢ విశ్వాసం – యువతకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయని గుర్తుచేశారు.1931 మార్చి 23న లాహోర్ జైలులో ఉరితీయబడిన వీరుల త్యాగం అసమానతలు, దోపిడీలు నిర్మూలన కాకుండా స్వేచ్ఛ సమానత్వం సామ్యవాదం సాధ్యమయ్యే వరకు సజీవంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుత మధ్యప్రాచ్య సంఘర్షణల వల్ల ఎల్పిజీ ధరలు గణనీయంగా పెరిగాయన్నారు. హైదరాబాద్లో 14.2 కేజీ డొమెస్టిక్ సిలిండర్ ధర రూ. 995కు చేరిందని, ఇంధన ధరల పెరుగుదలతో నిత్యవసరాలు, రవాణా ఖర్చులు పెరిగి సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో యుద్ధాలను వెంటనే ఆపాలని, శాంతి చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించాలని, అన్ని ప్రభుత్వాలు శాంతి ప్రయత్నాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలు ఐక్యంగా యుద్ధ వ్యతిరేక ఉద్యమాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. నిత్యవసర ధరల నియంత్రణపై ప్రభుత్వాలు తక్షణ శ్రద్ధ చూపాలని కోరారు. భారతీయ కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కొండాపూర్ శాఖ, కొండాపూర్ గ్రామ వికాస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో చెరుకూరి రాజేశం నాయకత్వంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సిపిఐ జగిత్యాల జిల్లా కార్యదర్శి ఎద్దండి భూమయ్య, ఐక్యవేదిక అధ్యక్షులు పిట్టల నారాయణ, కార్యదర్శి ఎదులాపురం దుబ్బరాజం, ఉపకార్యదర్శి డప్పు ప్రేమ్ కుమార్, సీపీఐ మండల కార్యదర్శి మునుగూరి హనుమంతు ఉప ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు బొల్లె రాజయ్య, చిట్యాల లక్ష్మణ్, బట్టు రాజయ్య ఎదులాపురం శ్రీను, బాపురపు గంగన్న, దాసరి జగన్, పారకొండ గంగాధర్, ఎద్దండి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి శివాలయంలో హనుమాన్ దీక్ష స్వాములకు బిక్ష

మేడిపల్లి, ప్రభాతవార్త :



మేడిపల్లి మండల కేంద్రంలోని రాజరాజేశ్వర స్వామి సన్నిధానంలో హనుమాన్ దీక్ష స్వాములకు స్వామివారి ప్రసాదంగా భిక్ష ఏర్పాటు చేశారు. గురుస్వాములు క్యాతం గంగారెడ్డి, శేఖర్, ల ఆధ్వర్యంలో స్వామివారికి క్యాతం రాజేశ్వర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ చాలీసా, హారతి, అనంతరం స్వామి వారి ప్రసాదంగా మాలాధారణ చేసిన స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో క్యాతం రాజేశ్వర్ రెడ్డి, ఏలేటి లక్ష్మీ మ్రెడ్డి, బొంతల శివ ,గుండోజి కరుణాకర్, పాలెపు సురేష్ అంకం శ్రీనివాస్ సుద్దవేణి గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## రామకృష్ణ కళాశాలలో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



మేరా యువ భారత్, నెహ్రూ యువ కేంద్రం జగిత్యాల జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి, సాహితీ దివాస్ సందర్భంగా రామకృష్ణ డిగ్రీ పీజీ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వక్తలు భగత్ సింగ్ చేసిన పోరాటాన్ని కొనియాడారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్ ర్యాలీ కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రం జగిత్యాల జిల్లా నిర్వహకులు భూమేష్, గణేష్, రామక్రిష్ణ డిగ్రీ కళాశాల డైరెక్టర్ హరిప్రియ అంజయ్య గౌడ్, వైస్ ప్రిన్సిపల్ రాజ్ కుమార్ అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా హ్యాపీ ఫ్యామిలీ పేస్ట్ మరియు హ్యాపీ క్లబ్ నిర్వహణ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని సాయిరాంపురం కాలనీ లో గల శ్రీ చైతన్య పాఠశాలలో హ్యాపీ ఫ్యామిలీ పేస్ట్, హ్యాపీ క్లబ్ ను ఘనంగా నిర్వహించారు. ఈ పలువురు పెద్దలను తల్లిదండ్రులను గౌరవించడం తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి వారి యొక్క గొప్పతనాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జోన్ అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్, పాఠశాల ప్రిన్సిపల్ రేణుక మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువులోనే కాకుండా పెద్దలను తల్లిదండ్రులను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ శ్రీధర్ ,ఎజిఎం రాజు, అకాడమీ కోఆర్డినేటర్ ప్రవీణ్ ,అకాడమిక్ డీన్ రాజశేఖర్, సి బ్యాచ్ ఇంచార్జ్ అనిల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## సేవ పురస్కార అవార్డు అందుకున్న కుమారస్వామి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :




హైదరాబాద్ ఎల్బీనగర్ కేబీఆర్ కన్వెన్షన్ లో జరిగిన పద్మశాలి ఉగాది పురస్కారాల సేవా అవార్డును కోరుట్ల కు చెందిన గోసికొండ కుమారస్వామి కు ప్రముఖ సినీ నటుడు మాజీ మంత్రి బాబు మోహన్ అందజేశారు. హైదరాబాదులో రెండు రోజుల పాటు తెలంగాణ భాష సంస్కృత శాఖ సౌజన్యం లో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర పద్మశాలి సంఘం నిర్వహించిన పద్మశాలి టెక్స్టైల్ ఎక్స్ 2026 ఉగాది పురస్కారాలు అవార్డుల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పలుసేవ రంగంలో కృషి చేసిన వారికి రాష్ట్ర స్థాయి అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్, శ్రీనివాస్, తెలంగాణ పద్మశాలి రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్, ఇప్పనపల్లి రమేష్ మార్తా రమేష్, పద్మశాలి ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# మిల్లింగ్ ప్రక్రియ వేగవంతం చేసి నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### జిల్లా కలెక్టర్ హరిత

**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 23, ప్రభాతవార్త:**

మిల్లింగ్ ప్రక్రియ వేగవంతం చేసి నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె. హరిత అధ్యక్షతన రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ధాన్యాన్ని సమయానికి మిల్లింగ్ చేసి, నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని రైస్ మిల్లర్లను ఆదేశించారు. ధాన్యం సేకరణ అనంతరం మిల్లింగ్ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం చోటుచేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని, నిర్దిష్ట గడువుల్లో పనులను పూర్తి చేయాలని సూచించారు. బియ్యం నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. మిల్లింగ్ ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. ధాన్యం రవాణా, నిల్వ, మిల్లింగ్ వంటి అంశాలపై సమగ్రంగా చర్చించబడింది. రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకుంటారని కలెక్టర్ హామీ ఇచ్చారు. రైతులకు, ప్రభుత్వానికి నష్టం కలగకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మిల్లింగ్ ప్రక్రియలో నిర్లక్ష్యం ప్రదర్శించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన బియ్యం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్ల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

### మూత్రశాలలు నిర్మాణం నెలాఖరులోగా పూర్తి చేయాలి

ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద మంజూరైన మూత్రశాలల నిర్మాణాలు ఈ నెల 31వ తేదీలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ



మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు తో కలిసి గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎ. పి. ఓ.లు, సాంకేతిక సహాయకులు, సెర్ప్ ఎ. పి. ఎం.లతో ఉపాధి హామీ పథకం, స్త్రీ నిధి రుణాలు, బ్యాంకు రుణాల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 1084 ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా మూత్రశాలల నిర్మాణ పనులు ఈ నెల 31వ తేదీలోగా పూర్తి చేయాలని, ఆ దిశగా ఇంజనీరింగ్ అధికారులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది సమన్వయంతో పని చేయాలని తెలిపారు.

### ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యు) ఎం.డేవిడ్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలన్నారు. వివిధ సమస్యల పై పత్రికలలో వచ్చే ప్రతికూల వార్తల పై అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం అర్జిదారుల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు, ధరఖాస్తు దారులు పాల్గొన్నారు.

## షహీద్ దివస్ సందర్భంగా అమర వీరులకు ఘన నివాళులు

ప్రభాతవార్త కోనరావుపేట:



దేశ స్వాతంత్ర్య సమరంలో ప్రాణత్యాగం చేసిన అమర వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లకు షహీద్ దివస్ సందర్భంగాభారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు మిర్యాకర్ బాలాజీ మాట్లాడుతు. దేశ స్వాతంత్రం కోసం తమ భవిష్యత్తును, ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉరితాడును ముద్దాడిన అమర వీరుల త్యాగాలు చిరస్మరణీయమనిపేర్కొన్నారు. వారి త్యాగాలకు చిహ్నంగా నిర్వహిస్తున్న ఈ షహీద్ దివస్ మనందరికీ ప్రేరణనిస్తుందని తెలిపారు. 95వ వర్థంతి సందర్భంగా ఆ మహనీయులకు ఘనంగా జోహార్లు అర్పించారు. భరతమాత బిడ్డలం భగత్ సింగ్ తమ్ములం. అనే నినాదంతో యువతలో దేశభక్తిని పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు గొట్టే రామచంద్రం, మండల ప్రధాన కార్యదర్శి సురేష్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి వెలిశాల రవీందర్, మర్తనపేట మాజీ సర్పంచ్ జవాజీ తిరుపతి గౌడ్, రాష్ట్ర నాయకులు పూరుషోత్తం రావు, మండల నాయకులు మోతుకు మోహన్, చింతల పర్శరాములు, గోపు పర్శరాములు, చోటాపెల్లి వెంకటేష్, శశిధర్, దూర్ల శంకర్, బీజేవైఎం నాయకులు చల్ల జితేందర్ రెడ్డి, లంబ వేణు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా పదవ తరగతి ఇంగ్లీష్ పరీక్ష

### 99.91 శాతం హాజరు నమోదు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మూడవ రోజు సోమవారం అత్యంత ప్రశాంతంగా ముగిశాయి. మార్చి 26 వరకు జరిగే ఈ పరీక్షల్లో భాగంగా నేడు ఇంగ్లీష్ 68 పేపర్ పరీక్ష నిర్వహించారు. జిల్లాలోని అన్ని రెగ్యులర్ పరీక్షా కేంద్రాలలో అధికారులు పక్కా ఏర్పాట్లు చేయడంతో పరీక్షలు సజావుగా సాగాయి. నేడు జరిగిన ఇంగ్లీష్ పరీక్షకు జిల్లాలో మొత్తం 12,689 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా, 12,677 మంది విద్యార్థులు హాజరయ్యారు. కేవలం 12 మంది విద్యార్థులు మాత్రమే గైరహాజరయ్యారు. దీంతో జిల్లాలో విద్యార్థుల హాజరు శాతం 99.91గా నమోదైనట్లు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. పరీక్షల నిర్వహణ తీరును పర్యవేక్షించేందుకు జిల్లా ఉన్నతాధికారులు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్!!రెండు పరీక్షా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రెండు 2 కేంద్రాలను, జిల్లా విద్యాశాఖాధికారి ఆరు కేంద్రాలను తనిఖీ చేశారు. ప్రభుత్వ పరీక్షల జిల్లా సహాయక పరిశీలన అధికారి మూడు కేంద్రాలను సందర్శించగా, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లా వ్యాప్తంగా 42 కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి. జిల్లా వ్యాప్తంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, నిబంధనల ప్రకారం పరీక్ష ప్రశాంతంగా నిర్వహించబడినట్లు విద్యాశాఖ కార్యాలయం తెలిపింది.

## ఎల్లమ్మ గుట్టను అక్రమ తవ్వకాల నుంచి కాపాడాలి

### జాతీయ బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్

### ఆకుల స్వామి వివేక్ పటేల్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఎల్లమ్మ గుట్టను అక్రమ తవ్వకాల నుంచి కాపాడాలని జాతీయ బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ విజ్ఞప్తి చేశారు. సోమవారం పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్, మైనింగ్ ఏడీకి ఆకుల స్వామి వివేక్ పటేల్ ఫిర్యాదు చేశారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఎల్లమ్మ గుట్ట, ఓదెల మండలంలోని కొలనూర్ గ్రామంలో ఉన్న ధన గుట్టను అక్రమంగా తవ్వుతూ కరిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి పగలు తేడా లేకుండా ట్రాక్టర్లు, లారీలు, టిప్పర్లతో మొరాన్ని కొల్లగొడుతూ వెంచర్లకు తరలిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ అక్రమ తవ్వకాల వల్ల పర్యావరణం దెబ్బతినడంతో పాటు ప్రభుత్వానికి రావాల్సిన రాయల్టీ ఆదాయానికి గండి పడుతోందని ఆరోపించారు. జిల్లా యంత్రాంగం తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, గుట్టలను ధ్వంసం చేస్తున్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## పట్టణ పరిశుభ్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

### మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** పట్టణ పరిశుభ్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ ఛైర్మన్ బిరుదు రాధాకృష్ణ పేర్కొన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా 4వ వార్డులో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన జీవనానికి అవసరమని తెలిపారు. ప్రజలు తమ ఇళ్ల చుట్టూ చెత్త వేయకుండా శుభ్రత పాటిస్తూ మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, చింతల రాజు, ఉట్ల వర ప్రదీప్, తొర్రికొండ ప్రభాకర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొని వీధులు, కాలువలను శుభ్రపరిచారు. పట్టణ అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## మట్టి క్వారీ అక్రమ తవ్వకాలపై విచారణ జరపాలి

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** తురుకలమద్దికుంట మట్టి క్వారీ అక్రమ తవ్వకాలపై విచారణ జరపాలని ఫిర్యాదుదారు మహమ్మద్ సలావుద్దీన్ కోరారు. సోమ వారం పెద్దపల్లి మండలం తురుకలమద్దికుంట గ్రామంలో పరిమితికి మించి జరుగుతున్న మట్టి తవ్వకాలపై మహమ్మద్ సలావుద్దీన్ జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 390లో 1.54 హెక్టార్ల విస్తీర్ణంలో గంట్ల విజయకుమార్ రెడ్డి పేరిట ఉన్న మట్టి క్వారీలో గత కొన్ని సంవత్సరాలుగా అనుమతించిన పరిమితిని మించి పెద్ద ఎత్తున తవ్వకాలు జరిపినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ తవ్వకాలు రామ్ రెడ్డి అనే వ్యక్తి ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయని, ఇప్పటికే జరిగిన ఈటీఎస్ (జుగిళీ) సర్వేలో అక్రమాలు బయటపడినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. హద్దులు దాటి మట్టి తరలించడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం జరుగుతోందని, వెంటనే క్వారీ అనుమతులు రద్దు చేసి పెనాల్టీలు విధించాలని డిమాండ్ చేశారు. సమగ్ర సర్వే నిర్వహించి అక్రమ తవ్వకాలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.

## మా వార్డులో సీసి రోడ్డు, డ్రైనేజి ఏర్పాటు చెయ్యండి

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామం లో సోమవారం రోజున జరిగిన గ్రామ సభలో 9వ వార్డు సమస్యల గురించి గ్రామ సభలో వినతిపత్రం అందజేశారు. త్రాగు నీరు, సీసి రోడ్డు, డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నామని వినతి పత్రం లో పేర్కొన్నారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ సాంబారి భారతమ్మ, పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఉపసర్పంచ్ పైడిపల్లి వెంకటేష్, 9వ వార్డ్ మెంబర్ జెట్టి లత, గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో గుండ సాయి చంద్, కయ్యం సాయి, కయ్యం రజినీకాంత్, కయ్యం సారంగం, ఉప్పుల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల అరెస్టు

**మానకొండూర్: ప్రభాతవార్త :** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు నేతృత్వంలో ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో కార్యక్రమానికి వెళ్లకుండా మానకొండూర్ మండల బిజెపి నాయకులను అర్ధరాత్రి అరెస్టు చేసి మానకొండూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకట్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి మాట్లాడుతూ.. అవినీతి, అరాచక, కమీషన్ల పాలన కొనసాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసేందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు అసెంబ్లీ ముట్టడి కి పిలుపునివ్వగా హైదరాబాద్ వెళ్లకుండా అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, లేదంటే బిజెపి ఆధ్వర్యంలో మరిన్ని ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. లక్ష్మీ ‌ ్మపూర్ ఉప సర్పంచ్ ప్రవీణ్, ఓబిసి మోర్చా జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి మియాపురం లక్ష ్మణాచారి, బిజెపి మండల ఉపాధ్యక్షుడు శీలం కుమార్ యాదవ్, ఎస్సీ మోర్చ మండల ప్రధాన కార్యదర్శి కోంద్ర సురేష్, సాయవేని సంపత్, ప్రదీప్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

## రైస్ బ్యాగ్ ఛాలెంజ్ పోస్టర్ ఆవిష్కరించిన ఆర్డీఓ

**అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ.**



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** మెటుపల్లి కి చెందిన అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రైస్ బ్యాగ్ ఛాలెంజ్ పోస్టర్ ను ఆర్డీవో నర్సింహారావు సోమవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆర్డీవో నర్సింహ్ రావు మాట్లాడుతూ.. నిరుపేదలకు, ఆకలితో ఉన్న ప్రతి ఒక్కరికి అన్న దానం చేయాలనే నిర్ణయం గర్వించదగ్గ విషయమని అన్నారు. దేశం కోసం, దేశ స్వాతంత్రం కోసం బలిదానం చేసిన భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు ల ప్రాణత్యాగానికి గుర్తుగా.. వారిని స్మరిస్తూ బలిదాన్ దివాస్ సందర్భంగా మెటుపల్లి ప్రాంతంలో ఎవరు ఆకలితో బాధపడకుండా ప్రతి ఒక్కరికి ప్రతి రోజు అన్నాన్ని (అన్నదానం) అందించాలనే ఉద్దేశ్యంతో మెట్పల్లి ఆర్డీవో నరసింహ రావు చేతులమీదుగా రైస్ బ్యాగ్ ఛాలెంజ్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగిందని ట్రస్ట్ చైర్మన్ పుల్ల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. అలాగే నిరు పేదలకు, రోజు కూలీలకు, హాస్పిటల్ కు వచ్చే పేషెంట్ లకు ప్రతి ఒక్కరికి ప్రతిరోజు అన్నదానాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి కడుపునిండా భోజనం పెట్టాలనే ఉద్దేశ్యంతో రైస్ బ్యాగ్ ఛాలెంజ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ పేర్కొన్నారు . ఈకార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, జగ్గాసాగర్ సర్పంచ్ పుల్ల జగన్, బండారి శివ, పొన్నం శ్రీనివాస్, పారిపెల్లి హరీష్, వేముల శివ, ఉదయ్ కుమార్, తోట అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**అసెంబ్లీలో ప్రస్థావించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్.**



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** పెండింగ్ లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం అసెంబ్లీలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ఎప్పుడు అమలు చేస్తారని, అలాగే పెండింగ్‌లో ఉన్న 5 డీఏలు ఎప్పుడు విడుదల చేస్తారో స్పష్టమైన టైమ్‌లైన్ ప్రకటించాలని ఎమ్మెల్యే సంజయ్ డిమాండ్ చేశారు. అలాగే రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన పెన్షన్ బకాయిలు, ఇతర ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులు, పెన్షనర్ల ఆర్థిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని ఆయన పేర్కొన్నారు. మెట్‌పల్లి, కోరుట్ల ప్రాంతాల్లోని వ్యాపార సముదాయాలైన సెల్ పాయింట్స్, కిరాణా దుకాణాలు, బట్టల షాపులు, ఇతర వ్యాపార సంస్థలలో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితి దయనీయంగా ఉందని అసెంబ్లీలో ప్రస్థావించారు. ఇలాంటి కార్మికులకు ఎలాంటి ఉద్యోగ భద్రత లేకపోవడం, తక్కువ జీతాలు పొందడం, సామాజిక భద్రతా పథకాలు అందకపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని అన్నారు. వారి సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ పరంగా సహాయం అందించాలని, కనీస వేతనాలు, భద్రతా పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలోని ఉద్యోగులు, పెన్షనర్లు, చిన్న వ్యాపార దుకాణాల్లో పనిచేసే కార్మికుల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్క రించాలని, వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## భగత్ సింగ్ ఆశయాలను సాధిద్దాం

**ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు దుర్గరాజ్**



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** షహీద్ భగత్ సింగ్ , రాజు గురు, సుఖదేవ్ ల వర్థంతిని ఎన్ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు కోట దుర్గరాజు ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో సోమవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు కోట దుర్గరాజు మాట్లాడుతూ భగత్ సింగ్ బ్రిటీష్ సామ్రాజ్యావాదానికి వ్యతిరేకంగా స్వేచ్ఛ కోసం, స్వాతంత్రం కోసం బ్రిటిష్ పరిపాలన నుండి విముక్తి కోసం రాజీలేని పోరాటాలను కొనసాగించి వీరమరణం పొందారన్నారు. సోషలిస్ట్ లౌకికవాదం తో కూడిన ఉద్యమాలను ఎలాంటి మత విశ్వాసాలకు దూరంగా తన జీవితాన్ని కొనసాగించారు .! బ్రిటిష్ సామ్రాజ్యవాదంనశించాలివిప్లవం వర్ధిల్లాలి !అనే నినాదంతో అదే తమ పవిత్రాశయంగా అత్యున్నత రాజకీయ విశ్వసంగా ప్రకటిస్తూ తుది శ్వాస విడిచారన్నారు. 1928 ఢిల్లీ కేంద్రంగా రెండు రోజులు సమావేశాలు నిర్వహించి, సోషలిస్ట్ అనే పదానికి, లౌకిక దృక్పథానికి ప్రణాళికలో మౌలికమైన మార్పుకు ఆమోదం పొందేటట్లు చేయడంలో భగత్ సింగ్ పాత్ర కీలకమన్నారు. ఆనాడే భగత్ సింగ్ తాము కోరుకుంటున్న స్వాతంత్రం కొద్ది మంది సంపన్నుల కోసం కాదని కోట్లాది శ్రమజీవుల కోసమని ప్రజలకు సూటిగా అర్థమయ్యేలా చెప్పారని గుర్తుచేశారు. నేటి పాలకవర్గాలు నోటితో పొగుడుతూ ఆచరణలో ఆయన బోధించిన లౌకిక వాదాన్ని సోషల్టి సమాజాన్ని నోసటితో వెక్కిరిస్తున్నారు . కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం భగత్ సింగ్ ఆశయాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ వస్తున్నాయన్నారు . పాఠ్యాంశాల్లో భగత్ సింగ్ చరిత్రను కూడా తొలగించారని మండిపడ్డారు. భగత్ సింగ్ ఆశయాలను ముందుకు తీసుక పోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉన్నదన్నారు , భగత్ సింగ్ కోరుకున్న భావజాలాన్ని దేశం నలుమూలలకు వ్యాపింప చేయాలని పిలుపు నిచ్చారు. ఫ్యాక్టరీలు, కార్ఖానాలు, మురికి వాడలు, గ్రామాల్లో కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న పూరి గుడిసెల్లో నివసిస్తున్న కోట్లాది ప్రజానీకాన్ని పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయాల విద్యార్థులను పోరాటాలలో భాగస్వామ్యం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు శ్రీధర్ , టి ఎస్ ఏ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ ఎం శ్రీకాంత్ యాదవ్, ఓయూ అధ్యక్షులు నామ సైదులు, రాష్ట్ర అధ్యక్షుడు విజయ నాయక్ , ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మహేందర్, రుద్రాక్ష, సాయి, రమేష్ ,విశాల్, పాల్గొన్నారు.

## చలో అసెంబ్లీ ముట్టడికి ముందే బిజెపి నేతల అరెస్ట్

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు జరుగు తున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీల అమలు కోసం చలో అసెంబ్లీ ముట్టడికి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పిలుపు నివ్వగా.. మెట్పల్లి పోలీసులు సోమవారం అర్ధరాత్రి నేతలను ముందస్తు అరెస్టు చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షుడిని పోలీసులు ఇంటికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ బొడ్ల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు పరిచేందుకు అసెంబ్లీ ముట్టడి కార్య క్రమానికి బిజెపి శ్రేణులు తరలి వెళ్లేందుకు సిద్ధమవగా పోలీసులు ముందస్తు అరెస్ట్ లు చేయడం అన్యాయమన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం ప్రాథమిక హక్కని దాన్ని నొక్కి ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేస్తుందని రాబోవు రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ లు అమలుపరిచే దాకా బిజెపి పోరు ఆగదన్నారు. ముందస్తు అరెస్ట్ అయిన వారిలో బిజెపి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనికెల నవీన్, పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ ప్రధాన కార్యదర్శి సుంకేట విజయ్, కోయల్ కార్ లింగేశ్వర్, మురళి, బొడ్ల నాగేష్, అరిగెల రాకేష్, బొడ్ల నరేష్, కలికోట శ్రీకాంత్, క్రాంతి కిరణ్, లోలపు అనిల్ నరేష్ తదితరులున్నారు.



## శ్రీనివాసరావు కి ఇంటర్నేషనల్ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**

మెట్ పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెలుముల శ్రీనివాసరావు కు ఇంటర్నేషనల్ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డ్ కు ఎంపికయ్యారు. మెట్ పల్లి లయన్స్ క్ల బ్ ఆధ్వర్యంలో చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా శ్రీనివాసరావుకు ఇంటర్నేషనల్ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డ్ లభించిందన్నారు. ఇట్టి అవార్డును రాష్ట్ర ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ చేతుల మీదుగా సోమవారం అందజేశారు. కాగా ఇంటర్నేషనల్ అవార్డు రావడం పట్ల శ్రీనివాసరావు ను పట్టణ ప్రజలు అభినందించారు.




## బడ్జెట్‌లో బీసీలకు జరుగుతున్న మోసం పై నిరసన

**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :**



బడ్జెట్ పేరుతో బీసీ వర్గాలను మోసం చేస్తున్న ఈ ప్రభుత్వ వైఖరిని తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. సోమవారం పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద తెలంగాణ రాజ్యాధికారి పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నిజాంబాద్ జిల్లా ఇన్చార్జి ఆకుల హనుమాన్లు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... బీసీల అభివృద్ధి కోసం నిధులు కేటాయించకుండా, ఖాళీ హామీలతో కాలం గడుపుతూ వారి హక్కులను దోచుకుంటోంది. ఇది సాధారణ నిర్లక్ష్యం కాదు బీసీలపై జరుగుతున్న స్పష్టమైన అన్యాయం. ఈ అన్యాయాన్ని ఎదిరిస్తూ, బీసీల హక్కుల సాధన కోసం ఆకుల హన్మాండ్లు ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆకుల హన్మాండ్లు టి ఆర్ పి రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జ్, డివిజన్ అధ్యక్షులు పున్నం గౌడ్, మహిళా అధ్యక్షురాలు క్యాతం లావణ్య , పట్టణ వైస్ ప్రెసిడెంట్ మధు పాల్గొని ప్రభుత్వ వైఖరిపై మండిపడ్డారు. మా హక్కులు బీసీ వర్గాలకు తక్షణమే ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి బీసీ కార్పొరేషన్లకు సరిపడ నిధులు విడుదల చేయాలి, విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించాలి ప్రతి సంక్షేమ పథకంలో బీసీలకు న్యాయం చేయాలి బీసీల హక్కులు కాపాడే వరకు మా పోరాటం ఆగదు తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోరాటం కొనసాగుతుంది ఆకుల హనుమన్లు పేర్కొన్నారు.

## 3 రోజుల పాపకు ప్లేట్లెట్స్ దానం చేసిన హరీష్ స్వామి.

**మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణంలోని బేబి కేర్ చిల్డ్రన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న 3 రోజల బాబుకు అత్యవసర చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ ప్లేట్లెట్స్ రాండం డోనర్ ప్లేట్లెట్స్ ఎక్కించాలని డాక్టర్ చెప్పడంతో పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ ను సంప్రదించగా సామాజిక సేవకుడు, శాశ్వత రక్తదాత పారిపెల్లి హరీష్ స్వామిని సంప్రదించగా హరీష్ స్వామి వెంటనే స్పందించి సోమవారం మెట్పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది. సోమవారం బలిదాన్ దివాన్ సందర్భంగా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సుఖ్ దేవ్, భగత్ సింగ్, రాజ్ గురు లను స్మరిస్తూ వారికి అంకితం చేస్తున్నాము జై హింద్. మండుటెండలో హనుమాన్ దీక్షలో ఉండి కూడా అత్యవసరం అని సమాచారం తెలపగానే 33వ సారి (రక్తం, ప్లేట్లెట్స్, ప్లాస్మా) రక్తదానం చేసిన పారిపెల్లి హరీష్ ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్, యువజన సంఘాల సభ్యులు, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

## పద్మశాలి సంఘం అధ్యక్షుడికి సన్మానం

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:**

మండలంలోని వేంపేట పద్మశాలి సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీరాముల పురుషోత్తం ను గ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, విజయ సాయి స్కూల్ కరస్పాండెంట్ పుల్ల ప్రదీప్ గౌడ్ వారి మిత్ర బృందం సోమవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పద్మశాలి సంఘ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పుల్ల శేఖర్ గౌడ్, మార్కెట్ కమిటీ సభ్యులు పల్లి శేఖర్ గౌడ్, వార్డ్ మెంబర్ దశకంట రాజు, ముత్యం రెడ్డి, ధర్మరాజు, పెద్ది శ్రీను, కొట్టాల శ్రీనివాస్, మ్యాడపు శేఖర్, అలీ, ఇప్ప జలందర్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి మున్సిపల్ పాలకవర్గం కృషి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:

పట్టణ అభివృద్ధికి మున్సిపల్ పాలకవర్గం కృషి చేస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ అన్నారు. సోమవారం సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ యాజమాన్యం మున్సిపల్ పాలకవర్గ సభ్యులకు ఆత్మీయ సన్మాన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ మాట్లాడుతూ అశోక్ రావు మున్సిపల్ కౌన్సిల్ ను సన్మానించడం పట్లా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .ఈ సన్మానం ద్వారా పట్టణాన్ని ఒక ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మాపై మరింత పెరిగిందని అన్నారు. పార్టీలకు అతీతంగా మనందరం పట్టణాన్ని స్వచ్ఛ సిరిసిల్లగా మార్చుతూ ఒక ఆదర్శవంతమైన పురపాలక సంఘంగా



తీర్చిదిద్దేలా కలిసికట్టుగా పనిచేయాలని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. కౌన్సిలర్ సభ్యులు కల్లూరి రేణుక , ఆడెపు చంద్రకళ , ఆకుల స్వప్న ,దార్నం అరుణ దొంతవేని కళ్యాణి ల, బోల్గాం వైష్ణవి మామిడాల మహేష్ , ఎలుక వెంకటేశం , లింగంపల్లి గంగరాజు , బుర్ర మల్లికార్జున్ , నెల్లుట్ల నరేష్ గారు, గెంట్యాల శ్యామల శ్రీనివాస్ , బత్తుల రమేష్ , ఊరకొండ లక్షీ ్మ , రిక్కమల్లే రజిత కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరి ప్రభాకర్ , వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు

## వడ్డెర సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ

ముస్తాబాద్ ప్రభాత వార్త:



చిప్పలపెల్లి గ్రామ వడ్డెర కాలనీలో 5 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న వడ్డెర సంఘ భవనానికి సర్పంచ్ మాచెట్టి లక్ష్మణ్ ఆధ్వర్యములో సోమవారం భూమిపూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ గాడిచర్ల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ ఎల్లం,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మేట రాజమల్లు,రామచంద్రం,రాములు,వడ్డెర సంఘం సభ్యులు,పాలక వర్గం తదితరులు పాల్గొన్నారు

## బడ్జెట్ లో ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు అన్యాయం

గంభీరావుపేట, ప్రభాతవార్త:




ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు అన్యాయం చేసిందని మండల ప్రధాన కార్యదర్శి గంధ్యాడపు రాజు ఆరోపించారు. సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. బడ్జెట్ కేటాయింపులో రైతులకు ఎక్కడ కూడా న్యాయం జరగలేదన్నారు. అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వము ఏ ఒక్క హామీ అమలు చేయలేదని విమర్శించారు. ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి మాట్లడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టి, కేవలం 10 సంవత్సరాలలో 3 లక్షల కోట్లు అప్పు చేస్తే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 2.6 సంవత్సరాల కాలంలో దాదాపు రూ. 4 లక్షల కోట్లు అప్పు చేయడం సిగ్గు చేటు అన్నారు. ఈ విధంగా అప్పులు చేస్తే రాష్ట్రము మరో ఉగాండా గా మారుతుందని ఎద్దేవా చేశారు. సమావేశంలో నాయకులు చేరాల వెంకటస్వామి గౌడ్, మాజీ సర్పంచ్ శివయ్య, వార్డ్ సభ్యులు రెడ్డిమల్ల రాజనర్సు, చిలుక ప్రశాంత్, పిట్ల శ్రీమతి, ఎగదండీ స్వామి, గ్యార దేవరాజు , పిట్ల బాబు, వహీద్, శనిగరపు ఆనందం, పాపగారి శ్రీనివాస్ గౌడ్, నాగరపు దేవేందర్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

## వైభవంగా శివపార్వతుల కళ్యాణం.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం భరత్ నగర్ కాలభైరవ స్వామి గుట్ట పైన శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.శివపార్వతుల కళ్యాణంలో భాగంగా భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల దేవేంద్ర వెంకన్న, కాలభైరవ స్వామి ఆలయ పూజారి శివరామస్వామి, భక్తులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..



## సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:



సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించారు. మొత్తం 167 అర్జీల రాగా, సంబంధిత అధికారులకు అందజేశారు.రెవెన్యూ శాఖకు!!62, గృహ నిర్మాణ శాఖకు 28, డీఆర్డీఓకు!!-!!19, జిల్లా పంచాయతీ కార్యాలయం 9, ఉపాధి కల్పన అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎస్పీ కార్యాలయానికి 5 చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కు 4, జిల్లా విద్యాధికారి, జిల్లా వైద్యాధికారి, జిల్లా సంక్షేమ శాఖ, నీటి పారుదల శాఖ, సెస్ ఎండీకి 3 చొప్పున, జిల్లా పౌర సరఫరాల శాఖ, మైనింగ్ శాఖ అధికారి, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయం, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు 2 చొప్పున, మత్స్య శాఖ అధికారి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి, ఈడీఎం, ఈఈ ఆర్ అండ్ బీ, మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, సబ్ రిజిస్టర్ సిరిసిల్లకు ఒకటి చొప్పున వచ్చాయి. వాటిని సంబంధిత కార్యాలయాలకు పంపించారు.!!ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాబాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా సుద్దాల దేవయ్య

ముస్తాబాద్ ప్రభాత వార్త



:బీసీ సాధికారిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య ఆధ్వర్యములో చిప్పలపెల్లి గ్రామానికి చెందిన సుద్దాల దేవయ్యను మండల బీసీ సాధికారిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా సోమవారం నియమించారు.ఈ కార్యక్రమములో ఉత్తర తెలంగాణ ఇన్చార్జి పోలాస నరేందర్,యూత్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మ్నెగని మనోహర్,బొప్ప నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేతలు ముందస్తు అరెస్టు.

.తంగళ్ళపల్లి,ప్రభాత వార్త.

.బిజెపి పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు నేతృత్వంలో చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న తంగళ్ళపల్లి మండల బిజెపి నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చేందుకు పోరాడుతామని అన్నారు.ప్రతిపక్షాలను ప్రశ్నించకుండా అడ్డుకోవడం దుర్మార్గపు చర్య అన్నారు.ప్రజల పక్షాన భాజపా ఎప్పుడు పోరాటం చేస్తుందని పేర్కొన్నారు.అరెస్ట్ అయిన వారిలో బిజేవైఎం జిల్లా అధ్యక్షులు అంకిరెడ్డిపల్లి సర్పంచ్ రాజిరెడ్డి,జిల్లా కోశాధికారి రామలింగారెడ్డి,కోల ఆంజనేయులు,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వినయ్,అంకుసాపూర్ పూర్ సర్పంచ్ అంచ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు..

# సిరిసిల్ల వార్త



## పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

:రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని గీతా నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఏ, బీ వింగ్ పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా పరిశీలించారు . సౌకర్యాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

## లింగన్నపేటలో చలివేంద్రం ప్రారంభం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం లింగన్నపేట బస్టాండ్ ఆవరణలో హరిహర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎస్సై అనిల్ కుమార్ సోమవారం ప్రారంభించారు. 18 సంవత్సరాలుగా ప్రతి వేసవి నందు ప్రజల దాహార్తి తీర్చడానికి హరిహర ఆటో యూనియన్ ముందుకు వచ్చి చదివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిట్ల ఎల్లం, ఉప సర్పంచ్ నర్సింలు, మాజీ ఉపసర్పంచ్ దుబాసిరాజు, హరిహర ఆటో యూనియన్ అధ్యక్షులు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బాపూరావు, కోశాధికారి రాజు,కాంగ్రెస్ నాయకులు గంగి స్వామి, జోగు సురేష్ లతోపాటు పలువురు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన బిజెపి నాయకులను స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందరావు పిలుపు మేరకు హైదరాబాద్ వెళ్లే ప్రయత్నములో పోలీసులు అడ్డుకోవడం కాంగ్రెస్ వ్యతిరేఖ పాలనకు నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలోబిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్,సీనియర్ నాయకులు దేశెట్టి శ్రీనివాస్,మేకల మల్లేశం,మామిడి హరీష్,నాగ సముద్రాల సంతోష్,తిప్పారపు శ్రవణ్,గుంటి మహేష్ , పినికాశి అనిల్ ఉన్నారు.



# పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహణ

## - పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా సోమవారం జగిత్యాల పట్టణ కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్ ) పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. పరీక్షా గదుల్లో వెలుతురు, తాగునీరు, శౌచాలయాల నిర్వహణ సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో పారదర్శకత, క్రమశిక్షణ పాటించడం అత్యంత ముఖ్యమని తెలిపారు.



పరీక్షలు నిబద్ధతతో, భాద్యతగా నిర్వహించాలని సూచించారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్షలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ పరిశీలనలో డి ఇ ఓ కె. రాము , జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## కవయిత్రి సింగం పద్మకు ఉగాది పురస్కారం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త**

జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం సభ్యురాలు ప్రముఖ కవయిత్రి సింగం పద్మకు ప్రముఖ సినీ హాస్య నటులు బాబు మోహన్ చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందజేశారు. హైదరాబాద్ పద్మశాలి టెక్స్ టైల్స్ మరియు లైఫ్ స్టైల్ ఎక్స్ పో ఆధ్వర్యంలో ఈ పురస్కారాన్ని కె బి ఆర్ క్షన్వెన్షన్ హైదరాబాద్ లో ఆదివారం రాత్రి అందజేశారు. ఈ అవార్డు సాహిత్య పరంగా నాకు మరింత బాధ్యత పెంచిందని సింగం పద్మ అన్నారు. ఈ అవార్డు పట్ల కళాశ్రీ అధినేత గుండేటి రాజు, అడ్మిన్స్ అయిత అనిత, మద్దెల సరోజన , లక్కరాజు శ్రీలక్ష్మి, ములస్తం లావణ్య, మాడిశెట్టి శ్రీనివాస్, ఓదెల గంగాధర్, రుద్రాంగి కమల తదితరులు అభినందించారు.

# మహిళా సంఘ భవనాలకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ శంకుస్థాపన

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం అంబారిపేట, మోతే జగిత్యాల మండలం రూరల్, అర్బన్ పరిధిలోని అంబారిపేట, మోతే, తిమ్మాపూర్, పోరండ్ల సోమనపల్లి, తాటిపల్లి గ్రామాలలో 90 లక్షల నిధులతో నిర్మించనున్న నూతన మహిళా సంఘ భవనాలకు సోమవారం రోజున జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ భూమిపూజ చేసి, శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, రైతుల పక్షపాతి అని, నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. జగిత్యాల పట్టణానికి సమీపంలోని అంబారిపేట అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన అర్బన్ పార్కును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతున్నట్లు ఆయన వెల్లడించారు మహిళల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, జగిత్యాల మండలానికి 35 మహిళా సంఘ భవనాలు మంజూరు కావడం శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు మహిళా సంఘాల కోసం 30 లక్షల రూపాయలతో గోదాం నిర్మాణం చేపట్టనున్నట్లు, తాటిపల్లి గ్రామంలో మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సోలార్ యూనిట్ మంజూరు చేశామని తెలిపారు. జగిత్యాల నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, పేదల సొంతింటి కల త్వరలోనే సాకారమవుతుందని, ఏటీసీ కేంద్రం ఏర్పాటు ద్వారా యువతకు వృత్తి విద్యా కోర్సుల్లో నైపుణ్యం పెంచి, ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామన్నారు. ఉపాధి హామీ పథకంలో కేంద్రం తెచ్చిన కఠిన నిబంధనల వల్ల గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతోందని విమర్శించారు. అలాగే, రాష్ట్రం నుంచి వెళ్లే జీఎస్టీ పన్నుల్లో కేవలం 41 శాతం మాత్రమే తిరిగి రావడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. రాజకీయాలు కేవలం ఎన్నికల వరకే అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రజా పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, ఎంపీఓ వాసవి, సర్పంచులు గంగాధర్, మహేష్, నక్క హరీష్, చెవుల గంగన్న, బొలిశెట్టి గంగారెడ్డి లు రాజమల్లయ్య, విజయ్, ఆర్, ఐ లు నరేందర్, భూమయ్య, నాయకులు దామోదర్ రావు ఎల్లారెడ్డి, నక్కల రవీందర్ రెడ్డి, బాల ముకుందం, రౌతు గంగాధర్, సందీప్ రావు, ములసపు మహేష్, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మహిళ సంఘాల సభ్యులు అధికారులు, ఏపీఎం, తదితరులు పాల్గొన్నారు.

## పొలాస రైతు వేదికలో వార్డు సభ్యుల శిక్షణా శిబిరం ప్రారంభం

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామంలోని రైతు వేదికలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు శిక్షణా కార్యక్రమం సోమవారం రోజున ప్రారంభమైంది. రెండు విడతలుగా నిర్వహించే ఈ శిక్షణలో భాగంగా, నేటి నుండి మార్చి 26వ తేదీ వరకు మొదటి విడత శిక్షణ కొనసాగనుంది. ఇందులో 15 గ్రామాలకు చెందిన 130 మంది వార్డు సభ్యులు పాల్గొననున్నారు. మిగిలిన 14 గ్రామాల సభ్యులకు ఏప్రిల్ మాసంలో శిక్షణ ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మధుసూదన్, ఎంపీడీఓ రమాదేవి, డీఎల్పీఓ విమల, మండల పంచాయతీ అధికారి కందుకూరి రవిబాబులు సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. పంచాయతీరాజ్ చట్టం, వార్డు సభ్యుల విధులు, అధికారాలు, గ్రామ అభివృద్ధిలో వారి పాత్ర వంటి 16 కీలక అంశాలపై ఈ శిక్షణ ఇస్తున్నట్లు వారు పేర్కొన్నారు. వార్డు సభ్యులు ప్రతిరోజూ శిక్షణకు హాజరై, పంచాయతీ ఆదాయవ్యయాలు, పరిపాలనపై పూర్తి అవగాహన పెంచుకోవాలని అధికారులు సూచించారు. రాబోయే ఐదు సంవత్సరాల పదవీకాలంలో ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ, గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మధుసూదన్, ఎంపీడీవో రమాదేవి డివిజనల్ పంచాయతీ అధికారి విమల మండల పంచాయతీ అధికారి కందుకూరి రవిబాబు పొలాస గ్రామ సిబ్బంది, మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## -జిల్లా అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్ అధ్యక్షతన సోమవారం జిల్లా కలెక్టరేట్లో జిల్లా గ్రంథాలయ సంస్థ జగిత్యాల గ్రంథాలయ సంస్థ సమావేశము జరిగినది. ఇట్టి సమావేశమునకు సంబందిత జిల్లా అధికారులు, గ్రంథాలయ సంస్థ అధికారులు మరియు మున్సిపల్ కమిషనర్ లు హాజరైనారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ మాట్లాడుతూ2025-26 సంవత్సరం కు సంబంధించి గ్రామపంచాయతీలు మరియు మున్సిపాలిటీలలో నిబంధనల ప్రకారం చెల్లించవలసిన 8 శాతం గ్రంథాలయ పన్ను బకాయిలను గ్రంథాలయ సంస్థకు సకాలంలో పూర్తిగా



చెల్లించుటకు తగు చర్యలు తీసుకోవాలని మరియు జిల్లా గ్రంథాల సంస్థ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారుఇట్టి సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఏ సరిత, జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు

## రామాజీపేటలో జరిగే సీతారాముల కళ్యాణంకు ఆహ్వానం

**రాయికల్ -ప్రభాతవార్త:** రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో ఈనెల 27 రోజున జరగబోయే సీతారాముల కల్యాణ మహోత్సవానికి ప్రముఖులకు ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ అధ్యక్షులు కోల రాజు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు సోమవారం రోజు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ , మాజీ మంత్రి జీవన్ రెడ్డి, జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావసంత సురేష్ లను ప్రత్యేకంగా మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ సీతారాముల స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించడం జరిగింది. అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామంలో జరిగే సీతారాముల కళ్యాణంలో మండల ప్రజలు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ హరీష్ రావు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జుల మోహన్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు అనుపురం సత్యం గౌడ్, బీజేపీ గ్రామ అధ్యక్షులు బోయిని నరేందర్ కమిటీ సభ్యులు పాల్గొని ఆహ్వాన పత్రిక అందించారు.



# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారు లతో నేరుగా మాట్లాడి వారి సమ స్యలను తెల ుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.



# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**■ కలెక్టర్ చిత్రా మిశ్రా**

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 233 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా, మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ లో ఉంచవద్దని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

# 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రణాళిక

**●కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



రబీ సీజన్‌లో 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ వేణుతో కలిసి సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో 1.77 లక్షల ఎకరాల్లో వరి సాగవుతోందని, ఏప్రిల్ 15 నుండి మే నెలాఖరు వరకు కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపు మిల్లులకు తరలించేలా వాహనాలను సిద్ధం చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు, తేమ కొలిచే యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జిల్లాకు 1.1 కోట్ల గన్ని సంచులు అవసరమని, గన్ని సంచుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రైస్ మిల్లర్లు సకాలంలో బ్యాంక్ గ్యారెంటీలు సమర్పిస్తే ముందస్తుగా ధాన్యం కేటాయింపులు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ కాళిందిని, పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, మేనేజర్ శ్రీకాంత్, సహకార అధికారి శ్రీమాల, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

# మా మార్కెట్లు మాకు ఇచ్చి.. మా ఉపాధిని కాపాడండి

**◉గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం**

**జిల్లా అధ్యక్షుడు సలేంద్ర రాములు యాదవ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మా మార్కెట్లు మాకు ఇచ్చి మా ఉపాధిని కాపాడాలని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సలేంద్ర రాములు యాదవ్ జిల్లా యంత్రాంగాన్ని వేడుకున్నారు. సోమవారం పెద్దపల్లి కలెక్టరేట్ వద్ద గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గొంగడి ధరించి వినూత్న రీతిలో ధర్నా చేపట్టారు. ఒగ్గు కళాకారుడు నర్ర సతీష్ బృందం తమ సమస్యలపై గానం చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మార్కెట్ యార్డులకు నీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, మిగిలి ఉన్న 4,50,000 రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. పశు వైద్యశాలల్లో సిబ్బందిని నియమించి గొర్రెల కాపరులకు సమయానికి సేవలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాత రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి మేకల నరసయ్య యాదవ్, మండల అధ్యక్షులు దాడి చంద్రమౌళి యాదవ్, వేల్పుల రామ్మూర్తి యాదవ్, తాత సదానందం, తమ్మినవేణి కొమరయ్య, అట్లా లక్ష్మయ్య, నూనేటి సంపత్ యాదవ్, ఆవుల లత, రాములు యాదవ్, ఎలుక కొమురయ్య యాదవ్, బత్తిని లక్ష్మణ్ యాదవ్, ఆసరి రాయమల్లు యాదవ్, సింగారపు రవికుమార్ యాదవ్, పర్స సమ్మయ్య యాదవ్, అట్లా సాగర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైంది

**మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి**



**మానకొండూర్: ప్రభాతవార్త :**తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఆరు గ్యారంటీలకు నిధులు కేటాయించకపోవడం అన్యాయమని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రభుత్వంపై మండిపడ్డారు.మానకొండూర్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం అయిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.బడ్జెట్లో ఆరు గ్యారంటీలకు నిధులు కేటాయిం చకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసమన్నారు.ప్రభుత్వం మహిళలు,రైతుల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు.ఈ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసేలా ఉందని రసమయి ఎద్దేవా చేశారు.ప్రభుత్వ బడ్జెట్ కు నిరసనగా బడ్జెట్ ప్రతులను దహనం చేశారు.బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు,మండల అధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,పిట్టల మధు, అడప శ్రీనివాస్,గుర్రం కిరణ్,దండబోయిన శేఖర్,రహమత్,రాయికంటి కిరణ్, శామంతుల శ్రీనివాస్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## ముదిమాణిక్యంలో జాతీయ సేవా పథకం శిబిరం ప్రారంభం

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండలం లోని ముదిమాణిక్యం గ్రామంలో ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం వారం రోజుల శీతకాల శిబిరం సోమవారం రోజున ప్రారంభోత్సవం జరిగినది. ఈ ప్రారంభోత్సవానికి ముదిమాణిక్యం గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ అధ్యక్షత వహించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వెంకటరమణ ముఖ్య అతిథులుగా విచ్చేసినారు. గ్రామ సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎన్ఎస్ఎస్ శిబిరం ఎంతగానో తోడ్పడుతుందని, నేను నాకోసం కాదు నీకోసం అనే ఆశయానికి ప్రతి ఒక్క వాలంటీరు బద్ధుడు కావాలని అన్నారు. ఈ శీతకాల శిబిరంలో పరిసరాల పరిశుభ్రత, చెట్లు నాటడం, స్వచ్ఛభారత్ అవగాహన ర్యాలీలు నిర్వహించడం వంటి కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. ముఖ్య అతిథి బి వెంకటరమణ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ శిబిరాల ద్వారా ఉత్తమ నాయకత్వ లక్షణాలను పొందగలమన్నారు. వాలంటీర్లు గ్రామస్తుల స్థితిగతులను తెలుసుకోవడం కోసం పాటు ఉత్తమ సమాజ నిర్మాణ విషయంలో తగిన జ్ఞానాన్ని అర్జించగలుగుతారని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ గోలి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు సమస్యలు తెలుసుకొని వేసవి కాలంలో నీటి సమస్యను ఏ విధంగా అధికమించాలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బడి మానేసిన పిల్లలను బడికి వచ్చేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎన్ రజిత, ఆంజనేయులు, ఎన్ సంతోష్, పి విజయ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాక్సింగ్‌లో కనగర్తికి మరోసారి పథకాలు

ఓదెల,ప్రభాతవార్త:



తెలంగాణా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యం లో మార్చి 22 , 23 రోజుల్లో జరిగిన యూత్ అండర్ 17 అలాగే మెన్ అండ్ ఉమెన్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో కనగర్తి విద్యార్థులకు మరోసారి పథకాలు పొందారుకనగర్తి గ్రామానికి చెందిన వేల్పుల అక్షయ 6065 కేజీ ల విభాగం లో సిల్వర్ మెడల్‌దొడ్డి కీర్తన బ్రాంజ్ మెడల్స్ గెలిచారు మెడల్స్ గెలిచిన విద్యార్థులను ఎంఈఓ వై. రమేష్ గ్రామ సర్పంచ్ చొప్పరి సంధ్యా రాణి ,ఉప సర్పంచ్ మచ్చ సాయి రాణి వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

## పైడిమడుగు పి ఎ సి ఎస్ (పాక్స్ ) సంఘానికి జిల్లా కలెక్టర్ అభినందనలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జాతీయ స్థాయిలో మూడో స్థానంలో ఉత్తమ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గా అవార్డు పొందిన జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం పైడిమడుగు సహకార సంఘాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పైడిమడుగు పాక్స్ సంఘం ఆధ్వర్యంలో రైతులకు మరిన్ని సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్, పైడి మడుగు సంఘం పర్సన్ ఇన్ ఛార్జ్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ అసద్, కార్యదర్శి రాజేందర్, శ్యామ్ సుందర్, అనిల్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రామకోటి యజ్ఞం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** స్థానిక ఏవీఎస్ కన్వెన్షన్ హాల్‌లో సోమవారం రామకోటి యజ్ఞం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది. లోక కల్యాణార్థం చేపట్టిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని రామనామ స్మరణతో హాల్‌ను పునీతం చేశారు. ఈ యజ్ఞంలో ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ శ్వేత ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆమె సుమారు 650 మంది మహిళలను ఏకం చేసి, ఈ ఆధ్యాత్మిక క్రతువు విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో ఏవీఎస్ కన్వెన్షన్ ప్రతినిధులు, ఆర్యవైశ్య ప్రముఖులు పెద్ద సంఖ్యలో



పాల్గొన్నారు. గందె శ్రీనివాస్, సుద్దాల హరిశంకర్, గర్రెపల్లి శ్రీనివాస్, పుల్లూరి శ్రీకాంత్, బల్లు పున్నం, రేణుకుంట్ల సురేష్‌తో పాటు ఆర్యవైశ్య నాయకులు నార్ల రాజేందర్, ఎస్ఆర్పీ శివనాథుని వేణుగోపాల్, కటుకం మారుతి, శివనాథుని శ్రీనివాస్, కటుకం శ్రీనివాస్ తదితరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వచ్చిన భక్తులందరికీ నిర్వాహకులు సముచిత గౌరవం కల్పించారు. రామకోటి యజ్ఞం ద్వారా కలిగే ఆధ్యాత్మిక ప్రశాంతత వర్ణనాతీతమని, ఇంత పెద్ద సంఖ్యలో మహిళలు తరలిరావడం శుభపరిణామమని నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. భక్తి కీర్తనలు, రామనామ జపంతో కన్వెన్షన్ హాల్ మారుమోగింది.




# పేరు గొప్ప.. ఊరు దిబ్బ..

### మున్సిపాలిటీల అధికారులకు.. ముందుచూపు మందగించడంతో..
### 15వ ఆర్థిక సంఘం నిదులకు ఈ మున్సిపాలిటీలు దూరం..
### 8కోట్ల నుండి.. 10కోట్ల రూపాయలు నష్టపోయిన.. ప్రజలు

**జమ్మికుంట హుజూరాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక




గుర్తింపు పొందిన కరీంనగర్ జిల్లాలోని అతిపెద్ద వ్యాపార కేంద్రమైన జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలు గ్రామపంచాయితీ దశ నుండి అంచలంచెలుగా ఎదిగి, నగరపంచాయితీగా అనంతరం మున్సి పాలిటీలుగా రూపాంతరం చెంది.. అభివృద్ధి పథంలో గత 10సంవత్సరాలుగా ముందుకు అడుగులు వేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నుండి స్థానిక పట్టణాల ప్రజలు చెల్లిస్తున్న ట్యాక్స్‌లతోనే రెండు పట్టణాలు ఆశించిన మేరకు అభివృద్ధి చెందాలంటే కష్టసాధ్యంగా మారిపోయింది. ఈ రెండు మున్సిపాలిటీలలో గత 10 సంవత్స రాలుగా మున్సిపల్ కమీషనర్లుగా పనిచేసిన అధికారులు నాటి నుండి నేటికి కేవలం రాష్ట్రంలో ఉన్న 123మున్సిపాలిటీల కంటే ముందు వరుసలో నిలబడాలన్న ఆకాంక్షతో మున్సిపల్ సిబ్బందికి దిశ నర్దేశం చేసి, ప్రతియేట మార్చి 31నాటికంటే ముందు తమ మున్సిపాలిటీలు వందశాతం టాక్స్ పన్నులు వసూళ్లలో టాప్‌లో నిలబడాలన్న ఆకాంక్షతో.. అవసరమనుకుంటే వారి జేబుల్లో నుండి 50వేలు మొదలుకుని ఒక లక్ష రూపాయల వరకు ముందస్తుగా చెల్లించి టార్గెట్ రీచ్ అయ్యేందుకు సొంత డబ్బు కల్పుకొని, తెలంగాణ రాష్ట్రంలోనే జమ్మికుంట మున్సిపాలిటీ 3కోట్ల 24లక్షలపై చిలుకు, హుజురాబాద్ మున్సిపాలిటీ 2కోట్ల 81లక్షల పైలుకు వసూళ్ల చేసి, రాష్ట్రస్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాదించామన్న పేరు గొప్ప తప్ప.. జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలు ఊరుదిబ్బగానే మిగిలిపోయాయి. ఈ రెండు మున్సి పాలిటీల పాలకవర్గాలకు, మున్సిపల్ కమీషనర్ లకు ముందు చూపడం మందం గించడంతో కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు 8 కోట్ల నుండి 10కోట్ల రూపాయలు 2025-26 ఆర్థిక సంవత్సరానికి రాకుండా పోవడంతో రెండు మున్సిపాలిటీలలో నివసిస్తున్న సుమారు ఒక 1లక్ష 56వేల మంది ప్రజలు నష్టపోయిన సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా చర్చానీయాంశంగా మారింది.

### అధికారుల అలసత్వం.. పాలకవర్గాల పట్టింపులేనితనం.. ప్రజలకు శాపం..

వ్యాపారకేంద్రమైన జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30వార్డులలో సుమారు 56వేల మంది ప్రజలు నివసిస్తున్నారు. హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 30వార్డులలో సుమారు 51వేల మంది ప్రజలు నివసిస్తున్నారు. రెండు మున్సిపాలిటీల పరిధిలో కొన్ని వార్డులు మాత్రమే ఆశించిన మేరకు అభివృద్ధి జరిగిన ఇంక చేయవల్సినవి అనేకం ఉన్నాయి. రెండు మున్సిపాలిటీలలో గతంలో మున్సిపాలిటీలలో విలీనమైన గ్రామాలు, పెద్దగా ఆశించిన మేరకు అభివృద్ధి చెందలేదని, ఇప్పటికి కనీస మౌళిక సదుపాయాలు సమకూరలేదని, ఆనాటి గ్రామపంచాయితీ హాయంలో జరిగిన అభివృద్ధి పనులు కళ్ల ముందు కనిపిస్తున్నాయే తప్ప.. ఒరిగేందేమి లేదన్నారు. జమ్మికుంట, హుజురా బాద్‌లలో ప్రధాన రహదారులు తప్ప.. పెద్దగా మోడల్ కాలనీలు, మోడల్ సర్కిల్‌లు, మోడల్ పార్కులు, మోడల్ మున్సిపాలిటీలుగా ఏర్పడ్డ దాఖలాలు పెద్దగా కనిపించవు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఆర్టీసీ బస్టాండ్ విషయానికి వస్తే.. ఇరుకు ఇంట్లో.. నాలుగు కుటుంబాలు అన్న సామెతాగానే మిగిలి పోతున్నది. జమ్మికుంట ఆర్టీసీ బస్టాండ్ నుండి నాలుగు జిల్లాలకు చెందిన వందకుపైగా బస్సులు రెండువందల గ్రామాలను నిత్యం చుట్టివస్తాయి. హుజురాబాద్ ఆర్టీసీ డిపోకు గుండెకాయలాంటి ఆధారం ఉన్న ఈ రూటు.. అలాంటిది ఒక బస్సు లోనికివస్తే.. మరో బస్సు బయటకు పోరాదు.. ఈ బస్టాండ్‌ను అనుకుని ఉన్న జమ్మికుంట రైల్వేస్టేషన్ నుండి భారతధేశంలోని 29రాష్ట్రాలకు, 8కేంద్రపాలిత ప్రాంతాలకు ఇక్కడ నుండి రైలు సౌకర్యం ఉందంటే అతిశయోక్తి కాదు. అయినప్పటికి ఈ రైల్వేస్టేషన్ అసౌకర్యాలకు నిలయంగా మారి పోయింది. జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీల పరిధిలో గాంధీచౌక్, అంబేద్కర్ చౌక్, స్వామివివేకానంద చౌక్‌లు తప్ప ఇన్నేండ్లుగా పాలకప్రభుత్వాలు కానీ, ఈ ప్రాంత నాయకులుగానీ, మున్సిపాలిటీ పాలకవర్గం కానీ పెద్దగా తీర్చిదిద్దిన ప్రత్యేక కూడళ్లు లేవు. ఒక స్వాగత తొరణాలు తప్ప. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో దక్షిణ భారతదేశంలోనే రెండోవ కాటన్ మోడల్ మార్కెట్, అతిపెద్ద ఎఫ్‌సిఐ (ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా) గోదాంలు, రాష్ట్ర ప్రభుత్వ గిడ్డంగులు ఉన్నప్పటికి అన్ని ప్రభుత్వ శాఖలతో పాటు ఈ శాఖలు కూడా మున్సిపాలిటీలకు టాక్స్ చెల్లించకపోవడంతో ఒక జమ్మికుంట మున్సిపాలిటీలోనే 49లక్షల పైచిలుకు ప్రభుత్వ శాఖల నుండి టాక్స్‌లు రావల్సి ఉంది. హుజురాబాద్ మున్సిపాలిటీలో సుమారు 29లక్షల టాక్స్‌లు ప్రభుత్వ శాఖల నుండి రావల్సి ఉంది. ఈ మున్సిపాలిటీల అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపు కుంటున్నారే తప్ప.. ప్రజలను ముక్కుపిండి పన్నులు వసూలు చేసినట్లుగా వారిని చేయడం లేదు. నీది తెనాలే.. నాది తెనాలే.. ఇద్దరం ప్రభుత్వ ఉద్యోగులం అన్న చందనంగా మారిపోయారు. ఇన్ని జరుగుతున్న మున్సిపాలిటీ అధికారులు, మున్సిపాలిటీ పాలకవర్గాలు పట్టింపులేని తనం ప్రజలకు శాపంగా మారిపోయింది.

### 2024-25కు నిధులు వచ్చాయి.. ఇప్పుడు ఏమైంది..?

కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ కార్పోరేషన్ తర్వాత జమ్మికుంట, హుజురాబాద్, చొప్పదండి మున్సిపాలిటీలు ఉండగా గత సంవత్సరం 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను కరీంనగర్ కార్పోరేషన్‌కు హుజురాబాద్‌కు. చొప్పదండి మున్సిపాలిటీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు కోట్లల్లో వచ్చాయి. ఈ మున్సిపాలిటీల ప్రజలకు అభివృద్ధి పనులలో ఆ సొమ్ములు ఎంతగానో ఉపయోగపడ్డాయి. అప్పుడు రాష్ట్రంలో జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీలు రాష్ట్రంలోనే టాక్స్ పన్ను వసూళ్లలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచాయి. ఇప్పుడు ఏమైంది అంటే.. రెండు కోట్ల 81లక్షలకు అదనంగా 2025-26 ఈ ఆర్థిక సంవత్సరానికి 12.5 అదనపు ఆదాయం అధికారులు సాదించలేక పోవడంతో ఈ సంవత్సరం హుజురాబాద్ మున్సిపాలిటీకి 15వ ఆర్థిక సంఘం నిధులు రాకుండా పోతున్నాయి. ఇది ఇలా ఉండగా.. జమ్మికుంట ముఇ్సపాలిటీలో మూడు కోట్ల 24లక్షల రూపాయల పన్నులు వసూలు చేసి, రాష్ట్రంలో ముందువరుసలో నిలిచినప్పటికి అదనపు రాబడి 12.5 వసూళ్ల చేయకపోవడంతో ఈ మున్సిపాలిటీ.. పేరు గొప్ప.. ఊరు దిబ్బగా కేంద్ర ప్రభుత్వ 15వ ఆర్థిక సంఘం నిధులకు దూరంగా ఉండిపోయింది. హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీ అధికారుల ముందు చూపు లేకపోవడం వల్ల ఈ రెండు మున్సిపాలిటీలలోని ప్రజలు జనాభా ప్రాతిపదికన 8కోట్ల నుండి 10కోట్ల రూపాయలు నష్టపోతున్నారు. దీనికి బాధ్యులు ఎవరు..? ప్రభుత్వ శాఖలు, పంచాయితీరాజ్, పోలీస్ డిపార్టమెంట్, ఎక్సైజ్ శాఖ, వ్యవసాయ శాఖ ఇతర ప్రభుత్వ శాఖల నుండి బకాయిలు వసూలు చేస్తే.. ఈ యేడు ఈ రెండు మున్సిపాలిటీలకు 15వ




ఆర్థికం సంఘం నిధులు వచ్చిఉండేవని, ప్రజాసంఘాలు, మేధావివర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఈ సంవత్సరం కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ సైతం ఆ నిధులకు నోచుకోవడం లేదని, కేవలం చొప్పదండి మున్సిపాలిటీకి మాత్రమే కేంద్ర ప్రభుత్వం నిధులు రానున్నాయి.

### చట్టబద్ధతలేని ఇండ్లు రెండు మున్సిపాలిటీలలో ఎన్నో..

హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో మున్సిపాలిటీల అనుమతులు లేకుండా అనేక సంవత్సరాల నుండి ఇండ్లు చిన్న చిన్న దుకాణాల సముదాయాలు నిర్మించుకున్నవారు.. ఇంటి నెంబర్‌లో తీసుకోకుండా ఉన్నవారు ఒకటోవ అంతస్తుకు పర్మిషన్ తీసుకుని పలు అంతస్తు నిర్మించుకున్న వారు ఇప్పటికి పాత పద్ధతిలోనే ముందుకు కొనసాగుతున్నారు. మూతపడ్డ వ్యాపార వాణిజ్య సంస్థలు, మిల్లులు, లక్షలాధి రూపాయల బకాయిలు రావల్సి ఉన్నాయి. రెండు మున్సిపాలిటీలలో చాలా కాలంగా తిష్టవేసిన పలువురు సిబ్బంది సమాంతర మున్సిపాలిటీల ప్రభుత్వాన్ని నడుపుతూ, ఈ సొమ్ము వాళ్లే కాజేస్తున్నట్లు రెండు పట్టణాలలో ఆరోపణలు ఉన్నాయి. పర్మిషన్‌లు లేకుండా నిర్మింతమైన ఇండ్లు రెండు పట్టణాలలో వందల సంఖ్యలో ఉన్నట్లు ప్రజలు తెగేసి చెబుతున్నారు. దీనిపూ ఇటీవల కొత్తగా వచ్చిన మున్సిపాలిటీల పాలకవర్గాలు దృష్టి సారించి, తగు చర్యలు తీసుకోవాలని రెండు పట్టణాల ప్రలు డిమాండ్ చేస్తున్నారు.

### మున్సిపల్ కమీషనర్‌లు మహ్మద్ అయాజ్, ముసబ్ అహ్మద్‌లు వివరణ..





జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీలలో వందశాతం టాక్స్ పన్నులు పన్నులు వసూలు చేసి, రాష్ట్రస్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానాలలో నిలిచినపనపటికి ప్రభుత్వ శాఖల నుండి చెల్లించవల్సిన పన్ను బకాయిలు పెద్ద మొత్తంలో పేరుకుపోవడంతో అదనంగా వసూలు చేసిన సొమ్ము 12.5శాతం రాబట్టలేకపోయామని, ఇందు మూలంగా కేంద్ర ప్రభుత్వ 15ఆర్థిక సంఘం నిధులకు మనం అర్హులము కాలేకపోయామని జమ్మికుంట మున్సిపాల్ కమీషనర్ మహ్మద్ అయాజ్, హుజురాబాద్ మున్సిపల్ కమీషనర్ ముసబ్ అహ్మద్‌లు ప్రభాతవార్తకు వివరించారు. కొత్తగా వచ్చిన మున్సిపల్ పాలకవర్గాల సహాకారంతో రెండు మున్సిపాలిటీల పరిధిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ఇంటి నెంబర్‌లు లేని ఇండ్లను అదనపు నిర్మాణాలను వ్యాపార చిన్న చితక సంస్థలను గుర్తించి, మున్సిపల్ నిబంధనల ప్రకారంగా పన్నులు వసూలు చేసి మున్సిపాలిటీల అభివృద్ధికి మరింత కృషి చేస్తామని కమీషనర్‌లు తెలిపారు. అయినప్పటికి గత సంవత్సరం మాధిరిగానే ఈ సంవత్సరం రెండు మున్సిపాలిటీలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు వస్తాయని వారు తెలిపారు.

# ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలి**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కార్యాలయాల్లో పనిచేసే అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. కార్యాలయాల్లో ప్రతి ఫైల్ పకడ్బందీగా రికార్డు నిర్వహించాలని, నిరుప యోగంగా పాడైన పాత స్కానర్, ప్రింటర్ మొద లైన సామాగ్రిని తొలగించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలను ఎక్కువ సమయం ఎదురు చూసేలా చూడవద్దని, వారి దరఖాస్తులను మానవతా దృక్పథంతో పరిశీలించి పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మందుబాబుల ఆగడాలు.. కళాశాల మైదానంలో మద్యం సీసాల దర్శనం

**పోలీసుల నిఘా పెంచాలంటున్న స్థానికులు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం మందుబాబుల ఆగడాలకు కేంద్రంగా మారుతోంది. రాత్రి వేళల్లో మద్యం సేవించి ఖాళీ సీసాలను మైదానంలో వదిలివే యడంతో పాటు కొంతమంది వాటిని పగుల గొట్టడంతో గాజు ముక్కలు ఎక్కడికక్కడ పడి ప్రమాదకర పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ మైదానంలో ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో పిల్లలు, యువకులు, వృద్ధులు వ్యాయామం, ఓపెన్ జిమ్ చేయడానికి వస్తుంటారు. అయితే మద్యం సీసాలు, గాజు ముక్కలు ఓపెన్ జిమ్ వద్ద ఉండటం వల్ల వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు గాయపడే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల ప్రకారం, రాత్రి వేళల్లో కొంతమంది మద్యం సేవిస్తూ మైదానాన్ని అసభ్యకర కార్యకలాపాలకు వేదికగా మార్చుతున్నారని చెబుతున్నారు. దీనివల్ల పరిసర ప్రాంత ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు రాత్రి సమయంలో గస్తీ ముమ్మరం చేసి మందుబాబులపై కఠిన చర్యలు తీసుకోవాలని, మైదానాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజలు ఉపయోగించే ప్రదేశాలను సంరక్షించడం అందరి బాధ్యత అని, అధికారులు వెంటనే స్పందించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రామగుండం ఏరియా ఆసుపత్రిలో క్యాత్ ల్యాబ్ త్వరలో ప్రారంభం

గోదావరిఖని, ప్రభాత వార్త:

సింగరేణి రామగుండం ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేస్తున్న క్యాత్ ల్యాబ్ పనులను వేగవంతం చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సింగరేణి మెయిన్ హాస్పిటల్ సిఎంఓ డా. కిరణ్ రాజ్ కుమార్ సూచించారు. ఈ మేరకు సోమవారం ఆసుపత్రి వేదికగా రెనే హాస్పిటల్ ప్రతినిధులు, హాస్పిటల్ వెండర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాత్ ల్యాబ్ ప్రారంభానికి సంబంధించి మిగిలిన పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. ఆధునిక వైద్య సదుపాయాల కల్పన ద్వారా గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న కార్మికులు, స్థానిక ప్రజలకు మెరుగైన చికిత్స అందించడమే లక్ష్యమని



తెలిపారు. సమావేశంలో డాక్టర్లు బాలకోటయ్య, అంబికా, రాజేశ్వర్ రావు, రమేష్, రెనే హాస్పిటల్ చైర్మన్ డా. బంగారి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

**ఓదెల, ప్రభాతవార్త:** బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు చలో అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన ఓదెల మండలం లోని బీజేపీ నాయకులను అరెస్టు చేసిన పొత్కపల్లి పోలీసులు ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలు అని మాయమాటలు చెప్పి గద్దెనెక్కినంక ప్రజలను రైతులను యువకులను మహిళలను సబ్బండ వర్గాలను మోసం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కళ్ళు తెరిపించడం కోసం బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శనిగరపు రమేష్, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో హైదరాబాద్ కు బయలుదేరి పోతుండగా అక్రమంగా పోలీసులు అరెస్టు



చేశారని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆరు గ్యారెంటీ లను వెంటనే అమలు చేయాలని లేనియెడల ఈ ప్రభుత్వాన్ని మెడలు వంచి అమలు చేయిస్తామని హెచ్చరించారు అరెస్టు అయినవారిలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శనిగరపు రమేష్ మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్ తీర్థాల కుమారస్వామి కొంగర అనిల్ దాత రాకేష్ లు ఉన్నారు.

# అమెరికా అధర్మ యుద్ధాలను ఖండించాలి

**తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** అమెరికా అధర్మ యుద్ధాలను ఖండించాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య పిలుపునిచ్చారు. సోమవారం పెద్దపల్లి శాంతి నగర్ లో ఏఐఎఫ్ టీయూ జిల్లా నాయకులు బుద్ధుల రమేష్ అధ్యక్షతన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా గుమ్మడి కొమురయ్య మాట్లాడుతూ ఇరాన్ పై ఇజ్రాయల్ తో కలిసి అమెరికా చేస్తున్న యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం ఏర్పడిందని, దీనివల్ల దేశంలో ధరలు ఆకాశాన్ని తాకాయని ఆవేదన వ్యక్తం చేశారు. చమురు కొరతతో చిన్న పరిశ్రమలు మూతపడి వేలాది అసంఘటిత కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని తెలిపారు. సామాన్య ప్రజలు నిత్యావసర సరుకులు




కొనలేని స్థితిలో ఉన్నారని, కేంద్రంలోని మోదీ సర్కార్ అమెరికా ఆంక్షలకు తలొగ్గకూడదని డిమాండ్ చేశారు. భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రభుత్వ రంగ సంస్థల కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా రైతులు, కార్మికులు, విద్యార్థులు పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్ టీయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి. రత్నకుమార్, కే. రాజు, కోరేపు మల్లేష్, ప్రవీణ్, సురేష్, ఆర్ సీ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం పాల్గొన్నారు

# పదవి బాధ్యతలు స్వీకరించిన నూతన తాసిల్దార్

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మండల నూతన తహసిల్దారుగా రాపల్లి రాముడు సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు భూ సమస్యలు ఉంటే నేరుగా తమ వద్దకు రావాలని మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని మండల ప్రజలకు సూచించారు



# పెద్దపల్లి వార్త



## నెలాఖరు లోపు 14 కోట్ల బిల్లుల చెల్లింపు చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నెలాఖరు లోపు 14 కోట్ల బిల్లుల చెల్లింపు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నరేగా సిసి రోడ్ల పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నరేగా ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు మార్చి 28 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. నరేగా క్రింద 25.77 కోట్ల రూపాయలతో చేపట్టిన 398 సిసి రోడ్డు, ఇతర అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి బిల్లుల చెల్లింపు ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, ఈఈ పంచాయతీ రాజ్ శంకరయ్య, డీఈ, ఏఈ లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ శిక్షణా తరగతులు ప్రారంభం

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలోని వెలుగు దీప్తి మండల సమైక్య కార్యాలయంలో సోమవారం ప్రభుత్వ పాఠశాల యూనిఫామ్స్ కుట్టుట గురించి శిక్షణా తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి మహిళలు హాజరయ్యారు. న్యాక్ సెంటర్ వాళ్ల పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో టి ఓ టి ట్రైనర్ మసూద నిర్వహించుచున్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు ఆనంద్, అనిత తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నేతల గృహ నిర్బంధం

ఎన్టీపీసీ, ప్రభాతవార్త :

రాష్ట్ర బీజేపీ పిలుపుమేరకు చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు ముందస్తు చర్యలకు దిగారు. ఈ నేపథ్యంలో రామగుండం ప్రాంతంలో బీజేపీ రాష్ట్ర నాయకులు సోమారపు లావణ్య, అరుణ్ కుమార్‌లను గృహ నిర్బంధం చేయడంతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. ఈ చర్యలపై బీజేపీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అరకచా పాలన, కమిషన్ల వ్యవస్థను ప్రశ్నించేందుకు చేపట్టిన ప్రజా పోరాటాన్ని అణచివేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించాయి. ప్రజల తరఫున పోరాటం చేస్తున్న తమను అడ్డుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో జరిగే అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా గృహ నిర్బంధాలు, అరెస్టులు చేయడం దౌర్జన్యానికి నిదర్శనమని విమర్శించారు. రామగుండం పోలీసులు అతివుత్సాహంతో వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఇలాంటి చర్యలు తమను వెనక్కి తగ్గించవని స్పష్టం చేసిన బీజేపీ నాయకులు, ప్రజల సమస్యలపై తమ పోరాటాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉద్రిక్త కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



# రైతు పక్షపాతి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**వారం రోజుల్లో మక్కల కొనుగోలు కేంద్రానికి ఎమ్మెల్యే హామీ**

**మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్**



చొప్పదండి ప్రభాతవార్త:

ఆరుగాలం చెమటోడ్చి కష్టపడి పనిచేసే పండించిన పంటను అమ్ముకోవడానికి రైతులు ఎలాంటి అవస్థలు పడకుండా వారి ధాన్యాన్ని దర్జాగా గిట్టుబాటు ధరకు అమ్ముకొని రైతులు లాభాలు గడించి రైతే రాజుగా జీవించాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మొక్కజొన్న పంట కోతకు వచ్చే సమయం వచ్చినందున రైతులు తమ పంటను తొందరపడి తక్కువ ధరలకు అమ్ముకోకుండా ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధరకు అమ్ముకొని ఎక్కువ లాభాలు గడించాలనే సదుద్దేశంతో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డులో మక్కలు కొనుగోలు కేంద్రాన్ని వారం రోజుల్లోపు ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే హామీ ఇచ్చారని మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో మహేష్ మాట్లాడుతూ గతంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన విధానాన్ని అంతేకాకుండా వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉన్న స్థలం రైతుల ధాన్యం పోసుకోవడానికి సరిపోక ఇబ్బందులు పడుతున్న తరుణంలో రైతులు మార్కెట్ చైర్మన్ మహేష్ ని కలిసి తమ గోడు వెళ్ళబుచ్చుకోగా ఆ విషయాన్ని మేడిపల్లి సత్యం విన్నవించగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ లో ఉన్న స్థలాన్ని కూడా ధాన్యం ఆరబోసుకోవడానికి కలెక్టర్ , పై అధికారులతో మాట్లాడి రైతుల పక్షాన నిలబడి రైతు పక్షపాతి గా నిలిచారు. అని తెలిపారు ఇప్పుడు కూడా రైతులు అడిగిన కోరికను రైతుల పక్షాన ఎమ్మెల్యే గారికి విన్నవించడంతో ఎమ్మెల్యే సత్యం సానుకూలంగా స్పందించి వారం రోజుల్లోపు మార్కెట్ యార్డ్ లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తానని హామీ ఇవ్వడం హర్షించదగ్గ విషయమని రైతుల పక్షాన మార్కెట్ కమిటీ తరఫున ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ పెరుమాండ్ల రవీందర్ ఈర్లస్వామి చిలుక సంజీవ్ పత్తిపాక నరేష్ యాంసాని సాంబమూర్తి పాల్గొన్నారు.

## చొప్పదండి వార్త



## మల్యాలలో పెన్షన్ల మంజూరు కి వార్డు సభ్యురాలు జ్యోతి సమరం

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో వివిధ రకాల పెన్షన్ల మంజూరు కోసం పంచాయతీ 16వ వార్డు సభ్యురాలు గాండ్ల జ్యోతి వేణు సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణిలో అర్హులైన వారికి పెన్షన్ వెంటనే మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు, పట్టణంలో ఎన్నో ఏళ్లుగా పెన్షన్ మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ మంజూరు కాక ఎంతోమంది ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని, ముఖ్యంగా వితంతువులు, మానసిక వికలాంగులు దిక్కులేని పరిస్థితిలో నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు, బీసీ కాలనీకి చెందిన ఖాసింబి (23) మతిస్థిమితం లేని యువతికి 100 శాతం సదరం, మెడికల్ సర్టిఫికెట్ ఉన్నప్పటికీ గత ప్రభుత్వం హయాంలో కూడా ఎన్నోసార్లు దరఖాస్తు చేసుకున్న ఇప్పటికీ పెన్షన్ మంజూరు కాలేదని, ఈ మేరకు ఆమెను వార్డు సభ్యురాలు జ్యోతి స్వయానా ప్రజావాణికి తీసుకెళ్లి కలెక్టర్ ను కలిసి సమస్యను విన్నవించారు, ఇలా ఎంతోమంది అభాగ్యులు పెన్షన్ లేక నానా అవస్థలు పడుతున్నారని వీరి సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ను కోరారు,

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైకిల్లు పంపిణీ

గంగాధర,ప్రభాత వార్త :



గంగాధర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సోమవారం డబ్ల్యూ డి డబ్ల్యూ ఎస్ సంస్థ సహకారంతో విద్యార్థినిలకు సైకిల్ల పంపిణీ చేశారు ఈ సంస్థ 14 మంది నిరుపేద విద్యార్థినిలకు సైకిల్ ఇవ్వడం జరిగిందని అనేక సందర్భాలలో కుట్టుమిషన్లు, స్పోర్ట్స్ మెటీరియల్ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి .అనితా కుమారి మాట్లాడుతూ... ఉమెన్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ సంస్థ సెక్రటరీ జమున అనేక సందర్భాలలో పాఠశాలకు సహాయ సహకారాలు అందజేశారని బాలిక విద్యను ప్రోత్సహిస్తున్నారని బాలికల నమోదుకు తోడ్పడుతున్నారని తెలిపారు. డబ్ల్యూ డి డబ్ల్యూ ఎస్ సెక్రెటరీ ఏ.జమున రాణి మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాలలో ఎదగాలని ఆత్మస్థైర్యంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. ఆడపిల్లలు ఉన్నత ఆశయాలను ఏర్పరచుకొని వాటికి అనుగుణంగా కష్టపడాలని వాటికి సంబంధించిన ఏ సహాయమైనా కూడా మా సొసైటీ తరఫున అందజేస్తామని, అభివృద్ధి మా లక్ష ్యం అని తెలిపారు. సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు కృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ బాబు శ్రీనివాస్ ,సంపత్ రెడ్డి, సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## కోరిన భక్తులకు కొంగు బంగారం నాగులమ్మ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరిన భక్తులకు కొంగు బంగారంగా నిలిచే కోరుట్ల మండలంలోని నాగులపేట నాగులమ్మ జాతర మహోత్సవం సోమవారం కనుల పండగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు బ్రహ్మన్నగారి శంకర్ శర్మ, బ్రహ్మన్నగారి కిషన్ శర్మ వేదోక్తంగా పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాన్ని అందజేశారు. నాగులమ్మ జాతర మహోత్సవంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ నాగులమ్మ అమ్మ దయ ఉంటే ప్రజ్నలతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండేలా సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని వేడుకున్నట్లు తెలిపారు. కోరుట్లమండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్, మంతెన గంగనర్సయ్య, నవీన్ రెడ్డి, స్వామి, వెంకటి, వెంకటేష్ గౌడ్, శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వాగులో పడి వ్యక్తి మృతి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

మండలంలోని చిన్న మెట్పల్లి గ్రామానికి చెందిన చిట్టి కొమురయ్య తండ్రి మల్లయ్య (55) వాగులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. ఆయన వివరాల ప్రకారం ఈ నెల 22న ఉదయం 9 గంటలకు ప్రాంతంలో ఇంటి నుండి బయటకు వెళ్లగా, రాత్రి ఇంటికి రాకపోయేసరికి ఫిర్యాదు అయిన కొమురయ్య భార్య అతడు తన తల్లి దగ్గర ఉన్నాడేమోనని అనుకున్నది. కానీ అక్కడ కూడా లేడని తెలిసినాక అతని కోసం వెతుకుతుండగా సోమవారం ఉదయం కొమురయ్య తల్లి ఉండే పాత ఇంటి వెనకాల గల వాగులో గల నీటిలో బోర్ల పడి తేలి ఉండగా కొమురయ్య, భార్య అతని అన్న వెంకటస్వామిలు చూసి గుర్తుపట్టారు. అతడికి గత 20 సంవత్సరాల నుండి ఫిట్స్ (మూర్చ) వ్యాధి ఉండడం వలన అతడు వాగులోకి స్నానం చేయడానికి వెళ్ళినప్పుడు ఆకస్మాత్తుగా ఫిట్స్ వ్యాధి రావడం వలన, అతనికి ఈత రాకపోవడం వలన ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోయినట్లు గుర్తించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వివరించారు

## హనుమాన్ ఆలయానికి భక్తుడి కానుక

భీమారం, ప్రభాతవార్త:



మండలంలోని భీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన గోపిడి మహిపాల్ రెడ్డి గ్రామంలోని హనుమాన్ ఆలయానికి ప్రత్యేకమైన కానుకను అందించారు. సుమారు పది వేల విలువ గల, ప్రతి గంటకు, ప్రతి రోజూ భగవంతుని శ్లోకం వినిపించే అలారం పరికరాన్ని ఆలయానికి విరాళంగా అందజేశారు. ఈ వినూత్న పరికరం ద్వారా ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత పెంపొందుతుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మహిపాల్ రెడ్డి సేవాభావాన్ని గ్రామ ప్రజలు అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, గ్రామ పాలకవర్గ సభ్యులు, హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు కలిసి మహిపాల్ రెడ్డి లకు శుభాభినందనలు తెలిపారు.

## బ్రెడ్ ఫ్యాక్టరీలో ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు

మల్యాల/ ప్రభాతవార్త



కరీంనగర్ జగిత్యాల ప్రధాన మార్గంలోనిమల్యాల మండలం నూకపల్లి పరిధిలో గల బ్రెడ్, కారీలు తయారు చేసే ఫ్యాక్టరీలో సోమవారం కరీంనగర్ ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష ఆధ్వర్యంలో అధికారులు తనిఖీలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఫ్యాక్టరీలో తయారీకి సంబంధించిన వివిధ అనుమతి పత్రాలు లేకపోవడంతో వారం రోజుల్లో వాటిని పొందాలని హెచ్చరించారు, అంతేకాకుండా, ఫ్యాక్టరీలో తయారు సందర్భంగా వినియోగిస్తున్న వివిధ రకాల పదార్థాలను పరిశీలించారు, తయారీలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని లేకుంటే చర్యలు తీసుకుంటామన్నారు, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష అధికారులు పాల్గొన్నారు,

## బహిరంగా ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

**ఎస్ ఐ సంతోష్ హెచ్చరిక**

చిట్యాల, మార్చి 23 ప్రభాతవార్త :

మండల పరిధిలో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ పోచంపల్లి సతీష్ హెచ్చరించారు. ఆదివారం రాత్రి మండలంలోని బౌసింగ్ పల్లి గ్రామ శివారులో తమ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, రోడ్డు పక్కన బహిరంగంగా మద్యం సేవిస్తూ గ్రామానికి చెందిన సలుపుల వేణు, సాదం భాస్కర్ లు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ పట్టుబడినట్లు చెప్పారు. వారిద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడంతో వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. చట్ట విరుద్ధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం చేయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై పోచంపల్లి సతీష్ హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం మండల ప్రజలు సహకరించాలని కోరారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# గోవులకు ఎలాంటి లోటు రాకుండా సంరక్షణ కల్పించాలి

**- వేములవాడ రాజన్న ఆలయ ఈవో ఎల్.రమాదేవి**





వేములవాడ, ప్రభాతవార్త:
గోవులకు ఎలాంటి లోటు రాకుండా పూర్తి స్థాయిలో సంరక్షణ కల్పించాలని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి సూచించారు. వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో ఉన్న తిప్పాపూర్ గోశాలను ఆలయ ఈవో ఎల్.రమాదేవి సోమవారం సందర్శించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గోశాలలో గోవులకు కల్పిస్తున్న సౌకర్యాలను సమీక్షించారు. గోవులకు ఎండ వేడి తాకకుండా ఉండేందుకు షెడ్డూ చుట్టూ గ్రీన్ నెట్ ఏర్పాటు చేయడం, కూలర్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయడం, చలువ పందిళ్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలను పరిశీలించారు. అలాగే గోవులకు తాగునీరు, కార్న్ సైలేజ్ సరైన విధంగా అందుతున్నాయా అనే విషయాన్ని కూడా పరిశీలించారు. గోవులకు అందిస్తున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించి, వాటికి పెట్టి గోవులు తింటున్నాయా లేదా అని కూడా ఈఓ రమాదేవి చూశారు. గోవుల ఆరోగ్య పరిస్థితిపై సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. గోవులకు ఎలాంటి లోటు రాకుండా పూర్తి స్థా యిలో సంరక్షణ కల్పించాలని అధికా రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, అర్చకులు తదితరులున్నారు.

## భీమన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. ఆలయ ఈవో ఎల్.రమాదేవి ఆలయంలో భక్తులకు అందిస్తున్న సౌకర్యాలను ఈ సందర్భంగా పరిశీలించారు. దర్శనానికి వచ్చే వృద్ధ భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ర్యాంపును పరిశీలించి, అది ఎలా ఉపయోగపడుతుందో అని భక్తులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆలయంలో ఏర్పాటు చేసిన ఉచిత తాగునీటి సౌకర్యం సక్రమంగా వస్తుందో లేదో నల్లాను ఓపెన్ ద్వారా పరిశీలించారు. భక్తులు స్వామివారికి కొబ్బరి కాయలు కొట్టిన అనంతరం కూర్చొని కొబ్బరి ముక్కలు తినే ప్రదేశాలను కూడా ఈఓ పరిశీలించారు. ఆ సమయంలో కొబ్బరి ముక్కలు చిన్న చిన్నగా విరిగి నేలపై పడిపోవడంతో అవి భక్తుల కాళ్లకు గుచ్చుకొని గాయాలు కావడం, ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉందని భక్తులకు వివరించారు. అనంతరం అక్కడ ఉన్న కొబ్బరి ముక్కలను స్వయంగా ఏరివేసి డస్ట్‌బిన్‌లో వేశారు. తదుపరి శానిటేషన్ సిబ్బందిని పిలిపించి ఆ ప్రాంతాన్ని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ఆలయంలోని వివిధ ప్రదేశాలను తిరిగి పరిశీలించి, భక్తులకు అందుతున్న సౌకార్యలపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, ఎస్‌పిఎఫ్ సిబ్బంది ఈవో వెంట ఉన్నారు.

## కన్నుల పండువగా శోభాయాత్ర

**రామనామస్మరణతో మారుమోగిన పురవీధులు**

**మంగళహారతులతో స్వాగతం పలికిన మహిళలు**

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



మండలంలోని మామిడిపల్లి గ్రామంలో శ్రీరామంజనేయ సేవా సమితి అధ్వర్యంలో శ్రీ సీతారామస్వామి వారి శోభాయాత్రను అత్యంత వైభవంగా శ్రీరామంజనేయ దీక్షాపరులు నిర్వహించారు. ఈసందర్భంగా పచ్చని తోరణాలు, రంగురంగుల పూలతో అత్యంత సుందరంగా ముస్తాబు చేసిన వాహనంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలను అశీనులు చేశారు. అనంతరం అర్చకులు రంగనాయకుల శ్రీనివాస్, తిరునహరి కృష్ణ, లక్ష్మణ్ మంత్రోచ్చరణాల మధ్య స్వామివారిని పురవీధుల గుండా ఊరేగించగా శ్రీరామంజనేయ మాల దీక్షపరులు భజన సంకీర్తనలు, డీజే నృత్యాల పురవీధులన్నీ పులకించిపోయినాయి. అనంతరం మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున స్వామివారికి మంగళహారతులతో స్వాగతం పలికారు. అర్చకులు తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వచనం అందించారు. ఇక్కడ కార్యక్రమంలో సర్పంచ్ పన్నాల లకార్మెడ్డి, ఉపసర్పంచ్ కాసర్ల పవిత్ర, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి పెద్దపీట

**హర్షం వ్యక్తం చేస్తు ధన్యనాదాలు తెలిపిన ఏఎంసీ చెర్మెన్**



**రుద్రంగి ప్రభాత వార్త :** డిప్యూటి సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రైతులకు పెద్ద పీట వేయడం హర్షనీ యమని రాజన్న సిరిసిల్ల చందుర్తి ఉమ్మడి మండల వ్యవసాయ మార్కెట్ కమిటి చెర్మెన్ చెలుకల తిరుపతి అన్నారు. సోమవారం మీడియాతో మాట్లా డుతూ.. 2026-27 తెలంగాణ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రూ. 23,179 కోట్లు కేటాయించిందని, రైతే రాజు అనే నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. బడ్జెట్ లో వ్యవసాస రంగానికి అధిక నిధులు మంజూరు చేసిన ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు రైతుల పక్షాన ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:
విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ వరలక్ష్మి అన్నారు. మండలంలోని మరిమడ్ల ఏకలవ్య గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా వంటశాల గదిని కలియతిరుగతూ కూరగాయలను, నిత్యవసర వస్తువులను పరిశీలించారు. నాణ్యమైన సరుకులతో పాటు రుచికరమైన భోజనంను మెను ప్రకారం అందిం చాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఇక్కడ ప్రిన్సిపాల్ ఆర్ఎస్ యాదవ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సంతోష్ తదితరులు ఉన్నారు.



## మానవత్వం చాటుకున్న అంబులెన్స్ సిబ్బంది



**రుద్రంగి ప్రభాత వార్త :** రుద్రంగి మండలకేంద్రానికిచెందిన మహ్మద్ ఆసియ అనే మహిళ పంట పొలాల మద్య బిపి డౌన్ అయి స్పృహా కొల్పయి కింద పడిపోయింది. గమనిం చిన స్థానికులు 108 సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే స్పందిం చిన అంబులెన్స్ సిబ్బంది, ఈఎంటి మర్రి ప్రశాంత్, పైలెట్ తోట నరేందర్, సంఘటన స్థలానికి చేరుకున్నారు. పెసెంట్ పంట పొలాల మధ్య ఉండడంతో అంబులెన్స్ వెళ్లే దారి లేకపోవడంతో దాదాపు ఆరా కిలోమీటర్ వరకు పెసెంట్ ను స్ట్రేచ్చర్ పై మోసుకు వచ్చి అంబులెన్స్ లో వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించి ప్రథమ చికిత్స అందించిన అంబులెన్స్ సిబ్బందిని గ్రామస్తులు అభినందించారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



ఇటీవల మృతి చెందిన తాళ్లపల్లి రవి కుటుంబానికి బియ్యం అందజేసి నట్లు ఉప సర్పంచ్ లంబరాజు తెలిపారు. సోమవారం మండలంలోని నిజాంబాద్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి రవి కుటుంబానికి 50 కిలోల బియ్యంను ఉపసర్పంచ్ లంబరాజు, వార్డు సభ్యులు ఈర్ల నాగలక్ష్మి అందజేశారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. ఇక్కడ సర్పంచ్ సింగం శ్రీహరి, బీఆర్ఎస్ నాయకులు ఈర్ల పరశురాములు, వంగపెల్లి మనోహర్, తాళ్లపల్లి రాజయ్య ఉన్నారు.

# వేములవాడ వార్త

## అగ్ని ప్రమాద కుటుంబానికి ఇంటి నిర్మాణం

**-చేయూతను అందజేసిన గ్రామస్తులు**



**చందుర్తి ప్రభాతవార్త** చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన మంజుల శేఖర్ రజితల పూరి గుడిసె ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పది రోజుల క్రితం దగ్ధం కావడంతో ఇంట్లో గల నిత్యవసర వస్తువులు కాలి బూడిద అయ్యాయి, విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కటకం మల్లేశం అధికారులకు సమాచారం అందివ్వడంతో సంఘటన స్థలాన్ని రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహేందర్ సందర్శించి తక్షణ సాయం కింద ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు, అలాగే గ్రామ సర్పంచి కటకం మల్లేశం 25 కిలోల బియ్యాన్ని అందజేయగా ఉపసర్పంచి పల్లపు ఇసాక్ దుస్తులను అందజేశారు, అలాగే ఇదే గ్రామానికి చెందిన ఎన్నారై పొక్కిలి బాబు నిత్యవసర వస్తువులను అందజేశారు, అలాగే చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై జిల్లెల రమేష్ నిత్యవసర వస్తువులతో పాటు వంట పాత్రలను అందజేశారు, గూడు కోల్పోయిన కుటుంబానికి గ్రామస్తులు విరాళాలు సేకరించి తాత్కాలికంగా రేకుల షెడ్డుతో ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచి కటకం మల్లేశం, ఉప సర్పంచ్ పల్లపు ఇసాక్ నాయకులు రాజిరెడ్డి, ఎండి, అజీమ్, అన్వర్, తిరుపతి, న్యాత సుమన్, గడ్డం అనిల్, మస్కట్ రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

రుద్రంగి ప్రభాత వార్త :



ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి హైదరాబాద్ వెళ్తారన్న ముందస్తు సమాచారంతో పోలీసులు రుద్రంగి బిజెపి నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కర్ణావత్తుల వేణు మాట్లాడుతూ.. కాంగ్రెస్ మోసపూరిత హామీలు నెరవేర్చాలని కోరుతూ బిజెపి రాష్ట్ర నాయకత్వం అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిందని అన్నారు. రుద్రంగి నుండి హైదరాబాద్ అసెంబ్లీ కి వెళ్తామని కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులచే అరెస్ట్ చెపిచ్చడం జరిగిందని అరెస్ట్ లతో ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను వంచించిన కాంగ్రెస్ మెడలు వంచుతామని అన్నారు. సోయి తప్పి పేదల ఉసురు పోసుకుంటున్న రేవంత్ సర్కారుకు సుర్కులు పెడతామని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తూ, ప్రజల బతుకులను ఆగం చేస్తూ, భావితరాలను భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అరాచక, కమిషన్ల, ఆరు హామీలను బరాబర్ నిలదీస్తాం బీజేపీ చేపట్టిన "అసెంబ్లీ ముట్టడి" పక్కా జరిగి తీరుతుందని అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కులను హరిస్తూ బిజెపి నాయకుల్ని కార్యకర్తలను అరెస్టులు చేసిన అసెంబ్లీ ముట్టడి మాత్రం విజయవంతం అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో, ఉపాధ్యక్షుడు గండి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మాల్యాల శ్రీనివాస్, నేవురి కిషన్, అక్కినపెల్లి నర్సింగరావు, గెంటే మల్లేశం, రాచకొండ గంగానర్సయ్య, పాల్గొన్నారు..

# భగత్ సింగ్ ఆలోచనలతో విద్యార్థి లోకం ముందుకు సాగాలి



### జార్జ్ రెడ్డి పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు రత్నం రమేష్

**ముత్తారం, ప్రభాతవార్త:**

భగత్ సింగ్ ఆలోచనలతో విద్యార్థి లోకం ముందుకు సాగాలని జార్జ్ రెడ్డి పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు రత్నం రమేష్ తెలిపారు. సోమవారం ముత్తారం మండల కేంద్రంలో జాతీయ యోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతిని పురస్కరించుకుని జార్జ్ రెడ్డి పిడిఎస్‌యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రత్నం రమేష్ మాట్లాడుతూ మహనీయుల ధైర్య సాహసాలు, దేశభక్తి నేటి యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. శాస్త్రీయ దృక్పథం, సామాజిక బాధ్యతతో విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ పరిరక్షణకు, ప్రజాస్వామ్య విలువల రక్షణ కోసం యువత చైతన్యవంతంగా ముందుకు రావాలని కోరారు. విశ్వవిద్యాలయాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి విద్యార్థి ఉద్యమాలే బలమైన సాధనమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నరేష్, రాకేష్, సందీప్, సంతోష్, ధర్మతేజ, చందు, స్వామి, మల్లేష్, విష్ణు, రమేష్ పాల్గొన్నారు.

## శ్రీరాముని కళ్యాణ విగ్రహాలను అందించిన నిఖిల్ జువెలర్స్ యజమాని నారాయణ

**మంథని ప్రభాతవార్త:**

మంథని పట్టణంలోని శ్రీపాద కాలనీలో శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించే సీతారాముల కళ్యాణం కోసం శ్రీరాముడు, సీత ,లక్ష్మణు డు,హనుమంతుని విగ్రహాలను పట్టణంలోని నిఖిల్ జువెలర్స్ యజమాని లింగం నారాయణ యూత్ సభ్యులకు సోమవారం



బహుకరించారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవ మి సందర్భంగా శ్రీపాద కాలనీలో నిర్వహించే శ్రీరాముని కళ్యాణం వేడుకలకు ఈ విగ్రహాలను ముస్తాబు చేసి కల్యాణాన్ని నిర్వహిస్తారు. రూ.25 వేల విలువచేసే సీతా రాముడు, లక్ష్మణుడు,హనుమంతుడి విగ్రహాలను నిర్వాహ కులకు అందించారు. శ్రీపాద కాలనీ మనం యూత్ పక్షాన కళ్యాణ సీతారామ ,లక్ష్మణ హనుమంతుని విగ్రహాలను అందించిన లింగం నారాయణకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## మంథని మున్సిపల్ అంచనా బడ్జెట్ రూ.55.09 కోట్లు

**మంథని ప్రభాతవార్త:**



మంథని మున్సిపల్ బడ్జెట్ 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.55.09 కోట్ల అంచనా బడ్జెట్‌ను మున్సిపల్ పాలకవర్గం ఆమోదించింది. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అద్యక్షతన నిర్వహించారు. 2026-27 ఆర్థిక సంవత్స రానికి గాను ఈ బడ్జెట్ ను పాలక వర్గం ఆమోదించింది. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, వైస్ ఛైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి తో పాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నర్సింగరావు

**మంథని ప్రభాతవార్త:**

పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా గా మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జనగామ నర్సింగరావును నియమించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు మక్కాన్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నర్సింగారావుకు జిల్లా ప్రధాన కార్యదర్శి మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



## మోటార్లు కాలిపోయి పంటలు ఎండుతున్నాయి

### సమస్య పరిష్కరించాలని రైతుల ఆవేదన

**రామగిరి ప్రభాత వార్త** రామగిరి మండలం ఆదివారం పేట గ్రామంలో విద్యుత్ ఓవర్‌లోడ్ సమస్యతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ వెంటనే పరిష్కరించాలని కోరుతూ రైతులు సోమవారం తాసిల్దార్ వర్నాంది సుమన్ కు వినతి పత్రం అందజేశారు. కరెంట్ తక్కువగా రావడంతో మోటార్లు సరిగా పనిచేయక పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు అరుగాలం కష్టపడి పెట్టుబడి పెట్టి సాగు చేసి చివరి కోత దశ లో ఉన్న పంట పొలాలు రెవిన్యూ, సింగరేణి అధికారుల తీరుతో ఎండిపోయే పరిస్థితి నెలకొందని రైతులు వాపోయారు. చివరి దశలో చేతి కచ్చిన పంట పొలాలు ఎండుతున్నాయి పట్టించుకోండి సార్ అని సమస్య పరిష్కారం కోసం గ్రామానికి చెందిన 15 మంది రైతులు రెండుసార్లు కలెక్టర్‌ను కలిసినా ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని తెలిపారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని వారు అధికారులను కోరారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ సర్పంచ్ మైదం కుమార్, ఏలువాక మల్లయ్య, ఏలువాక సత్తయ్య, బోడగోని పుల్లయ్య చెవుల రమేష్ తదితరన్నారు.

## త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు

**రామగిరి ప్రభాతవార్త:**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్ లో సోమవారం ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఎంపీవో మూల సమ్మిరెడ్డి, సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావులు పర్యటించారు. రాంనగర్ వాటర్ ట్యాంక్ వద్ద పారిశుద్ధ్య పనులలో భాగంగా వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఉండేందుకు వాల్వ్ ల చుట్టూ ఛాంబర్లు కట్టించడం జరిగింది. త్రాగునీరు కలుషితం కాకుండా ఉండేందుకు ఈ చర్యలు చేపట్టారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలను పరిశీలించారు. పారిశుద్ధ్య పనులను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ గంగుల సంతోష్ వార్డు సభ్యులు అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్,పున్నం.మని తేజ, ప్రధానోపాధ్యాయురాలు మారపల్లి ఈశ్వరి, పంపు ఆపరేటర్ కొండా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత డ్రోన్ టెక్నాలజీ శిక్షణను సద్వినియోగం చేసుకోండి :జిఎంలు



**రామగిరి ప్రభాతవార్త** ఉచిత డ్రోన్ టెక్నాలజీ శిక్షణను సద్విని యోగం చేసుకోవాలని రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావులు అన్నారు. పదవ తరగతి, ఆపై చదువు చదివిన సింగరేణి ఉద్యోగుల పిల్లలు, పరిసర గ్రామాల నిరుద్యోగ యువతి, యువకులకు ఉచితంగా డ్రోన్ టెక్నాలజీ శిక్షణ ఇవ్వబడునని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు సోమవారం ప్రకటన ద్వారా తెలిపారు. సింగరేణి రామగుండం3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సింగరేణి ఉద్యోగుల పిల్లలు, ప్రభావిత ప్రాంతాల, పరిసర గ్రామాల నిరుద్యోగ యువతి, యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు స్థానిక వృత్తి శిక్షణ కేంద్రం (జి.వి.టి.సి.) కార్యాలయంలో ఈనెల30 తేదీలోపు స్వయంగా హాజరై దరఖాస్తులు అందజేయాలని అన్నారు. నిరుద్యోగ యువతి, యువకులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# మంథని వార్త



## బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా బాలోజీ

**మంథని ప్రభాతవార్త:**



మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాలోజీ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. నల్గొండ ప్రభుత్వ బాలుర కళాశాలలో ఆంగ్ల అధ్యాపకునిగా పనిచేస్తున్న బాలోజీ ప్రిన్సిపాల్ గా పదోన్నతి పొందారు. ఇప్పటి వరకు ఇన్చార్జిగా మంథని బాలుర కళాశాల ప్రిన్సిపల్ ఉషా కొనసాగారు. ప్రిన్సిపల్‌గా పదవీ బాధ్యతలు తీసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, అందరి సహకారంతో కళాశాల అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తానని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**ముత్తారం, ప్రభాతవార్త:**



ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో వివిధ కారణాలతో ఇబ్బందులు పడుతున్న వారిని, మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సోమవారం పరామర్శించారు. ఇటీవల తాటి చెట్టు మీద నుంచి పడి గాయపడ్డ ఇల్లందుల రవీందర్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే అనారోగ్యంతో బాధపడు తున్న నారెడ్ల రమేష్, నరేడ్ల సంపత్‌లను పరామర్శించారు. అదేవిధంగా ఇటీవల మరణించిన మొగిలి శ్రీనివాస్ భార్య రజిత, కుటుంబ సభ్యులను, అలాగే ఇటీవల మరణించిన ఖాజా మైనుద్దీన్ కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట బిఆరఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి తదితరులున్నారు.

## మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా హరిబాబు

### కార్యదర్శిగా సహేందర్ రెడ్డి



**మంథని ప్రభాతవార్త:**మంథని బార్ అసోసియేషన్ కు సోమ వారం జరిగిన ఎన్నికల్లో అధ్య క్షులుగా కె వి ఎల్ ఎన్ హరి బాబు, ప్రధాన కార్యదర్శిగా ము స్కుల సయేందర్ రెడ్డి ఎన్నికై నారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా కేతిరెడ్డి రఘోత్తం రెడ్డి, కార్యదర్శిగా కటుకం శ్రీనివాస్, కోశాధికారిగా సుభాష్, లైబ్రరీ కార్యదర్శిగా రాచర్ల రాజేందర్, సాంస్కృతిక కార్యదర్శిగా ఆర్ల నాగరాజు, ఎక్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా సైకం భాస్కర్ రెడ్డి, లోకే రాధాకిషన్, శ్రీలక్షి ్మ, శభానా లు ఏకగ్రీవముగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సీనియర్ న్యాయవాది కూ సత్యనారాయణ తెలిపారు.

## బిజెపి శ్రేణులు ముందస్తు అరెస్ట్

**రామగిరి ప్రభాతవార్త** రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఎన్ రామచంద్ర రావు పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా రామగిరి మండలం లో భారతీయ జనతా పార్టీ నాయకులను సోమవారం



రామగిరి పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన 6 గ్యారంటీలు ఇంకా అమలు చేయలేదని అనేకమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మాట మార్చిందని తెలంగాణ ప్రజలను మోసం చేసిందని అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఏర్పాటు చేస్తే ముందస్తు అరెస్టు చేయడం సరైనది కాదని భారతీయ జనతా పార్టీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్, టౌన్ అధ్యక్షుడు తీగల శ్రీధర్, బిజెపి జనరల్ సెక్రెటరీ కమలాకర్, సీనియర్ నాయకులు మెరుగు శ్రీకాంత్, దొంతుల సురేష్, తదితరులున్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**బిజెపి బుగ్గారం మండల అధ్యక్షులు**

**మెడవేణి శ్రీధర్**

బుగ్గారం ప్రభాతవార్త:

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలపై గళమెత్తే వారిని అక్రమ అరెస్టులతో అణచివేయలేరని భారతీయ జనతా పార్టీ బుగ్గారం మండల అధ్యక్షులు మెడవేణి శ్రీధర్ మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుల పిలుపు మేరకు చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు ప్రభుత్వం పోలీసులను ప్రయోగించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన విమర్శించారు. సోమవారం ఉదయం మండల కమిటీ సభ్యులతో కలిసి అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతుండగా పోలీసులు వారిని అడ్డుకుని ముందస్తు అరెస్టు చేశారు. పోరాటం ఆగదు భయపడే ప్రసక్తే లేదు ప్రజా సమస్యలపై



పోరాడుతున్న ప్రతిపక్ష నాయకులను అరెస్టులతో భయపెట్టాలని చూడటం సిగ్గుచేటు అని అన్నారు. అరెస్టు అయిన వారిలో శ్రీధర్ గారితో పాటు పలువురు నాయకులు అరెస్టచేశారని మందపల్లి శ్రీనివాస్ బిజెపి ఉపాధ్యక్షులు కప్పల నరేష్ బిజెపి ఉపాధ్యక్షులు కప్పల మల్లేష్ విలసాగరం పోచరాజు మరియు పలువురు బిజెపి ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు విధించినా, ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడతామని అన్నారు

## ఉపాధ్యాయురాలుకు ఉగాది పురస్కారం

ధర్మపురి, ప్రభాతవార్త.

చేనేత ఐక్యవేదిక, తెలంగాణ రాష్ట్ర భాష సంస్కృతి శాఖ ఆధ్వర్యంలో పలు విభాగాల్లో సేవలందించిన వారికి ఉగాది పురస్కారాలను అందించగా, ధర్మపురికి చెందిన గజెల్లి సునితకు పురస్కారం లభించింది. సునీధర్మపురికి చెందిన ఉపాధ్యాయురాలుకు ఉగాది పురస్కారం చేనేత ఐక్యవేదిక, తెలంగాణ రాష్ట్ర భాష సంస్కృతి శాఖ ఆధ్వర్యంలో పలు విభాగాల్లో సేవలందించిన వారికి ఉగాది పురస్కారాలను అందించగా ధర్మపురికి చెందిన గజెల్లి సునితకు ఇట్టి పురస్కారం లభించింది. సునిత గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ, విద్యారంగంలో అందిస్తున్న సేవలకు గాను ఇట్టి పురస్కారం అందజేశారు. హైదరాబాదులోని కె బి ఆర్ కన్వెన్షన్ హాల్ లో



ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ మంత్రి సినీ నటుడు బాబు మోహన్, చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ చేతుల మీదుగా ఆమెకు పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సునితను స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి శ్రీ, ఎంఈఓ సీతాలక్ష్మి తదితరులు అభినందించారు.

## ధర్మపురి వార్త

## పశువులకు గాలికుంటు టీకాలు

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని నంచర్ల గ్రామంలోగ్రామంలో సోమవారం పశువులకు గాలికుంటు టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ పశు వైద్యాధి కారి కిరణ్ కుమార్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కుంటాల వనజ శ్రీనివాస్ , మండల ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, ఉపసర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి, గోపాలమిత్ర జిల్లా సూపర్వైజర్ నరసయ్య, పశు వైద్య సిబ్బంది వి ఏ మతిన్, ఓఎస్ వినీత్, గోపాల మిత్రులు తిరుపతి, వంశీ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 99 రోజుల ప్రజాపాలన లో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ఈ శిబిరంలో 252 మంది రోగులను ప్రత్యేక విభాగం గల డాక్టర్లు పరిశీలించి మందులు పంపిణీ చేశారు. 32 మంది రోగులకు రక్త పరీక్షలు నిర్వహించారు. 42 మంది రోగులను జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, స్థానిక సర్పంచ్ ఓరుగళ అరుణ శ్రీనివాస్, డాక్టర్లు సోలేటి పవన్, విజయలక్ష్మి, మానస, లక్ష్మి, వేణు, ఝాన్సీ, మండల వైద్యాధికారి నరేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల అరెస్ట్

ధర్మపురి, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిజెపి రాష్ట్ర నాయకత్వం అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వగా, స్థానిక బిజెపి నాయకులను సోమవారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎస్ఐ మహేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బిజెపి. నాయకులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు గాజు భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బెజ్జారపు లవన్, నాయకులు బండారి లక్ష్మణ్, సూరజ్, పవన్ కుమార్, హరీష్ తదితరులు ఉన్నారు.

## గొల్లపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కూరగాయల విక్రేతకు చేయూత

గొల్లపల్లి , ప్రభాతవార్త ;

ఎండలు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో సామాజిక సేవలో భాగంగా గొల్లపల్లి లయన్స్ క్లబ్ మరోసారి తన సేవా మనోభావాన్ని చాటుకుంది. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న కందుకూరి లచ్చవ్వ అనే వృద్ధురాలికి సోమవారం లయన్స్ క్లబ్ సభ్యులు గొడుగును అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ఎండలో కూర్చుని కూరగాయలు అమ్ముతున్న లచ్చవ్వ పడుతున్న ఇబ్బందులను గమనించి, ఆమెకు కొంత ఉపశమనం కలిగించేందుకు ఈ చిన్న సహాయం చేసినట్లు తెలిపారు. నిరుపేదలకు, కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉండటమే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్కు కరుణాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాయిని నరహరి, సభ్యులు తాండూరు సత్యనారాయణ, చాడ వెంకటరమణ, సట్టా సురేష్, బొల్లం రమేష్, బల భక్తుల కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్న భక్తులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని వెలుగుమట్ల బొంకూర్ గ్రామ శివారులో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా మొదటి రోజు స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, అనంతరం కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సాయంత్రం భక్తుల మధ్య పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చలువ పందిర్లు, త్రాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. దాతల సహకారంతో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎల్లాల రామ్ గోపాల్ రెడ్డి, వెలుగుమట్ల బొంకూర్ సర్పంచ్ నక్క స్రవంతి జమలాకర్, ముల్కల శిరీష శ్రీనివాస్, ఉప సర్పంచులు గొల్లపల్లి స్వామి, ఆవునూరు శ్రీధర్, ఆలయ కమిటీ సభ్యులు, కుల సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు అమలు చేయకుంటే ప్రభుత్వం మెడలు వంచుతాం

బీజేపీ జిల్లా నాయకులు పర్స సమ్మయ్య యాదవ్, మండల అధ్యక్షుడు వెల్పుల రమేష్

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** ఆరు గ్యారంటీలు అమలు చేయకుంటే ప్రభుత్వం మెడలు వంచుతామని బీజేపీ జిల్లా నాయకులు పర్స సమ్మయ్య యాదవ్, మండల అధ్యక్షుడు వెల్పుల రమేష్ హెచ్చరించారు. సోమవారం చలో అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన బీజేపీ నాయకులను పెద్దపల్లి రూరల్ పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. పర్స సమ్మయ్య యాదవ్, వెల్పుల రమేష్ మాట్లాడుతూ రేవంత్ ప్రభుత్వం ప్రజలను మాయమాటలతో మోసం చేసిందని, ఎన్నికల హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా అసెంబ్లీ ముట్టడికి వెళ్తుంటే అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. ప్రజల పక్షాన పోరాటాన్ని ఆపబోమని, హామీలు అమలు చేసే వరకు నిరసనలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. అరెస్టయిన వారిలో అట్లా కుమార్, ఒడ్నాల లక్ష్మయ్య, పయ్యావుల శ్రీనివాస్, నాంసాని తిరుపతి, నాంసాని రాములు, పెగడ మల్లేష్ తదితరులున్నారు.

## పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రమణారావు

పెగడపల్లి, ప్రభాతవార్త:



పార్టీ అభివృద్ధికై ప్రతి కార్యకర్త కృషి చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి అధ్యక్షతన బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో రమణారావు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికై ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, నాయకులు ఇరుగురాల ఆనందం, మాదారపు కరుణాకర్ రావు, ఉప్పు గండ్ల నరేందర్ రెడ్డి, గాజుల గంగాధర్, కోరు కంటి రాజేశ్వరరావు, ఉప్పులంచ లక్ష్మణ్, సాయిని రవి, వెల్మ సత్యనారాయణ రెడ్డి, నాగుల రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను కట్టుదిట్టంగా అమలు చేయాలి

◆జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రతి శాఖ అధికారి కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ వేణుతో కలిసి 99 రోజుల కార్యాచరణపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది పనితీరుపై నిఘా ఉంచాలని, పెండింగ్ ఫైళ్లను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. కోర్టు కేసుల మానిటరింగ్ కోసం సి.సి.ఎం.ఎస్ వ్యవస్థను ప్రతి శాఖ వినియోగించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ విప్ ప్రోటోకాల్‌ను పాటిస్తూ అభివృద్ధి పనుల శిలాఫలకాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి సరఫరా మెరుగుపరచాలని, పంట మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఏప్రిల్ 6 నుండి 11 మధ్య రామగుండం క్రిటికల్ కేర్ సెంటర్, నంది మేడారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేసి సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

▶వినతులు స్వీకరించిన కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల బ్యూరో–ప్రభాతవార్త:**




ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 46 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు బి. ఎస్. లత, బి. రాజ గౌడ్, ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# హైవే నిర్మాణంలో ఇబ్బందులు కలుగకుండా చర్యలు

- కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా హామీ
- ఈదులగట్టెపల్లి వంతెన పరిశీలించిన కలెక్టర్
- సీడ్ ప్లాంట్ ను కూల్చి సర్వీస్ రోడ్డు వేయాలని సర్పంచ్ విజ్ఞప్తి

**మానకొండూర్: ప్రభాతవార్త:**



హన్మకొండ,జగిత్యాల జాతీయ రహదారి(563)రోడ్డు నిర్మాణంలో ఈదులగట్టెపల్లిగ్రామస్తులకు,ప్రయాణీకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.హన్మకొండ,జగిత్యాల వరకు చేపడుతున్న ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణంలో బాగంగా మానకొండూర్ మండలం ఈదులగట్టెపల్లి స్టేజ్ వద్ద సర్వీస్ రోడ్డు నిర్మించాలని గ్రామ సర్పంచ్ మీస సత్యనారాయణ,గ్రామస్తులు గత కొంత కాలంగా అధికారులకు విన్నవిస్తున్నారు.రోడ్డు సమస్యను తీర్చాలని ప్రజావాణిలో విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులతో కలిసి సోమవారం సాయంత్రం మానకొండూర్ మండలం ఈదులగట్టెపల్లి వద్ద వంతెన నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా సర్వీస్ రోడ్డు నిర్మించే అంశంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.సర్వీస్ రోడ్డు నిర్మించే అంశంపై సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు.వంతెన సమీపంలో ఉన్న సీడ్ ప్లాంట్ కారణంగా తమ గ్రామానికి సర్వీస్ రోడ్డు లేకుండా ఇబ్బంది అవుతుందని గ్రామ సర్పంచ్,గ్రామస్తులు కలెక్టర్ కు విన్నవించారు.వంతెన సమీపంలో ఉన్న సీడ్ ప్లాంట్ కు పరిహారం మంజూరు అయిందని,సర్వీస్ రోడ్డు కోసం సీడ్ ప్లాంట్ ను కూల్చి సర్వీస్ రోడ్డు నిర్మించాలని సర్పంచ్ కలెక్టర్ ను కోరారు.గ్రామస్తులు,ప్రయాణీకులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సర్వీస్ రోడ్ నిర్మించే అంశంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.గ్రామస్తులకు మాత్రం రహదారి సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు.ఆ విధంగా అధికారులు ముందుకు పోవాలని పేర్కొన్నారు.సర్వీస్ రోడ్డు విషయంలో గ్రామస్తులు ఎలాంటి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ భరోసా కల్పించారు.కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే,లక్ష్మి కిరణ్,ఆర్డిఓ మహేశ్వర్ నేషనల్ హైవే అథారిటీ అధికారులు,స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్.ఓ.బీ) పెండింగ్ భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెద్దపల్లి కూనారం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఆరఓబీ అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసి సంబంధిత శాఖకు బదలాయించామని తెలిపారు. అప్రోచ్ రోడ్డు పనుల కోసం సదరు స్థలాల్లో ఉన్న షాపులను త్వరగా ఖాళీ చేయించేలా కార్యాచరణ అమలు చేయాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైన నేపథ్యంలో పనుల్లో వేగం పెంచాలని సూచించారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి పూర్తయ్యేలోపు అప్రోచ్ రోడ్డును కూడా సిద్ధం చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీఓ గంగయ్య, ఈఈ ఆర్ అండ్ బీ భావ్ సింగ్, తహసీల్దార్ రాజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# శ్రీ రామనవమికి వేములవాడలో భారీ ఏర్పాట్లు

**వేములవాడ, ప్రభాతవార్త:**



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర దేవస్థానంలో ఈ నెల 27న జరుగనున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంకు అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సారి ఆలయ పార్కింగ్ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శివార్చన వేదికపై శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు. భక్తులు సౌకర్యంగా కళ్యాణోత్సవాన్ని వీక్షించేందుకు 15 సెక్టార్లుగా విభజించి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని భక్తులు స్పష్టంగా వీక్షించేందుకు ఎల్ఈడి స్క్రీన్లు, భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే భద్రతా దృష్ట్యా బారికేడ్లు ఏర్పాటు చేయడంతోపాటు భక్తులు నడవడానికి గ్రీన్ మ్యాట్లు పరచనున్నారు. భక్తుల కోసం తాగునీరు, మజ్జిగ వంటి పానీయాలు అందుబాటులో ఉంచనున్నారు. కళ్యాణోత్సవం అనంతరం స్వామివారిని దర్శించుకునేందుకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చలువ పందిళ్లు, టెంట్లు, విద్యుత్ దీపాలు, కూలర్లు ఏర్పాటు చేయడంతోపాటు భక్తులకు స్వామివారి అన్నప్రసాదం పంపిణీ కూడా నిర్వహించనున్నారు. శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆలయ ఈవో ఎల్.రమాదేవి ఉద్యోగులకు సూచించారు.

# గోదావరి పుష్కరాలు విజయవంతంగా నిర్వహించాలి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



2027లో నిర్వహించనున్న గోదావరి పుష్కరాలు విజయవంతంగా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా జరగేలా సమగ్ర చర్యలు చేపట్టాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఆదేశించారు. సోమవారం గోదావరి పరివాహక జిల్లాల కలెక్టర్లతో గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన పనులపై హైదరాబాద్ నుండి దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుతో కలిసి గోదావరి పరివాహక జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ పుష్కరాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు గోదావరిలో పుణ్య స్నానాలు చేసేందుకు తరలి వచ్చే అవకాశం ఉన్నందున, ముందస్తు ప్రణాళికలతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. ముఖ్యంగా ఘాట్‌ల అభివృద్ధి, రహదారి సదుపాయాలు, పార్కింగ్ ఏర్పాట్లు, తాగునీరు, పారిశుద్ధం, వైద్య సేవలు, భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్నాన ఘాట్‌ల వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని, జనసమ్మర్థ నియంత్రణ కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా తాత్కాలిక వసతి గృహాలు, మొబైల్ టాయిలెట్లు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఆయా జిల్లాల కలెక్టర్లు తమ పరిధిలోని ఏర్పాట్ల పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పుష్కరాలను విజయవంతం చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ పేర్కొన్నారు. ప్రతిపాదనలు మేరకు ప్రాధాన్యత పనులకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు నిర్వహణకు ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతి రాజ్, దేవాదాయ తదితర శాఖల ద్వారా చేపట్టనున్న పనులను వివరించారు. ఘాట్లు, మౌలిక సదుపాయాలు, రోడ్ల అభివృద్ధి, నూతన రోడ్ల నిర్మాణం వంటి చేపట్టనున్న పనులకు ఆయా శాఖల ద్వారా ప్రతిపాదనలు. పంపినట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, ఆర్డీవో, సంబంధిత శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. సోమవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన ఏ. శ్యామల తన భర్త మరణించినందున భూమిని విరాసత్ చేయాలని కోరగా ఆర్డీఓ పెద్దపల్లి, తహసిల్దార్ ఎలిగేడు చర్యలు తీసుకోవాలని సూచించారు. పెద్దపల్లి మండలం పెద్ద కలువల గ్రామానికి చెందిన నారసాని వెంకటేష్ మీసేవ మంజూరు చేయాలని కోరగా రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఓదెల మండలం గూడెం గ్రామానికి చెందిన తిరుపతి అనర్హుల రేషన్ కార్డులు రద్దు చేయాలని కోరగా తహసిల్దార్ విచారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని నిరసిస్తూ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో సుల్తానాబాద్ మండల బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. సోమవారం ఉదయం సుమారు 4 గంటల ప్రాంతంలో బీజేపీ నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిని సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి అశోక్ రావు, సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్, కందునూరి కుమార్, జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ ఎల్లెంకి రాజన్న, వేగోళం సదయ్య గౌడ్, తుమ్మ రాజ్ కుమార్, చిట్టావేన సదయ్య తదితరులు ఉన్నారు. అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా ముందస్తు చర్యగా ఈ అరెస్టులు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## జూలపల్లి వారసంతకు వేలం పాట నిర్వాహణ

**జూలపల్లి, ప్రభాతవార్త:** జూలపల్లి గ్రామంలో నిర్వహించు కూరగాయల వారసంత కు 2026 27 నుండి 31 3 2027 వరకు సంవత్సరం కొరకు వేలం వేయుటకు గాను 25 3 2026 రోజున ఉదయం 10:30 గంటలకు జూలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో వేలంపాట నిర్వహించబడునని, ఇట్టివేలానికి 25 3 2026 ఉదయం 10 గంటల లోపు గ్రామపంచాయతీ కార్యాలయం నందు డిపాజిట్ చెల్లించి, వేలంపాటలో పాల్గొనాలని, పంచాయతీ కార్యదర్శి అనంతుల లచ్చయ్య తెలిపారు. వేలం పాటలో పాల్గొనేవారు గ్రామపంచాయతీకి ఎటువంటి పన్ను బకాయి ఉండవద్దని, వేలంలో నెగ్గిన పాటాదారు పాట మొత్తంలో 50 శాతం డబ్బులు వేలంపాట రోజే చెల్లించాలని, లేనియెడల డిపాజిట్ ను రద్దు చేయబడును. వేలంపాట లో వేలం పాట దక్కించుకున్న వారే మాత్రమే వారసంత నిర్వహించుటకు, ఇతరులకు అప్పగించిన రద్దు చేయబడునని, వేలంలో నెగ్గిన అంగడిలో ఇచ్చిన ప్రావర్టీ నకలు బుక్కులు గ్రామపంచాయతీలో అప్పగించాలని, అంగడి స్థలంలో ఎలాంటి నిర్మాణం చేయరాదని తెలిపారు

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసిన భక్త ఆంజనేయస్వామి కార్యవర్గ సభ్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలోని ఆదర్శ నగర్, బైపాస్ రోడ్‌లో ఉన్న శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయ కార్యకర్తలు మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ ఆర్ !!మర్యాదపూర్వకంగా కలిసి, ర్ ఆలయంలో నిర్వహించనున్న శిఖర కలశం, ధ్వజస్తంభ ప్రతిష్ఠ, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మరియు నాగ దేవత విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు, సమీండ్ల పి మహోత్సవ ఏర్పాట్ల వివరాలను చైర్ పర్సన్ కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చెట్టె గంగాధర్, కోరె గంగమల్లు, పిట్ట ధర్మరాజు, పంబాల రామ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ మహంకాళి స్వామికి రేవా సభ్యుల ఘన సన్మానం

ఎన్టీపీసీ, ప్రభాతవార్త:



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన మహంకాళి స్వామి ని ఎన్టీపీసీ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం (రేవా) సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం వారి కార్యాలయంలో సాదరంగా జరిగింది. రేవా అధ్యక్షులు ఆకుల రామ్ కిషన్, ఉపాధ్యక్షులు మంగళంపల్లి రామ్ నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చైర్మన్ మహంకాళి స్వామి మాట్లాడుతూ, రేవా చేపట్టే ప్రతి సమాజహిత కార్యక్రమానికి తాను సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రేవా సీనియర్ నాయకులు తిరుమల సురేందర్, డి.ఎన్. పోచయ్య, డి. లాలయ్య, ఈ. వెంకటేశ్వర్లు, కొమ్ము గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి వైద్యాధికారుల అభినందనలు

మేయర్‌తో ఆరోగ్య సేవలపై చర్చలు



**గోదావరిఖని ,ప్రభాతవార్త:** రామగుండం నగర పాలక వ్యవహారాల్లో వైద్య రంగం నుండి మరొక శుభసూచక పరిణామం చోటుచేసుకుంది. సింగరేణి వైద్యాధికారుల బృందం సోమవారం నగర మేయర్ మహంకాళి స్వామిని కలిసి అభినందనలు తెలిపింది. ఈ మర్యాదపూర్వక భేటీ నగరంలో ఆరోగ్య సేవల పురోగతికి ప్రతీకగా నిలిచింది. సింగరేణి అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ బాల కోటయ్య నాయకత్వంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్, రెనే హాస్పిటల్ అధినేత బంగారి స్వామి తదితరులు నగర పాలక సంస్థ కార్యాలయానికి చేరుకున్నారు. మేయర్‌కు పుష్పగుచ్ఛం అందించి, శాలువా కప్పి సత్కరించడం ద్వారా తమ శుభాకాంక్షలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నగరంలో వైద్య సదుపాయాల విస్తరణ, ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంపై పరస్పర చర్చలు జరిగినట్లు సమాచారం. సింగరేణి సంస్థ తరఫున జరుగుతున్న ఆరోగ్య కార్యక్రమాలకు మేయర్ సహకారం కీలకమని అధికారులు అభిప్రాయపడ్డారు. మేయర్ మహంకాళి స్వామి ఈ సందర్భంగా వైద్యాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం, సింగరేణి సంస్థలు కలిసి పనిచేస్తున్నాయని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతు అందిస్తామని తెలిపారు. ఈ భేటీతో రామగుండం నగరంలో వైద్య రంగం అభివృద్ధికి కొత్త ఊపిరి అందుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## శ్రీ రామేశ్వరాలయం శాశ్వత కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

ఆలయ చైర్మన్‌గా అడ్డగుంట రాజేందర్,

.. వైస్ చైర్మన్‌గా ధన్నమనేని కిషన్ రావు



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** సుల్తానాబాద్‌మండలం కాట్నపల్లిలోని శ్రీ రామేశ్వరాలయంలో సోమవారం శాశ్వత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ పాలకవర్గం ఏకగ్రీవంగా శాశ్వత కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్‌గా అడ్డగుంట రాజేందర్, వైస్ చైర్మన్‌గా ధన్నమనేని కిషన్ రావు, ప్రధాన కార్యదర్శిగా కోరుట్ల కృష్ణాచారి, సహాయ కార్యదర్శిగా దాసరి రవి, కోశాధికారిగా కొల్లూరి శంకరయ్యలను ఎంపిక చేశారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా మోరపల్లి మోహన్ రెడ్డి, చిటికేశ్వరరావు, పాల రామారావు, మోరపల్లి తిరుపతిరెడ్డి (ఎం.టి.ఆర్), ఉమ్మెంతల భాస్కర్ రెడ్డి, తూడి కనుకయ్య, దాసరి దేవేందర్, పొన్నాల మల్లయ్య, మేకల రాజయ్య, కోడూరు అంజయ్య, ఉందాటి రమేష్, వెయ్యిగండ్ల భూమయ్యలను నియమించారు. ఈ సమావేశానికి సర్పంచ్ ఒగుల పూజ రాజేందర్, ఉప సర్పంచ్ దాసరి రాజమల్లు తదితర ప్రముఖులు హాజరై నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

## కృత్రిమ మేధస్సు యుగంలో విద్యా విప్లవం

ఓఈఆర్-ట్రాయి 2026 సదస్సు తొలి రోజు ఘన విజయం




**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న "ఓపెన్ విద్యా వనరులు: కృత్రిమ మేధస్సు యుగంలో పరిశోధన-విద్య మార్పు" జాతీయ సదస్సు తొలి రోజు ఉత్సాహంగా సాగింది. విద్యా రంగంలో మారుతున్న ధోరణులపై విస్తృత చర్చలు జరిగాయి. ఓపెన్ వనరులతో అభ్యాసానికి కొత్త దిముఖ్య అతిథి ప్రొఫెసర్ సుదర్శన్ రావు మాట్లాడుతూ ఓపెన్ విద్యా వనరులు విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పిస్తున్నాయని పేర్కొన్నాడు. డిజిటల్ అభ్యాసం, స్వేచ్ఛా ప్రాప్యత వనరులు, ఆన్‌లైన్ బోధన విధానాలు నేర్చుకునే ప్రక్రియను వేగవంతం చేస్తున్నాయని వివరించాడు. సాంకేతికతను స్వీకరించాల్సిన ఉపాధ్యాయులుకృత్రిమ మేధస్సు ఆధారిత అధ్యయన పద్ధతులు విద్యను మరింత సమర్థవంతంగా మార్చుతున్నాయని, ఉపాధ్యాయులు సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించి బోధనలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని సూచించాడు.

## సాంకేతికతను సరైన మార్గములో వినియోగించుకోవాలి

మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :** అభ్యాస స్కూల్ విద్యార్థులు ఎండ్ ఆఫ్ ఇయర్స్ ఒలింపియాడ్‌లో నేషనల్ మరియు స్టేట్ స్థాయిలో మెడల్స్ సాధించిన సందర్భంగా స్కూల్‌లో ఘనంగా అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్‌విజేతలైన విద్యార్థులను అభినందించి మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, పట్టుదల మరియు ఉపాధ్యాయుల మార్గ దర్శనం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయిలను చేరాలని ఆకాంక్షించారు. స్కూల్ యందు విద్యార్థులకు ఏర్పాటు చేసిన నూతన విద్య బోధనలను, మరియు విద్యార్థులలో నైపుణ్య శిక్షణ పెంపొందించే క్రీడలను గమనించి అభినందించారు. తల్లిదండ్రులు , ఉపాధ్యాయుల పాత్రను ప్రశంసిస్తూ, విద్యార్థుల విజయానికి వారి మార్గదర్శకత్వం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కోరుకంటి రాము, అభ్యాస స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.










## దుకాణాల అద్దె సకాలంలో వసూలు చేయాలి

మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





మున్సిపల్ దుకాణాల అద్దె స కాలంలో వసూలు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించిన మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ జగిత్యాల మున్సిపల్ పరిధిలోని షాపింగ్ కాంప్లెక్స్‌లలో ఉన్న షాపుల రెంట్ల వసూళ్లను మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా షాపులు చెల్లించవలసిన బకాయిల పరిస్థితిని పరిశీలించి, రెంట్లను సకాలంలో వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. బకాయిలు చెల్లించని వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.అలాగే స్ట్రీట్ లైట్ స్టోర్ రూమ్‌ను పరిశీలించి, పట్టణంలోని వీధి దీపాలను సకాలంలో అమర్చడం, రిపేర్ అవసరమైన వాటిని తక్షణమే సరిచేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో అలసత్వం వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హెచ్.ఎం. స్పందన, కౌన్సిలర్లు కోరె గంగమల్లు, పిట్ట ధర్మరాజు, క్యాదసు నవీన్, చీటీ లక్ష్మీనారాయణ, పంబాల సుజాత రాము, అనీస్ కుతిజా (అహ్మద్), డి.ఈ ఆనంద్, ఏఈ అనిల్ పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలిసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుంటి జగదీశ్వర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని కలిసి, ప్రజా సంక్షేమ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేసిన జగిత్యాల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, న్యాయవాది గుంటి జగదీశ్వర్

## శ్రీరామనవమి శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలన్న వేములవాడ డిఎస్పి

చందుర్తి ప్రభాతవార్త:



శ్రీరామనవమి వేడుకలను ప్రశాంతత వాతావరణంలో జరుపుకోవాలని వేములవాడ డిఎస్పి శ్రీనివాసులు అన్నారు, చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో శ్రీ సీతారామస్వామి ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని డిఎస్పి శ్రీనివాసులు గ్రామస్తులకు పిలుపు నిచ్చారు, సీతారామస్వామి ఆలయ పాత కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలను నిర్వహించాలని గ్రామస్తుల సమక్షంలో సూచించారు. గ్రామాలలో అల్లర్లకు తావు లేకుండా శాంతి భద్రతలకు సహకరించాలన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుంటి జగదీశ్వర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



బడ్జెట్లో తగినన్ని నిధులు కేటాయించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ,, న్యాయవాది గుంటి జగదీశ్వర్ ధన్యవాదాలు తెలిపారుపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో కలిస ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలవడం జరిగింది. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించినందుకు, సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసినందుకు ముఖ్యమంత్రి కి జగిత్యాల జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ న్యాయవాది జగదీశ్వర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు

## ఈత చెట్లు నరికివేతపె పజావాణిలో ఫిర్యాదు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల్ బొమ్మెన గ్రామం లో గౌడ కులస్తులకు వారి జీవన ఉపాధి అయిన ఈత వనం 300 ల చెట్లని ట్రాన్స్ఫార్మర్ పెద్దమనుషులు ధ్వంసం చేసిన కారణంగా జీవన ఉపాధి కోల్పోవడంతో తమకు తగిన న్యాయం జరగాలని బొమ్మెన గ్రామ గౌడ కులస్తులు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు, జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ డా.చంద్రశేఖర్ గౌడ్ గారు, జిల్లా గౌడ సంఘం మండల అధ్యక్షులు, అందరు కలిసి ఈరోజు కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి లో విన్నతి పత్రం ఇవ్వడం జరిగింది. చెట్లు నరికిన నరికిన వారిని అదుపులోకి తీసుకోవాలి, కొత్త చెట్లను నాటి వాటికి అవసరమైన బోర్ , డ్రిప్ ఇరిగేషన్ మరియు ఆర్డీవో సర్వే నిర్వహించి భూమి యొక్క సరిహద్దులను చూపించాలని కోరడం జరిగింది తదుపరి తహసీల్ చౌరస్తా వద్ద అంబేద్కర్ గారి విగ్రహానికి పూల మాల వేసి నిరసనలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్సీ,ఎస్టీ,బీసీ అధ్యక్షులు మనల కిషన్ గారు మద్దతు తెలిపారు, ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ళ రవి గౌడ్,మేడిపల్లి రాజా గౌడ్,భూమా గౌడ్,లింగన్న గౌడ్,ఉత్కం శంకర్ గౌడ్ ,సత్యనారాయణ గౌడ్,ప్రకాశ్ గౌడ్,పోరుమల్ల రాజు గౌడ్,కొండ కిషన్ గౌడ్,యాగండ్ల రమేష్ గౌడ్ , పరశురామ్ గౌడ్,శర్మనందం గౌడ్, కుంట శ్రీనివాస్ గౌడ్ ,మరియు ఇతర గౌడ కులస్తులు పెద్దలు పాల్గొన్నారు.

## చందుర్తిలో ఆకట్టుకున్న శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి నాటకం

చందుర్తి ప్రభాతవార్త




చందుర్తి మండల కేంద్రంలో సోమవారం రాత్రి ఆలపించిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర నాటకం ఆకట్టుకుంది, ప్రతి సంవత్సరం సాధు సజ్జన భజన మండలి ఆధ్వర్యంలో శ్రీ బ్రహ్మం గారి నాటకాన్ని ప్రదర్శించడం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో చందుర్తి సర్పంచ్ పులి సత్తయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, షిరిడి మల్లేశం, దేవుడు మల్లేశం, మేడిశెట్టి రాజు సాధు సజ్జన భజన మండలి కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఆశయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

సిఐటియు కార్యదర్శి కొమురయ్య

రామగిరి ప్రభాత వార్త



భగత్ సింగ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిఐటియు ఆర్ జి 3 కార్యదర్శి దొమ్మటి కొమురయ్య అన్నారు. సోమవారం భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సిఐటియు ఆర్ జి త్రీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు కార్యాలయం నుండి మార్కెట్ సెంటర్ జ్యోతి రావు పూలే,అంబేద్కర్ చౌరస్తా నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచి కార్యదర్శి దొమ్మటి కొమురయ్య మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో ఎంతో స్ఫూర్తితో పోరాడి 23 సం.ల వయస్సులో ఉరి కంబాన్ని ముద్దాడిన వ్యక్తి , మతోన్మాదాన్ని వ్యతిరేకించి, ఆరోజే సోషలిజానికై పరితపించి, సామ్రాజ్య వాదాన్నీ వ్యతిరేకించారు.తన సహచరులు రాజు గురు, సుక్ దేవ్ లు కూడా దేశభక్తితో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి దేశం కోసం 23 సం.ల యుక్తవయస్సులో అమరులయ్యారనీ, సామ్రాజ్య వాదం ఎంత దుర్మార్గమైనదో ఆరోజే భగత్ సింగ్ అంచన వేశాడన్నారు. ఇప్పుడు అమెరికా సామ్రాజ్య వాదం ప్రపంచాన్ని వణికిస్తున్న పరిస్తితి స్వతంత్ర దేశాది నేతలను బంధించడం,చంపడం,ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం.దేశాల సంపద బరితెగించి దోసుకోవడం ప్రపంచాన్ని అస్థిరతకు గురిచేయడం ఈ విధానాలను తిప్పికొట్టి దేశాల స్వయం ప్రతిపత్తి, సార్వభౌమాదికారం,స్వయం పాలన కొనసాగాలనీ,మన దేశ పాలకులు అమెరికా సామ్రాజ్య వాదానికి సాగిలపడడం,దేశ ప్రజలను బానిసత్వంలోనికి తీసుకెళ్లి కట్టుబానిసలుగా చేసే విధంగా వ్యవహరించే ఆర్ఎస్ఎస్, బీజేపీ విధానాలను తిప్పికొట్టి సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.వెంకటేశ్వర్లు,హమీద్ పాషా, ఎం.ప్రభాకర్, ఏ.మహేష్ కె.సత్తయ్య, ఐ.శ్రీనివాస్, డి.రవికుమార్, బి.రాయమల్లు,హబీబ్ పాషా, పి.మల్లికార్జున్,ప్రవీణ్,కార్తీక్,రాజనర్సు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు చేయడం హేమమైన చర్య

ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కొండు లక్ష్మణ్

రామగిరి ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు పిలుపుమేరకుకాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరిస్తున్న తరుణంలో తెలంగాణ అసెంబ్లీ భవన్ ముట్టడికి పిలుపునివ్వగా రామగిరి మండల బిజెపి శ్రేణులను సోమవారం రామగిరి పోలీసులు ముందస్తు అక్రమ అరెస్టు చేయడం హేమమైన చర్య అని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కొండులక్ష్మణ్ అన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక నియంత పాలన చేస్తుందని ప్రశ్నించే గొంతుకలను ఇలా అక్రమ అరెస్టులు చేస్తూ ప్రతిపక్షాలను అనగ దొక్కే ప్రయత్నం చేయడమేంటని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు నెరవేర్చే వరకు బిజెపి పార్టీ ఉద్యమిస్తూనే ఉంటుందని ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ఇలాంటి చర్యలు మానుకొని ఇచ్చిన హామీలు నెరవేర్చడంపై దృష్టి సాధించాలని లేనిపక్షంలో రాష్ట్రంలోనీ అన్ని మండలాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండున్నర ఏండ్లు పూర్తి కావస్తున్న ఈ ప్రభుత్వం రాష్టంలో ఒరగబెట్టింది ఏమీ లేదని ఎక్కడెసిన గొంగడి అక్కడే ఉందని అసలు ఈ ప్రభుత్వం రాష్టంలో ఏమి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందో కాంగ్రెస్ నాయకులు ఒక శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తోట్ల రాజు, ఉపాధ్యక్షుడు నాంసాని మహేష్, పట్టణ అధ్యక్షుడు చిదురాల శివ, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మైదం సందీప్, కార్యదర్శి కొత్త కమలాకర్ ఉన్నారు.



# నవధాన్యాల సాగుతో భూసారం పెరుగుతుంది

### ప్రాజెక్టు కోఆర్డినేటర్ కుమార్ యాదవ్...



**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:** రైతులు తమ పంట పొలాలలో నవధాన్యాలను సాగు చేయడం వలన భూసారం పెరుగుతుందని ప్రాజెక్టు కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ అన్నారు.జమ్మికుంట గ్రామ నవనిర్మాణ సమితి,కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్ట్ లో భాగంగా సోమవారం సైదాబాద్ గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టు కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ భూసారాన్ని ఎలా పెంచుకోవాలి, భూమిని ఎలా సంరక్షించుకోవాలి ప్రకృతి వ్యవసాయం వల్ల లాభాలు, రసాయణ ఎరువుల వల్ల కలిగే నష్టాలు అనే పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల భూమికి, రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే నవధాన్యాల వలన నేలకు కలిగే ప్రయోజనాల గురించి తెలియజేశారు. జీవామృతం, ఘనజీవామృతం తయారీ కషాయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ కోఆర్డినేటర్ దాట్ల రమాదేవి, జానపటి ఉదయ్, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**



ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి పరీక్ష కేంద్రం వద్ద సోమవారం విద్యార్థులకు హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు,రిటైర్డ్ టీచర్ గంగిశెట్టి జగదీశ్వర్ పరీక్షలు రాసి వస్తున్న 130 మంది విద్యార్థులకు మధ్యాహ్నం 12.30 గంటల తర్వాత మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడుతూ ఎండ వేడిమి నుండి తక్షణమే ఉపశమనం పొందుటకు, ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉన్న మజ్జిగను వేసవి కాలమునందు పనిచేస్తున్నటు వంటి ఉపాధి హామీ కూలీలకు,10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లను 2017 సంవత్సరము నుండి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు గంగిశెట్టి జగదీశ్వర్, ఉపాధ్యాయులు ఎం.ఐలయ్య,డి.పరమేశ్వర్, విశ్వతేజ, సోషల్ మీడియా కన్వీనర్ హుజురాబాద్ నియోజకవర్గం తులసి లక్షణామూర్తి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వార్డు సభ్యులకు ప్రారంభమైన శిక్షణ......ఎంపిడిఓ.



**వీణ వంక,ప్రభాత వార్త:** నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు పంచాయితీ రాజ్ చట్టం 2018 ప్రకారం నేటి నుండి ఈ నెల 28 వరకు శిక్షణ కొనసాగుతుందని ఇంచార్జి ఎంపిడిఓ శ్రీధర్ అన్నారు. అందులో భాగంగా సోమవారం ఎంపీ డి ఓ కార్యాలయములో 13 గ్రామ పంచాయతీ ల వార్డు సభ్యులకు టి ఓ టి శ్రీనివాస్ రెడ్డి,సురేష్ రాజు, పారిశుద్ధం ,వీధి దీపాలు,త్రాగు నీటి సరఫరా,పచ్చదనం,గ్రామ పరిపాలనలో వార్డు సభ్యుల విధుల,బాధ్యతల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి రావుల సురేందర్ తో పాటు వివిధ గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# అపరభద్రాద్రి.. సీతరామ కళ్యాణ ఏర్పాట్లపై.. జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రా దిశనిర్దేశం

### సమన్వయంతో పనిచేయండి..
### భక్తుల మనోభావాలను గౌరవించండి..



**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** ఉత్తర తెలంగాణ ప్రాంతంలోనే అపరఅయోధ్యగా పిలువబడుతున్న కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతరామచంద్రస్వామి దేవాలయంలో రాములోరి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రా, అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ అశ్విని తానాజీ, ఆర్డీవో రమేష్, ఎసిపి వాసంశెట్టి మాధవి ఆధ్వర్యంలో రెండు గంటల పాటు ఇల్లందకుంట రాములోరి ఆలయ ప్రాంగణంలో అనువనువు పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ అధికార యంత్రాంగానికి దిశనిర్దేశం చేసారు. రాములోరి కళ్యాణం, రాములోరి రథోత్సవం.. రాములోరి నాకబలి రోజులలో అత్యధికంగా భక్తులు హాజరవుతారని, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని గతంలో ఉత్పన్నమైన సమస్యలను పరిగణలోకి తీసుకుని ముందస్తు ఏర్పాట్లు పకడ్బందిగా చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రా అధికారులకు సూచించారు. రాములోరి కళ్యాణ ప్రాంగణం ఏర్పాట్లను పరిశీలించి చుట్టు భద్రత వలయం, ఎల్ఈడి స్క్రీన్‌ల ఏర్పాట్లు, చలువ పందిళ్లు, తాగునీటి సౌకర్యం, రాత్రి వేళల్లో విద్యుత్ ఎల్ఈడి లైట్ల ఏర్పాట్లపై కలెక్టర్ పలు సూచనలు చేసారు. ఆలయానికి నలుదిక్కుల నుండి వస్తున్న భక్తుల వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకుని పార్కింగ్ ఏర్పాట్లపై కలెక్టర్ తగు సూచనలు చేసారు. భక్తులకు ప్రాథమిక చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలని, కాలినడకన వచ్చే భక్తులకు ఎలాంటి అవంతరాలు ఎదురుకాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఫైర్ సిబ్బంది అందుబాటులో ఉండేవిధంగా చర్యలు గైకొనాలని ఉన్నతాదికారులకు కలెక్టర్ సూచనలు చేసారు.

### ముఖ్యమైన చోట్ల సీసీ కెమరాల ఏర్పాటు..

జమ్మికుంట రూట్ నుండి వచ్చే వాహనాలు కమలాపూర్, సిరిసేడు రూట్ల నుండి వచ్చే వాహనాల వల్ల ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఎక్కడిక్కడ భక్తులకు అనుకూలంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయం లోనికి ప్రవేశద్వారం ఆలయం నుండి బయటకు వచ్చే ప్రదేశాలతో పాటు కళ్యాణం జరిగే రోజున ముఖ్యమైన చోట్ల సీసీ కెమెరాల ఏర్పాటుకు కలెక్టర్ చిత్రమిశ్రా సూచనలు చేసారు. ఎక్కడ ట్రాఫిక్ జామ్‌కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కళ్యాణ మహోత్సవం అనంతరం ప్రతిసారి భోజనాలు చేసే ప్రదేశాలలో రద్దీ మూలంగా తోపులాటలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. .బ్రహ్మోత్సవాలు జరిగినన్ని రోజులు ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత పోలీస్ అధికారులు సమన్వయంతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసుకోవాలని ఆమె సూచించారు. రాములోరి కళ్యాణ మహోత్సవానికి ముఖ్యమైన ప్రజాప్రతినిధులతో పాటు ముఖ్యమైన ప్రభుత్వ శాఖల అధికారులు హాజరవుతారని, వారికి తగు ఏర్పాట్లు ముందస్తుగా చేసుకోవాలని ఆలయ అధికారులకు కలెక్టర్ చిత్రమిశ్రా పలు సూచనలు చేసారు. కళ్యాణం జరిగే 27వ తేది శుక్రవారం వివిఐపి, విఐపి పాసుల విషయంలో ఎక్కడ పొరబొచ్చాలు రాకుండా నిర్ధిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట తహసిల్దార్ భాస్కర్, ఎంపిడివో రాజేశ్వర్‌రావు, మున్సిపల్ కమీషనర్‌లు మహ్మద్ అయాజ్, సయ్యద్ ముసబ్ అహ్మద్, ఈఈ నర్సింహాచారి, స్థానిక ఎస్సై క్రాంతికుమార్, జిల్లా ఉన్నతాధికారులు, ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యులు, ఆలయ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్‌లో ఘనంగా అన్యువల్ డే వేడుకలు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ స్కూల్‌లో విద్యా సంవత్సరం ముగింపున అన్యువల్ డే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉత్తమ విద్యార్థులకు ఆల్ఫోర్స్ అధినేత, డాక్టర్ వి. నరేందర్ రెడ్డి జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత, డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లానే ఈ సంవత్సరం కూడా అన్యువల్ డే వేడుకలను సమ్మాన్ పేరుతో ఘనంగా నిర్వహించమని తెలుపుతూ హుజురాబాద్ పట్టణంలో పట్టణాలతో పోలిస్తే ఇక్కడ కూడా మంచి విద్యా అవకాశాలను పిల్లలకి ఇవ్వాలని నిశ్చయించి హుజురాబాద్ బ్రాంచ్ పెట్టిన రెండవ సంవత్సరంలోనే అన్ని తరగతులు నిండేలా అడ్మిషన్స్ సాధించామని, దీనికి తల్లిదండ్రులకు తమ ఆల్ఫోర్స్ విద్యాసంస్థల పైన ఉన్న మంచి నమ్మకమేనని, తల్లిదండ్రుల నమ్మకాన్ని తగ్గట్టుగా వచ్చే సంవత్సరం విద్యార్థులకు మరింత మెరుగైన సదుపాయాలను కల్పిస్తామని, అలాగే తమ ఆల్ఫోర్స్ విద్యార్థులు ఎక్కడ చదివినా మంచి మార్కులు సాధించి ఐఐటి, ఎన్ఐటి లు సాధిస్తున్నారని తెలిపారు. తదనంతరం హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని మాట్లాడుతూ తను కూడా ఒకప్పుడు ఆల్ఫోర్స్ విద్యార్థిని అని, తను చదువుకున్న విద్య సంస్థకు ముఖ్య అతిథిగా రావడం తనకు గర్వకారణంగా ఉందని, విద్యార్థులు మరింత కష్టపడి చదివినప్పుడే మంచి మార్కులు సాధించి గొప్ప గొప్ప విజయాలు సాధిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల అకాడమిక్, క్రీడా సాంస్కృతిక రంగాల్లో సాధించిన విజయాలను ఏఐ ప్రజెంటేషన్ ద్వారా తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిర్సపల్లి డంపింగ్ యార్డ్ ఏర్పాటును నిరసిస్తూ గ్రామస్తుల దీక్ష

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

రాష్ట్ర ప్రభుత్వం పిపిపి పద్ధతిలో డబ్ల్యుటిఈ రూపంలో ఏర్పాటు చేయతలపెట్టిన డంపింగ్ యార్డ్ ఏర్పాటును నిరసిస్తూ సోమవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డంపింగ్ యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో సిర్సపల్లి గ్రామస్తులు దీక్ష చేపట్టారు. దీక్షకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హుజురాబాద్ పట్టణ శివారులోని గణేష్ నగర్ - సిర్సపల్లిల మధ్య ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డ్ వల్ల ఈ ప్రాంతంలోని ప్రజలకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందన్నారు. ఈ డంపింగ్ యార్డ్ వల్ల వాతావరణ కాలుష్యం, నీటి కాలుష్యం పెరిగిపోవడమే కాకుండా దుర్వాసన, చర్మవ్యాధులు, క్యాన్సర్ మొదలైనటువంటి ప్రజలకు వస్తాయని అన్నారు. ఇతర జిల్లాలలో ప్రజలు వద్దనుకున్న డంపింగ్ యార్డ్ ను హుజురాబాద్ ప్రాంతంలో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ముందుకు రావడం దారుణమని అన్నారు. 15 కిలోమీటర్ల మేర డంపింగ్ యార్డ్ వల్ల అనేక నష్టాలు ఉన్నాయని, ప్రభుత్వం చూస్తూ చూస్తూ ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగించే కర్మాగారాన్ని ఏర్పాటు చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదన విరమించే వరకు శాంతియుత పద్ధతిలో నిరసన తెలుపుతామని అన్నారు. రాజకీయలకు అతీతంగా ఈ దీక్షకు అన్ని పార్టీల నాయకులు మద్దతు తెలుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటి కన్వీనర్ పలకల ఈశ్వర్ రెడ్డి, సిర్సపల్లి గ్రామ సర్పంచ్ పోసాని రామారావు, రాజపల్లి సర్పంచ్ కట్కూరు మల్లారెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి, జయన్న ఫౌండేషన్ అధినేత గుడిపాటి జయపాల్ రెడ్డి, గ్రామ ప్రముఖులు ఎడ్ల విజయ్ కుమార్, వేమారెడ్డి వెంకట్ రెడ్డి, హనుమంత రావు, వేల్పుల రత్నం, వేల్పుల ప్రభాకర్, వెంకన్న, లక్ష్మణమూర్తి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## 27వ వార్డును సందర్శించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డులో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) స్థానిక కౌన్సిలర్ శీలం శ్రీనివాస్ తో కలిసి సందర్శించారు.వార్డులోని ప్రతి గల్లిని సందర్శించి గల్లిలోని కొన్ని చోట్ల సిసి రోడ్డు సమస్య ప్రధానంగా ఉందని వార్డు ప్రజలు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు.కొన్ని చోట్ల రోడ్డుకు డ్రైన్ కావాలని మరికొందరు తమ యొక్క వార్డు నుంచి బయటకు వేరే గల్లిలోకి వెళ్లే పరిస్థితి లేదనీ చిన్న చిన్న గల్లీలు కొంచెం శుభ్రం చేసి నడిచేందుకు వీలుగా ఉండేలా చూడాలని కోరారు. అంగన్వాడీ కేంద్రం కూడా ఇబ్బందిగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ వార్డులలో కొన్ని చోట్ల సిసి రోడ్డు,డ్రైన్ కు సంబంధించిన పనుల కోసం టెండర్ పిలవడం జరిగిందని అన్ని పనులు త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సిఎల్ఆర్పి,గుల్లి రమేష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు. ..మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన బ్రహ్మకుమారీస్ జమ్మికుంట పట్టణ పరిధిలోని బ్రహ్మకుమారిస్ (ఓంశాంతి) వారి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)ని వారి నిలయానికి ఆహ్వానించి బ్రహ్మకుమారీస్ అక్కయ్యలు జ్ఞాపికను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.శాంతి మార్గంలో నడవాలని జమ్మికుంట పట్టణన్నీ అభివృద్ధి పథంలో తీసుకెళ్ళాలని ఈ సందర్భంగా వారు చైర్మన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## బిఎస్పీ హుజురాబాద్ అసెంబ్లీ ఇన్చార్జిగా డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు)

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త :**



బహుజన సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం హుజురాబాద్ లో సోమవారం ఏర్పాటు చేయగా జమ్మికుంట ప్రాంతానికి చెందిన డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) ను హుజురాబాద్ అసెంబ్లీ ఇన్చార్జిగా నియమించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ మాట్లాడుతూ హుజురాబాద్ సెగ్మెంట్లో బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ఈ నియామకం నేటి నుండి అమలులోకి వస్తుందని తెలిపారు. నూతనంగా నియామితులైన డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) ను బి ఎస్ పి జోనల్ ఇంచార్జి దొడ్డి సమ్మయ్య, సీనియర్ నాయకులు దొడ్డ శ్రీనివాస్, మారేపల్లి మొగిలయ్య, వేల్పుల మల్లేష్, పల్లె ప్రశాంత్ గౌడ్, కప్పల రవికుమార్ నియోజకవర్గ అధ్యక్షులు మంద సమ్మయ్య, ఉపాధ్యక్షులు పి. శ్రీనివాస్ ఈదునూరి రమేష్, రాచపల్లి రమేష్, దాసరపు మహేందర్ కోరె రంజిత్, బత్తిని సాగర్ మారముల సదయ్య, కండే తిరుపతి , మామిండ్ల మల్లయ్య, బీఎస్పీ సోషల్ మీడియా ఇన్చార్జ్ మంద జగన్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## కమలాపూర్‌లో బీజేపీ నేతల ముందస్తు అరెస్టులు

**కమలాపూర్: ప్రభాత వార్త.**



హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలో బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. బీజేపీ పార్టీ చేపట్టిన "చలో అసెంబ్లీ" కార్యక్రమం నేపథ్యంలో మండలంలోని పలువురు నేతలను సోమవారం తెల్లవారుజామునే అరెస్ట్ చేశారు.ముందస్తు అరెస్టు చేసిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్, సర్పంచ్ సతీష్, నాయకులు తుమ్మ శోభన్ బాబు, కర్ణాకర్ అశోక రెడ్డి, సతీష్, అశోక్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. "బీజేపీ చేపట్టిన ప్రజా సమస్యలపై పోరాటాన్ని అణగదొక్కేందుకు ప్రభుత్వం ముందస్తు అరెస్టులకు పాల్పడుతోంది. ఇది ప్రజాస్వామ్య హక్కులను హరించే విధంగా ఉంది" అని ఆయన తెలిపారు."ప్రభుత్వం ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూనే ఉంటాం" అని బీజేపీ నాయకులు పేర్కొన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ చేపట్టిన "చలో అసెంబ్లీ" కార్యక్రమం నేపథ్యంలో ఈ ముందస్తు అరెస్టులను ఖండిస్తూ వెంటనే విడుదల చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు.

## పంచాంగ పుస్తక ఆవిష్కరణ

**కమలాపూర్: ప్రభాతవార్త.**



హనుమకొండ జిల్లా కాజీపేటలో ఏసిపి ప్రశాంత్ రెడ్డి, కమలాపూర్ సిఐ నవీన్ చేతుల మీదుగా టీవీ5, హిందూ ధర్మం టీవీ సంయుక్తంగా ప్రచురించిన పంచాంగ పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏసిపి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, పరవ నామ ఉగాది సంవత్సరాన్ని పురస్కరించుకొని టీవీ5 హిందూ ధర్మం టీవీ సంయుక్తంగా పంచాంగాన్ని తీసుకురావడం అభినందనీయమని తెలిపారు. ఈ పంచాంగం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు."పంచాంగం ప్రజలకు సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేస్తుంది. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని" ఏసిపి ప్రశాంత్ రెడ్డి తెలిపారు. టీవీ5, హిందూ ధర్మం టీవీ టీమ్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీవీ5 రిపోర్టర్ గట్టు రఘు రాజ్, న్యూస్ రిపోర్టర్ రాజకుమార్, తెలంగాణ కేసరి రిపోర్టర్ ప్రభాకర్, వంగపల్లి మాజీ ఉప సర్పంచ్ రఘుపతి పాల్గొన్నారు.పంచాంగ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా ఏసిపి ప్రశాంత్ రెడ్డి, సిఐ నవీన్, టీవీ5, హిందూ ధర్మం టీవీ టీమ్‌కు అభినందనలు తెలిపారు.

## భగత్ సింగ్ చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి..

**వీణవంక : ప్రభాతవార్త;** స్వాతంత్ర్య సమరయోధులు,విప్లవీరులు కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల యొక్క చరిత్రను పాఠ్య పుస్తకాలో చేర్చాలని సి పి ఎం జిల్లా కమిటీ సభ్యుడు సుంకరి సంపత్, మండల కార్యదర్శి పిల్లి రవి లు డిమాండ్ చేశారు.సోమవారం వీణ వంక మండలం చల్లూరు గ్రామములో భగత్ సింగ్ 94 వర్ధంతి ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులు అర్పించారు.దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదం నశించాలని ఉరి కంబాన్ని ముద్దాడిన విప్లవ వీరులు భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ దేవ్ ల స్ఫూర్తితో దేశములో సంపూర్ణ స్వాతంత్రం కావాలని కోట్లాది మంది ప్రజలు బ్రిటిష్ ప్రభుత్వం పై తిరుగుబాటు చేసి స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్నారు. సామ్రాజ్య విధానములో వ్యతిరేకంగా దేశములో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన భగత్ సింగ్ స్ఫూర్తితో నిత్యా ప్రజా సమస్యలపైన అలుపెరుగని పోరాటాన్ని గ్రామ స్థాయిలో కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు గుంపుల సంపత్, ఎం డి సమరుద్దీన్, సంపత్, పోచాలు, పొన్నాల సదయ్య సమ్మయ్య, మల్లారెడ్డి, శ్రీనివాస్,కుమార్, కొమురయ్య తో పాటు పాల్గొన్నారు.



## భగత్ సింగ్ స్ఫూర్తితో అసమానతలు లేని సమాజం కోసం పోరాడుదాం...

**కమలాపూర్: ప్రభాత వార్త.**



తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల అధ్యక్షులు శనిగారపు పురుషోత్తం భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా పిలుపునిచ్చారు. సోమవారం యూనియన్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శనిగారపు పురుషోత్తం మాట్లాడుతూ, భారతదేశంలో ఉన్న దోపిడీ, కుల అసమానతలు, నిరుద్యోగం, దారిద్రానికి వ్యతిరేకంగా భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ పాలకుల కబంద హస్తాలలో దోపిడికి గురవుతున్న భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని అతి చిన్న వయసులోనే బ్రిటిష్ ప్రభుత్వం నుండి పోరాడి ప్రాణాలు అర్పించిన గొప్ప పోరాట యోధుడు భగత్ సింగ్ అని ఆయన కొనియాడారు."భగత్ సింగ్ ఆశయ సాధన కోసం పోరాటం చేయాలని, ఈ దేశంలో ఉన్న పేదరికం, నిరుద్యోగం, దారిద్రం, కులాసమానతలు లేని ఒక సమసమాజ స్థాపన జరగాలని ఆయన కోరుకున్నారు" అని శనిగారపు పురుషోత్తం తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శనిగరపు పురుషోత్తం, జిల్లా అధ్యక్షులు మాట్ల భాస్కర్, లక్ష్మణ్, నరేష్, రాజు, తిరుపతి, రమ, అరుణ, గీత, రమాదేవి, సునిత, కోమల తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం...

**కమలాపూర్: ప్రభాతవార్త.**

సోమవారం కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో గూడూరు గ్రామంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, సర్పంచ్ వనజ కళాధర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ మాట్లాడుతూ, రైతుల ఆర్థిక పరిపుష్టిలో బాగా స్వామిగా ఉన్న మన పశు సంపదకు ఏ జబ్బు చేసిన తక్షణమే పశు వైద్యుల దగ్గరకు తీసుకువచ్చి తగిన చికిత్స చేయించి, మూగజీవాలను రక్షించుకోవలసిన బాధ్యత ప్రతి రైతుపై ఉందని తెలిపారు.గ్రామ సర్పంచ్ బండి వనజా కళాధర్ మాట్లాడుతూ, పశు సంపదను రక్షించుకోవడం రైతుల కర్తవ్యమని, పశువులకు సకాలంలో చికిత్స అందిస్తే మన ఆర్థిక పరిపుష్టి పెరుగుతుందని తెలిపారు.అనంతరం పశువులకు ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, డైరెక్టర్ ఆకినపల్లి బిక్షపతి, కార్యదర్శి జన్ను యాకయ్య, పశు వైద్యాధికారులు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.పశు సంపద రక్షణకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని, రైతులు పశువులకు సకాలంలో చికిత్స అందించాలని అధికారులు కోరారు.

## ప్రపంచ నీటి దినోత్సవం : నీటి సంరక్షణకు ప్రతిజ్ఞ..

**కమలాపూర్: ప్రభాతవార్త.**

బాల వికాస సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మార్చి 22న "ప్రపంచ నీటి దినోత్సవం" పురస్కరించుకొని తెలంగాణలోని 11 జిల్లాల నుండి 40 ప్రభుత్వ పాఠశాలలు, ఆంధ్రప్రదేశ్ లోని 3 జిల్లాలలోని 3 పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయితీ యాజమాన్యం, గ్రామ ప్రజలు, సంస్థ తరపున ప్రాంతాలవారీ కోఆర్డినేటర్లు, గ్రూపులీడర్లు, యువజన నాయకులు సుమారు 8,000 మందితో సమావేశం నిర్వహించారు. కమలాపూర్ మండలంలోని పంగిడిపల్లి గ్రామంలో అధిక సంఖ్యలో విద్యార్థులు, గ్రామప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బాల వికాస ప్రతినిధి కిషన్ మాట్లాడుతూ, "బాల వికాస సంస్థకు మాతృసంస్థయైన సోపారసంస్థ తరపున కెనడాదేశంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రతి సంవత్సరం ప్రపంచనీటి దినోత్సవం రోజున, భారతదేశంలోని నీటిసమస్య పరిష్కారానికి సంఘీభావంగా, ర్యాలీల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. దీనికి మనవంతు బాధ్యతగా, నీటి సంరక్షణే ధ్యేయంగా ర్యాలీని నిర్వహించుకుంటున్నాం" అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు, శ్రీనివాస్ మాట్లాడుతూ, "ప్రతి నీటి చుక్కను పొదుపుగా వాడుకొని, భావి తరాలవారికోసం నీటిని ఆదాచేయడమే వారికి మనం యిచ్చే కానుకగా గుర్తుంచుకోవాలి. మన ఇంటి ఆవరణలో ఇంకుడుగుంతలను ఏర్పాటు చేసుకొని ప్రతీ నీటి బొట్టును బందించాలి, అంతేగాక వర్షపు నీటిని భూమిలోకి యింకేలా ఏర్పాట్లు చేసుకొని భూగర్భజలాలను పెంచి జలసంరక్షణ సింగ్ కారు. అందుకోసం అందరం చేయి చేయి కలిపి, జలసంరక్షణ గావిద్దాం" అని కోరారు.గ్రామపంచాయితీ మాజీ జడ్పీటీసీ వలిగే సాంబారావు, సమావేశానికి హాజరైన వారందరూ కలసి, నీటిని పొదుపుగా వాడుకుంటామనీ, వర్షపునీటిని తమ ప్రాంతాలలోనే ఇంకేవిధంగా చర్యలు చేపడతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

## కూరగాయల మార్కెట్ స్థల పరిశీలన..

### అభివృద్ధికి బాటలు వేయడం, పేదలకు నీడ కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

**కమలాపూర్: ప్రభాత వార్త.**కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో 75 లక్షల నిధులతో నిర్మించ బోవు కూరగాయల మార్కెట్ స్థల పరిశీలన చేసిన మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, ఎంపీడీవో గుండె బాబు, సర్పంచ్ పబ్బు సతీష్.ఎంపీడీవో కార్యాలయానికి సమీపంలో ఉండబడిన ప్రభుత్వ భూమిలో కూరగాయల మార్కెట్ నిర్మించవలసి ఉన్నందున, అనాధికారికంగా నివసిస్తున్న పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించి ప్రభుత్వ స్థలాన్ని ఖాళీ చేయుటకు నిర్ణయించనైనది. "అభివృద్ధిని ఆపకుండా, ఈ ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలకు పక్కా గృహాలు అందించి, అటు అభివృద్ధికి బాటలు వేయడం ఇటు పేదలకు నీడ కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్ తెలిపారు.అనంతరం వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్మిస్తున్న పాలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ ఆకినపల్లి బిక్షపతి, కిన్నెర కృష్ణమూర్తి, గట్టు శ్రీధర్, నిగ్గుల లింగయ్య, యాకూబ్ పాషా, మిల్కూరు శ్రీనివాస్, మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దూడ శ్రీకాంత్, వార్డు మెంబర్లు పుల్ల శ్రీనివాస్, పుల్ల ఐలయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

